3-9Pg1exHNWMJQE.qxdo/p:3-9Pg1exHNWMJQE.qxd 1/1/02 6:46 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulem,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
3-9-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 215 పేజీలు: 16 వెల: 6.50

ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు
5లో
అయోధ్య రామమందిర్ సిఇఒగా జితేంద్ర మిశ్రా

## 'ఉత్తమ ఆంధ్ర!

యావత్ దేశం చూపు విశాఖ- అనకాపల్లి వైపే

మాట ఇచ్చానంటే కట్టుబడి పనిచేస్తా: సిఎం చంద్రబాబు

గొడ్డలి పార్టీకి ఉత్తరాంధ్ర ప్రజలు గట్టి సమాధానం చెప్పాలని పిలుపు 2లో




బుధవారం పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద అడిక్ట్ గేట్‌ను స్విచ్ఆన్ ద్వారా ఎత్తి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడుదల చేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, బిజెపి చీఫ్ మాధవ్ తదితరులు

# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

- అనకాపల్లికి చేరిన గోదారమ్మకు సిఎం జలహారతి
- జలం జీవం, జీవితం.. నీరుంటేనే సాగు బాగు
- సిఎంగా ఉన్న ప్రతిసారీ ప్రాజెక్టులకు, జలసంరక్షణకే ప్రాధాన్యం
- పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఉత్తరాంధ్రకు నీటి విడుదల
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- పోలవరం ఎడమ కాలువలో జలాలకు సిఎం ప్రత్యేక పూజలు.. సాష్టాంగ నమస్కారం
- గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఉత్తరాంధ్ర రైతుల ధన్యవాదాలు

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి అడుగుపెట్టాయి. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ప్రవహించిన గోదారమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని అనంతరం అక్కడే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లికి గోదారమ్మ తరలి వచ్చిన భావోద్వేగ వాతావరణం మధ్య పోలవరం ఎడమ కాలువలో నిల్చుని గోదావరి జలాలకు పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించిన సిఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. కాలువకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో చేరిన స్థానికులు, రైతులు, మహిళలు పుష్పాలతో జలాలకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అరుణవర్ణంలో పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు సిఎం సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి అనంతరం క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. తాండవ, వరహా, శారదా నదులతో పాటు ఏలేరు కాలువలపై సైఫన్లు, ఆక్విడెక్టులను నిర్మించింది. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకూ రూ.4192 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది. ఎడమ కాలువ ద్వారా వచ్చిన నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జల వనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరుగనుంది. దీంతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు, తాగు, సాగునీటి అవసరాల కోసం 23.44 టిఎంసిల నీటిని తరలించేలా ప్రణాళిక చేసినట్టు సిఎంకు జల వనరుల శాఖ అధికారులు వివరించారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే**

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలు పండుతాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అడుగుపెట్టి ఉత్తరాంధ్రకు తరలి వచ్చిన గోదారమ్మకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. గోదావరి మూడు పాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ సముద్రంలో కలుస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి తరలి వచ్చిందన్నారు. తూర్పు కనుమలు, అడవులు, నదులు, వాగులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్య దేవుడి ఆశీస్సుల కోసం గోదారమ్మ ఇక్కడకు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు గోదావరి జలాలను తీసుకువెళతామని ఆపై అరసవల్లి సూర్యనారాయణ స్వామి వద్దకు తరలించి వంశధార వరకూ గోదావరిని జలాలను తరలిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించామని సిఎం తెలిపారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల >>2

## నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

- చేనేతలపై ఆర్థిక భారం పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ 'నేతన్నల సేవల్లో సాయమందించండి
- 10 రోజుల్లోగా కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయండి
- 6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇందులో భాగంగా పెట్టుబడిగా నూలు అందజేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనివల్ల నేతన్నలపై పెట్టుబడి భారం పడకుండా ఉంటుందన్నారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పది రోజుల్లోగా లబ్దిదారులను ఎంపిక చేసి, ఆర్థికసాయం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షోరూమ్‌ల్లో చేనేత ఉత్పత్తులు,హస్త కళారూపాల అమ్మకాలు >>2



- ప్రజలు, అధికారుల సహకారంతోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు
- ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్
- ఉండవల్లి నివాసంలో అధికారులు, కుటుంబ సభ్యులతో ఆత్మీయ విందు
- నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం
- రూ.70 కోట్ల వ్యయంతో విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాలు నిర్మాణం
- విద్యార్థినీ విద్యార్థులతో మంత్రి లోకేష్ మాటామంతీ, ఆపై సెల్ఫీ

## మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతామని నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరి నెం.1గా ఉండాలనేది లక్ష్యమన్నారు. ఇందుకు అధికారుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులు, ఎంటిఎంసి, రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో ఆత్మీయ విందు సమావేశం నిర్వహించారు. ఇళ్ల పట్టాలపంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులకు మంగళగిరి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'నేను మంగళగిరిలో పుట్టలేదు, మంగళగిరిలో పెరగలేదు. 2019లో మంగళగిరిని నాసొంతం చేసుకున్నా. ఎన్నికలకు 21 రోజుల ముందు వచ్చాను. నేనేంటో ప్రజలకు అర్థంకాలేదు. ప్రజల సమస్యలు నేను తెలుసుకోలేకపోయాను. ఇంటి పట్టా హామీ ఇస్తే గెలుస్తానని చాలామంది నాయకులు చెప్పారు. సమస్యను అర్థం చేసుకోకుండా హామీ ఇవ్వలేనని చెప్పా. హామీ ఇస్తే నిలబెట్టుకోవడం నాకున్న అలవాటు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్ల ప్రజలతో కలిసి ప్రయాణించా. వారి సమస్యలు నేరుగా అర్థం >>2



## మంత్రి సత్యకుమార్‌కు బిజెపి కీలక బాధ్యతలు

'సేవా సంకల్ప్ అభియాన్స్ కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జిగా నియామకం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్ర మోడీ 25 యేళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్స్ కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా మంత్రి సత్యకుమార్‌ను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బిజెపి, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్-2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ అభియాన్‌లో పలు కార్యక్రమాలను రూపొందించారు. >>2

## జిఎస్ఎల్‌వి ఎఫ్17 విజయవంతం కావాలి



బుధవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆశీస్సులతో నేడు ప్రయోగించనున్న జిఎస్ఎల్‌విఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో చైర్మన్ డివి నారాయణన్ తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుదవారం ఉదయం శ్రీవారి పాదాల చెంత నమూనా రాకెట్‌ను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఇస్రో చైర్మన్ డివి నారాయణన్,వెల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీర ముత్తు ,డైరెక్టర్ ,మోహన్, యశోదలతో కలసి ఆయన విఐపి దర్శన సమయంలో ఇస్రో చైర్మన్ నారాయణన్ తన బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

### టిటిడిలో కలకలం

## డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

- ఏకకాలంలో 4 చోట్ల తనిఖీలు
- భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి వస్తువులున్నట్లు గుర్తింపు
- కీలక డాక్యుమెంట్లు, ఆస్తులు సీజ్
- నెల్లూరు కోర్టుకు లోక్‌నాథం తరలింపు
- ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఆరోపణలు

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథం ఇంట్లో అవినీతి నిరోధకశాఖ (ఎసిబి) అధికారులు సోదాలు చేశారు. ఏడు బృందాలు బుధవారం ఉదయంనుండి రాత్రి వరకు ఈ సోదాలు ఏక కాలంలో నాలుగుచోట్ల చేపట్టడం కలకలంగా మారింది. ఈ సోదాల్లో భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి ఆభరణాలున్నట్లు గుర్తించారు. తిరుపతిలోని ఎస్టీవినగర్ శాఖ ఎస్‌బిఐలో లాకర్‌ఉన్నట్లు కనుగొన్నారు. బుధవారం ఉదయం తిరుమల నుండి తిరుపతి పెద్ద కాపు లేఔట్‌లోని ఆయన ఇంటికి చేరుకున్న డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంట్లో ఉన్న సమయం లోనే ఎసిబి అధికారులు ఈ >>2

### యువత కోసం

## 'జైకొట్టు



జనసేన పార్టీ యువజన విభాగం ఆవిష్కరణ

- 'జైకొట్టు పేరుతో లోగో, గేయం విడుదల
- ఇన్నాళ్లు నాయకులు, పార్టీల కోసం జిందాబాద్ కొట్టాం
- ఇకపై యువత కోసం జై కొడదాం అంటూ జనసేనాని పిలుపు
- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆడియో సందేశం వినిపించిన మంత్రి నాదెండ్ల
- పిఠాపురం గడ్డపై దద్దలిన 'జై జనసేన్న... వేలాది బైకులతో భారీ ర్యాలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, జై జనసేన, జిందాబాద్ తదితర జైజై ధ్వానాలు, మరోవైపు భారీ మోటార్ సైకిల్ ర్యాలీల వంటి హర్షాతిరేకాలు మధ్య జనసేన పార్టీ యువజన విభాగం 'జై కొట్టు ఆవిష్కరణ కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ప్రతిష్ఠాత్మకంగా పండుగ వాతావరణంగా ఏర్పాటు చేసిన ఈ ఆవిష్కరణోత్సవానికి పిఠాపురం పట్టణం జనసేన నినాదాలతో హోరెత్తింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ >>2

## తెలుగురాష్ట్రాల్లో పెరగనున్న సిమెంట్ ధరలు

### సెప్టెంబరు 5 నుంచి బస్తాకు రూ.30-40 పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సిమెంట్ ధరలు మరోసారి పెరిగే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబర్ 5 నుంచి 50 కిలోల సిమెంట్ బస్తాపై హోల్‌సేల్ ధరలను రూ.3040 వరకు పెంచేందుకు సిమెంట్ తయారీ సంస్థలు సిద్ధమవుతున్నట్లు డీలర్ల సమాచారం. పెరిగిన ముడిసరుకు వ్యయాలు, ప్యాకేజింగ్, రవాణా ఖర్చులతో పాటు రానున్న పండుగల సీజన్‌లో డిమాండ్ పుంజుకుంటుందన్న అంచనాలు ఈ ధరల పెంపునకు కారణంగా తెలుస్తోంది. ప్రతిపాదించిన ధరల పెంపు అమల్లోకి వస్తే ఏపీ, తెలంగాణలో హోల్‌సేల్ సిమెంట్ ధరలు సుమారు 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం 50 కిలోల బస్తా సుమారు రూ.285గా ఉన్న ఏ కేటగిరీ సిమెంట్ ధర రూ.315కు చేరే అవకాశం ఉంది. అంటే బస్తాకు రూ.30 లేదా దాదాపు 10.5 శాతం పెంపు ఉండొచ్చు.అలగే ప్రస్తుతం రూ.250 వద్ద ఉన్న బీకేటగిరీ సిమెంట్ ధర రూ.275కు పెరిగే అవకాశం ఉంది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల.అయితే కంపెనీలు బస్తాకు రూ.3040 వరకు పెంచాలని భావిస్తున్నప్పటికీ, వాస్తవ పెంపు బ్రాండ్, కేటగిరీని బట్టి మారే అవకాశం ఉందని డీలర్లు చెబుతున్నారు.దక్షిణ భారతంలో ఇప్పటివరకు ఇదే భారీ పెంపుఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపు దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాల్లో ఇటీ >>2

3-9pg2exHMNWJQER.qxd:3-9pg2exHMNWJQER.qxd 1/1/02 6:50 AM Page 1








# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

>> మందికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి మొత్తం పనులు పూర్తి చేస్తామన్నారు. ఏలేరు కాలువపై సైఫన్, పంపా, తాండవ, వరాహ నదులపై ఆక్విడెక్టులు నిర్మించి కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు. లెఫ్ట్ కెనాల్‌లో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వ సమర్థత ఉన్నాయని సిఎం పేర్కొన్నారు.

**కూటమి వచ్చాక పోలవరానికి శాప విముక్తి**

2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు సాకారం కావడానికి ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసేలా కృషి చేశానని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారాన్ని పోల వారంగా మార్చుకుని 2019 వరకు 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసింద న్నారు. డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయిందని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఏ మంచి జరిగినా తామే చేశామంటూ గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారానికి పాల్పడుతోందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ ప్రాజెక్టులు తామే కట్టామని చెప్పుకుంటోందని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆ పార్టీకి సిగ్గు రావటం లేదన్నారు. అనకాపల్లికి నీరు కూడా తామే చేశామని చెప్పుకుంటారని పోలవరం పూర్తి అయితే మా గొప్పే అంటారన్నారు. నేర చరిత్ర ఉన్న గొడ్డలి పార్టీది విధ్వంసమే అసలు నైజమని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకురావడం అంత సులభంగా జరగలేదని, గంటలు, రోజుల వారీగా లక్ష్యాలు పెట్టుకుని పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. ఎడమ ప్రధాన కాలువను మరింత విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు చెప్పారు. రూ.3,200 కోట్లతో ఉత్తరాంధ్రలోని 12 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. గత రెండేళ్లలో సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గోదావరి కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జల హారతి ఇస్తానని సిఎం చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబు అనే నేను 2015 సెప్టెంబరు 16న పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తీసుకెళ్ళానని, 2017 ఆగస్టు 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతలను ప్రారంభించామని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అనే నేను 2026 సెప్టెంబరు 2న గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకువచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. తాను సిఎంగా ఉన్న ప్రతిసారీ సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కోసమే పనిచేశానని వివరించారు.

**ఇక ఉత్తరాంధ్రకే వలసలు**

నీరు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధికి భద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు చెప్పారు. విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఆరు నెలల క్రితం అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. పెద్ద డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు వస్తున్నాయని, ఆసియా మొత్తాన్ని అనుసంధానించే సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ కూడా రానుందని తెలిపారు. హార్బర్లు, మూలపేట పోర్టుల ద్వారా తూర్పు తీరాన్ని మధ్య భారత్‌తో అనుసంధానిస్తామన్నారు. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి తరహాలో అనకాపల్లి అభివృద్ధికి చిరునామాగా మారుతుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లడం కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే పరిస్థితి వస్తుందని. ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుందని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ ఇక ఏఐ పట్నంగా మారుతుందని సిఎం తెలిపారు. గూగుల్ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందని చెప్పారు. డేటా సెంటర్లకు నీరు, విద్యుత్ కొరత వస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

డేటా సెంటర్లకు అవసరమైన నీటితో పోలిస్తే పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని డేటా సెంటర్లకూ కేవలం 5 టిఎంసిల నీరు సరిపోతుందని, ఎడమ కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసిల నీరు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు.

అనంతరం డి.సిఎం పవన్ కల్యాణ్‌కు సభా వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి, ఎడమ కాలువను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన జలవనరులశాఖ ఇంజనీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా మంత్రులు నిమ్మల రామా నాయుడు, వంగలపూడి అనిత, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కె.పార్థసారధి, ఎంపిలు విజయ్, సిఎం రమేశ్ సహా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# 'ఉత్తమ ఆంధ్ర!

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** భారతదేశ మొత్తం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ-అనకాపల్లి వైపు చూసే విధంగా అభివృద్ధి కనిపిస్తుందని మాట ఇచ్చారంటే ఆ మాటను అనుకున్న సమయానికి నెరవేర్చడమే ప్రధాన ఆశయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమంలో భాగంగా పిఎల్ పురం మార్కెట్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తర్వాత తలసరి ఆదాయం విశాఖపట్నం దేనిని అసూయపడి విధంగా ఉంటుందని అన్నారు. అనకాపల్లి అభివృద్ధి ఒక విజన్ అని ఉపయోగించుకోవాలని ఉపయోగించుకోకపోతే నష్టపోతారని, ఉత్తరాంధ్రకు వలసలు అధికంగా ఉండడని ఆ వలసలు రానున్నకాలంలో ఉండవని ఇది రాసిపెట్టుకోవాలని ప్రజలు పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర 'ఉత్తమ ఆంధ్ర' అవుతుందని జోష్యం చెప్పారు. గొడ్డలి పార్టీ నాయకుడు రూ.500 కోట్లు ఖర్చుపెట్టి రుచుకుంటలో ప్యాలెస్ పట్టుకున్నారని, ఆ రూ.500 కోట్లు అభివృద్ధికి ఉపయోగిస్తే ఎంతో ఉపయోగపడేదని అన్నారు. పేటిఎం బ్యాచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాళ్లకు అభివృద్ధి కనిపించదని అన్నారు.

**జల విజయం.. ప్రజల విజయం**

'హామీ ఇచ్చాను చేసి చూపానని, నీటి విలువ తెలుసు సాగు నీరు ఉంటే ఎన్ని అభివృద్ధి మన కళ్ల ముందు చూడవచ్చు. ఒక్కసారి ఆలోచించాలని ఆ ఆలోచనతోనే గోదావరి నుంచి పోలవరానికి నీరు తీసుకురావడం జరుగుతుందని ఇదొక చరిత్రలో నిలిచిపోయిన రోజు అని సిఎం చంద్రబాబు అన్నారు. నిర్వాసితులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేని గొడ్డలి పార్టీ పేటిఎం బ్యాచ్ ద్వారా అంతా మేమే చేశామనే ప్రగల్బాలు పలకడానికి సిద్ధంగా ఉంటారని వారికి సిగ్గులేదని అన్నారు. రైతులు అందరి త్యాగంతో పాటు అధికారులు కృషి నిర్వాసితులు త్యాగం ఉన్నదని అన్నారు. ఈ గోదావరి జలాలు పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర నదులు అన్నిటికీ అనుసంధానం చేస్తామని 12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 3200 కోట్లు ఖర్చు చేయనున్నామని 2028 నాటికి ఈ 12 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని చంద్రబాబు నాయుడు సభలో చెప్పారు. ఒకసారి రాష్ట్ర ప్రజలకు మాటిచ్చాను అంటే ఆరు నూరైనా ఆ మాట నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని పునరుద్ఘాటించారు.

**సభలో హోరెత్తిన ఎత్తున నినాదాలు:**

పోలవరం ఎడమ కాలువకి జలహారతి కార్యక్రమంలో భాగంగా జల హారతి ఇచ్చేందుకు పాయకరావుపేట ప్రాంతానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఎల్‌పురం వద్ద జరిగిన సభలో భారత్ మాతాకీ జై తెలుగు తల్లికి జై అంటూ ఇచ్చిన నినాదాలు సభ మొత్తం మారుమ్రోగింది.

# యువత కోసం 'జైకొట్టు

>> కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం వేదికగా యువజన విభాగం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముఖ్యఅతిథి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా 'జై కొట్టు' యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. యువజన విభాగం ఆవిష్కరణ పురస్కరించుకుని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఆడియో సందేశం అందించారు. యువత రాజకీయ, సామాజిక మార్పులో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేవలం నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేయడం కాకుండా సమాజం, యువత భవిష్యత్తు, మార్పు కోసం పనిచేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

'దేహీ' అని దేనికైనా చేతులు చాపవద్దు.. దేశం కోసం పనిచేసే చేతులు కావాల్షి అంటూ యువతలో సేవాభావం, స్వావలంబన పెరగాలని ఆకాంక్షించారు. 'నేను ఎక్కడ ఉన్నాను అని ప్రశ్నార్థకం వద్దు... ఇక్కడే ఉన్నాను అని అస్తిత్వం పిడికిలి కావాల్షి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లూ నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేశామని, ఇకపై యువత కోసం, వారి భవిత కోసం, మార్పు కోసం, ప్రజల తీర్పు కోసం 'జైకొట్టు' అని నినదించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పట్టువదలని ప్రజల కోసం పోరాడే సేనకు జై కొట్టాలని, సమాజంలో మార్పు కోసం యువత ముందుండాలని ఆకాంక్షించారు. యువతలో రాజకీయ చైతన్యంతోపాటు బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించాలని తన సందేశం ద్వారా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనసైనికులు, యువత తరలివచ్చారు. వేలాది బైకులతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెండాలు చేతబూనిన యువకులు 'జై జనసేన్ష', 'జై పవన్‌కల్యాణ్ష' నినాదాలతో పిఠాపురం పురవీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం సత్య, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరగనున్న సిమెంట్ ధరలు

>> వల జరిగిన పెంపుతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంది. ఆగస్టులో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో సిమెంట్ తయారీ సంస్థలు బస్తాకు సుమారు రూ.10 వరకు ధరలు పెంచాయి.ప్రస్తుతం తమిళనాడులో సిమెంట్ బస్తా ధర రూ.310-315, కేరళలో రూ.320, కర్ణాటకలో రూ.320-330 వరకు ఉంది.ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణలో రూ.3040 పెంపు అమలైతే, దక్షిణ భారతంలోని ఇతర మార్కెట్లలో ఇటీవలి ధరల పెరుగుదల కంటే ఇది చాలా ఎక్కువగా ఉంటుంది.ప్యాకేజింగ్, రవాణా ఖర్చుల భారంప్యాకేజింగ్, రవాణా ఖర్చులు పెరగడంతో సిమెంట్ కంపెనీలపై ఇన్‌పుట్ వ్యయాల భారం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరలను పెంచేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి.

ఇప్పటికే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సిమెంట్ ధరలు సగటున 50 కిలోల బస్తాకు సుమారు రూ.15 మేర పెరిగాయి. ప్రాంతాల వారీగా చూస్తే తూర్పు భారత్‌లో బస్తాకు సుమారు రూ.27 వరకు పెంపు నమోదైంది. పశ్చిమ, ఉత్తర, దక్షిణ భారతావనిలో రూ.13-15 వరకు, మధ్య భారత్‌లో రూ.79 వరకు ధరలు పెరిగాయి. పెరిగిన ఇన్‌పుట్ వ్యయాల ప్రభావాన్ని భర్తీ చేసేందుకు సిమెంట్ కంపెనీలు 50 కిలోల బస్తాకు మరో రూ.35-40 వరకు ధర పెంచాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పెరిగిన వ్యయాల ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి, రెండో త్రైమాసికాల్లోనూ కొనసాగవచ్చని, అందువల్ల కంపెనీల మార్జిన్లను కాపాడుకోవడంలో ధరల పెంపు కీలక అంశంగా మారుతుందని వారు పేర్కొంటున్నారు.

హైదరాబాద్‌కు చెందిన సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ డీలర్ ఒకరు మాట్లాడుతూ ఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపునకు పెరుగుతున్న వ్యయాలతో పాటు పండుగల సీజన్‌లో డిమాండ్ పెరుగుతుందన్న అంచనా కూడా కారణమని తెలిపారు. పండుగల సీజన్ కంపెనీలకు అధిక ధరలను అమలు చేసేందుకు అనుకూలమైన అవకాశాన్ని కల్పించవచ్చని పేర్కొన్నారు.

# డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

>> సోదాలకు దిగారు. ఎసిబి కేంద్ర కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై నెల్లూరు ఎసిబి న్యాయస్థానం వారెంట్‌పై తిరుపతి ఎసిబి డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి అధికారులు ఈ సోదాలు చేపట్టారు. దీంతో టిటిడిలో మిగిలిన అవినీతి తిమింగళాలైన పరిపాలన భవనంలోని కొందరు ఎఇఒలు, సూపరింటెండెంట్లు, తిరుమలలో ఆలయంలో ఓ ఉద్యోగి, అదనపు ఇఒ కార్యాలయంలో ఒక సూపరింటెండెంట్, గతంలో తిరుమలలో జెఇఒ కార్యాలయంలో పనిచేసిన ఇద్దరు సూపరింటెండెంట్‌లు కూడా ఇదివరకే ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు రావడంతో వీరందరికీ ఇప్పుడు ఎసిబి దడ పుట్టించేలా మారింది. టిటిడిపై ఎసిబి కొరఢా ఝుళిపించడానికి సాధారణంగానే సాహసం చేయదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు ప్రోటోకాల్ ప్రధానంగా నడుస్తుంది. టిటిడి వ్యవహారాల్లో బోర్డు కీలకం. ఆ తరువాత ఐఎఎస్ స్థాయి అధికారి ఇఒగా వ్యవహరిస్తుంటారు. వీరి అనుమతితోనే టిటిడిలో అవినీతి తిమింగళాలపై ఎసిబి నిఘా ఉంచడం జరుగుతుంది. అలాంటిది అటెండర్ స్థాయి ఉద్యోగి కూడా టిటిడిలో లక్షలాదికారుల జాబితాలో ఉన్నారంటే అతిశయోక్తి లేదు.

**15 యేళ్ల తరువాత ఎసిబి దాడులు:**

రాష్ట్రప్రభుత్వ పరిపాలన తరహాలో ధార్మిక సంస్థ టిటిడిలో మినీ సచివాలయం నడుస్తోంది. ఇక్కడ దేవుని దర్శనాలే అత్యంత ప్రధానం. అలాంటిది ఎసిబి అధికారులు 15 యేళ్ల తరువాత మళ్లీ టిటిడిలో డిప్యూటీ ఇఒ హోదా అధికారిపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే సోదాలు చేయడం విశేషం. 2011వ సంవత్సరంలో తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేసిన భూపతిరెడ్డిపై ఇదే ఆరోపణలపై ఎసిబి దాడులు చేసిన విషయం విదితమే. తాజాగా తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంటిపై ఎసిబి సోదాలకు దిగింది. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ దాడుల్లో లోకనాథం ఇంటితోబాటు ఆయన బావమరుదుల ఇళ్లపై, తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చెల్లూరులోని ఆయన సోదరుడు ఇంటిపై ఈ దాడులు జరిగాయి. రాత్రి వరకు ఇంట్లో భారీగా వెండి ఆభరణాలు, బంగారు డాలర్లు, ఆభరణాలు, ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తులు విలువ ఏ మేరకు ఉంటుందనేది ఎసిబి నిర్ధారించలేదు. తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి సోదాలు మాత్రం పెద్ద దుమారం రేపింది.

**సుదీర్ఘకాలంగా పలు కీలక హోదాల్లోనే:**

టిటిడిలో ఎఇఒ స్థాయి అధికారి నుండి డిప్యూటీ ఇఒ స్థాయివరకు ఎదిగిన లోకనాథం విధి నిర్వహణలో కొంతవరకు నిక్కచ్చిగా వ్యవహరించేవాడని ఉద్యోగవర్గాల్లో చర్చ. అంతేగాక టిటిడిపై పట్టు కూడా కలిగి ఉన్నాడని, ఎక్కడా తన విధి నిర్వహణలో ఆరోపణలు కూడా లేవనేది ఉద్యోగుల వాదన. డిప్యూటీ ఇఒ హోదాలో మెండు లోకనాథం గత వైసిపి ప్రభుత్వ హయాం నుండి గత ఏడాది అక్టోబర్ వరకు తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేశారు. ఆయనకు ఆలయంపై పట్టు కూడా ఉంది. పై అధికారులతో సఖ్యతగా మెలిగేవాడని చెబుతున్నారు. ఆ సమయంలో ఆయన్ను తిరుమల ఆలయం నుండి తిరుపతి గోవిందరాజస్వామి ఆలయానికి డిప్యూటీ ఇఒగా బదిలీ చేశారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్‌ను తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా అప్పటి ఇఒ సింఘాల్ నియమించారు. అయితే ఆ తర్వాత మళ్లీ బదిలీలు చేపట్టగా లోకనాథం తిరుచానూరు ఆలయం నుండి తిరుమల శ్రీవారి ఆలయానికి డిప్యూటీ ఇఒగానే కొనసాగుతున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించినా ఏమేరకు ఉన్నాయనేది మీడియాకు వివరాలు ఇవ్వలేదు. కాగా రాత్రి డిప్యూటీ ఇఒ లోకనాథంను నెల్లూరు ఎసిబి కోర్టుకు తరలించారు.

# కీలక బాధ్యతలు

>> దక్షిణాది రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ నిర్వహించనున్నారు. ఈ అభియాన్‌లో భాగంగా 'ఆశీర్వాద్ కా దియ్షా', 'నమో సేవా గాథ్ష', 'ఆంగన్ కా ఉత్సవ్ష', 'కహానీ బద్లావ్ కి సేవా జ్యోతి యాత్ష్ర' వంటి పలు సేవా, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలను భాగస్వామ్యంచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అభియాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త కార్యశాలలో మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఈ కార్యశాలలో చర్చించి అభియాన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

03-09-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,
తి.సప్తమి రా.2.24
న.కృత్తిక రా.12.28
వ.మ.1.05 - మ.2.36
దు.1. ఉ.10.02-ఉ.10.52
దు.2. మ.2.54-మ.3.43
రాహు. మ.1.30-మ.3.00
శుభ ఉ.8.00-ఉ.9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం :** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనల్లో తొందరపాటు వద్దు. ధనలాభం.

**కన్య :** విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం :** నూతన కార్యాక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు :** ఉద్యోగ, వివాహ యత్నాలు సానుకూలం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం :** ఋణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు . వస్తు సేకరణ.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. ఆస్తిలాభం పొందుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

>> చేసుకున్నా. అందులో ప్రధాన సమస్య శాశ్వత ఇంటి పట్టాల పంపిణి. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత భూహక్కు కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరారు. శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చా. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. సుమారు 6వేల కుటుంబాలకు అందరం కలిసికట్టుగా న్యాయం చేశాం. నేను బలంగా నమ్మేది టీమ్ వర్క్ ని. కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం్ష అని పేర్కొన్నారు.

**మంగళగిరి ప్రజల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా**

దేశం మొత్తం మంగళగిరి వైపు చూసే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చా. ప్రభుత్వం నుంచి పైసా తీసుకోకుండా నిడమర్రు పాఠశాలను అభివృద్ధి చేశాం. అంగన్వాడీ సెంటర్ల ఆధునీకరణ, పిఎం సూర్యఘర్ కింద కార్యక్రమాలు చేస్తున్నాం. సమిష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఇదో ఉదాహరణ. భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. తాగునీటి పైప్‌లైన్ కార్యక్రమం చేపడుతున్నాం్ష అని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ షేక్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.వెంకటేశ్వరావు, కలెక్టరేట్ ఈసెక్షన్ సూపరింటెండెంట్ రవి కుమార్, మంగళగిరి తహశీల్దార్ కే.దినేష్ రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

**నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం**

పల్నాడు జిల్లాలో బుధవారం మంత్రి నారా లోకేష్ పర్యటించారు. నర్సరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ(జెఎన్‌టియుకె) యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నూతనంగా నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన వసతి గృహాలను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జెఎన్‌టియుకె వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్కే ప్రసాద్, రాజ్యసభ ఎంపి భాష్యం రామకృష్ణ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

>> పండగల నేపథ్యంలో డిస్కౌంట్ సేల్స్ ప్రారంభించాలని ఆయా శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుపై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం చేనేత, జౌళి శాఖ, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు.ఇందులో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సిఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం అమలులో భాగంగా తొలి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులైన మరింత మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న ఉద్దేశంతో దరఖాస్తులు స్వీకరించగా, 36,632 మంది అప్లయ్ చేసుకున్నారన్నారు. రాబోయే పది రోజుల్లో వారిలో అర్హులను గుర్తించి, వీలైనంత తొందరగా రెండో విడత నేతన్నల సేవలో పథకం ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలని చేనేత, జౌళి శాఖాధికారులను ఆదేశించారు.నేతన్నలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసిన తరవాత ఆప్కో అధికారులు సరఫరా చేసిన నూలు మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన చెల్లింపులు చేయాలన్నారు. ముందుగా నూలు అందజేయడం వల్ల నేతన్నలపై పెట్టుబడి భారం తగ్గుందని మంత్రి సవిత తెలిపారు.

**6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ప్రారంభం:**

ఆప్కో, లేపాక్షి షో రూమల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల విక్రయాలు పెంచాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలు, హస్త కళాకారులకు 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో అవసరమైన చోట ఆప్కో, లేపాక్షి షో రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల ఆరో తేదీన పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో కూడా ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఉపాధి యూనిట్లపై అవగాహన సదస్సులు:**

ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ది బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయిదేళ్లలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో తెలిపింద న్నారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ది బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి పెద్ద ఎత్తునప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ది బోర్డు సిఇఒ సింహాచలం, లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సజావుగా జిఎస్ఎల్‌వి ఎఫ్-17 కౌంట్ డౌన్

## - రేపే ప్రయోగం

**సూళ్లూరుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి శుక్రవారం వేకువ జామున 2 గంటల 55 నిమిషాలకు జిఎస్ఎల్‌వి ఎఫ్ 17 రాకెట్ ప్రయోగం జరుగనున్నది. ఇందుకు సంబంధించిన కౌంట్ డౌన్ బుధవారం రాత్రి 11 గంటల 25 నిమిషాలకు ప్రారంభమైంది. ఈ ప్రయోగం ద్వారా అత్యంత ఆధునిక నిఘాసామర్థ్యం గల భారతదేశ ప్రప్రథమ భూ పరిశీలన ఇఒఎస్05 ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని రెండవ లాంచ్ పాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనున్నది. మొదట దశలో ఈ ప్రయోగం ఉంటుంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత జిఎస్ఎల్వి ప్రయోగాల్లో ఎదురైన సాంకేతిక లోపాలను అధిగమించి ప్రస్తుత ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు ఇస్రోశాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ఇఒఎస్ 5 ఉపగ్రహం సబ్ జిఒ సింక్రోనోస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టిన అనంతరం అక్కడి నుంచి భూస్థిర కక్షలోకి చేరుకుంటుంది. అత్యంత కీలకమైన ఈ ఉపగ్రహం 2367 బరువు కలిగి రోదసిలో 36 వేల కిలోమీటర్ల ఎత్తు నుంచి తన సేవలను అందిస్తుంది. రోదసిలో 7 నుండి 10 సంవత్సరాల కాలం ఉండి సేవలందించే విధంగా ఈ ఉపగ్రహానికి శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. భారతదేశ రక్షణ రంగానికి కవచముల పని చేయనున్నది. అలాగే ప్రకృతి వైపరీత్యాలు, వ్యవసాయం, వాతావరణ మార్పులు అనే అంశాలపై ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించిచేరవేస్తుంది. గతంలో విఫలమైన జిసాట్ 1మిషన్‌కు ప్రత్యామ్నాయంగా ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు.

# ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం: మంత్రి లోకేశ్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభుత్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com
Block No.4, Near APCRDA Project Office, Rayapudi Post, Tulluru (Mandal), Amaravati, Guntur (Dist.), Andhra Pradesh-522237.

No.02/CE/LPS Infra/ADCL/2026-27 Dt. 01.09.2026

**E-PROCUREMENT-SHORT TENDER NOTICE**

**Name of Work:** Shifting and erection of 11 kV and 33kV Overhead Power lines in LPS Roads Zone-7 area in Amaravati Capital City, Andhra Pradesh including dismantling of existing lines and poles obstructing road development works - **Estimate Cost- Rs.99.00 Lakhs.** The bid can be downloaded on AP e-procurement portal from **03.09.2026 to 10.09.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bids **10.09.2026 up to 15.00 Hrs.**, Technical bid opening **10.09.2026 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and contact **Sri. G. Lakshmi Narayana, Executive Engineer, ADCL, Amaravati, Phone No.: 8977750158.**

Sd/- Chairperson & Managing Director, ADCL, Amaravati

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## 2002 యొక్క సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.

రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అవి, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000041850, అక్కిరా లక్ష్మణ రావు (రుణగ్రహీత), అక్కిరా దుర్గా భవాని (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,62,545/- ఏడు లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
స్థిరాస్తి: NTR జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ పరిధిలోని కనిమెర్ల గ్రామం కనిమెర్ల తండా పంచాయతీ, D.No 4-117 వద్ద ఉన్న R.S.No. 48/1B లో 387.2 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం.

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000011707, బందారు అంజి (రుణగ్రహీత), బందారు బాజి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,62,696/- నాలుగు లక్షల అరవై రెండు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
పల్నాడు జిల్లా, నరసరావుపేట R.D, పిడుగురాళ్ల SRO, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, పిడుగురాళ్ల గ్రామం, Sy.No-1055, Door No-18-121/8, Assessment No-1132008170 వద్ద ఉన్న 52.5 చదరపు గజాలు లేదా 44.1 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై నిర్మించిన 357 చదరపు అడుగుల RCC నివాస గృహం.

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 23660001783977, పానుగంటి సంజన్న (రుణగ్రహీత), పానుగంటి శ్రావతి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 5,25,526/- ఐదు లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
ఇంటి నం. 5-70A (అసెస్‌మెంట్ నం. 394), పాములపాడు గ్రామం గ్రామ పంచాయతీ & మండలం, నంద్యాల జిల్లా SRO ఆత్మకూరు, RO నంద్యాల పరిధిలోని సర్వే నం. 185 పైకి గల 44.41 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం, దీనితో పాటు విద్యుత్ మరియు అన్ని రకాల సులభతర వినియోగ హక్కులు కూడా వర్తిస్తాయి.

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000082572, మాదిగ నవరమ్మ (రుణగ్రహీత), మాదిగ తిరుపాలు (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 9,10,734/- తొమ్మిది లక్షల పది వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
కొత్తగా నిర్మించిన గృహ ఆస్తి విస్తీర్ణం 113.97 చదరపు గజాలు సర్వే నం. 170 పైకి, మామిడాలపాడు గ్రామం, కర్నూలు నగరం, కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు మండలం & జిల్లా SRO కర్నూలు, RO కర్నూలు పరిధిలో ఉంది. మొత్తం 1025 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా.

[illegible]

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24660000771635, దొక్కా లక్ష్మి (రుణగ్రహీత), దొక్కా జోగేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,46,840/- ఏడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు కలిగిన నివాస భవనం అన్ని రకాల అనుభోగ హక్కులతో సహా. ఇది కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని పామిడిముక్కల మండలం, మంటాడ గ్రామ పంచాయతీ ప్రాంతం, మంటాడ గ్రామం, R.S. నం. 102, డోర్ నం. 2-90, అసెస్‌మెంట్ నం. 516 వద్ద ఉంది. దీని సరిహద్దులు...

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 23660001732054 & 24660002292012, కర్రి ఏడుకొండలు (రుణగ్రహీత), కర్రి అంజలీ దేవి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 12,17,735/- పన్నెండు లక్షల పదిహేడు వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
అమ్మనబ్రోలు S.R.O. వారి డాక్యుమెంట్ నం. 1815/2023 తేదీ: 25-07-2023 ప్రకారం స్థిరాస్తి. బాపట్ల జిల్లా, బాపట్ల R.D., అమ్మనబ్రోలు S.D., చిన్నగంజాం మండలం, చిన్నగంజాం గ్రామం చిన్నగంజాం పెద్ద పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధి, S.No. 611/3, అసెస్‌మెంట్ నం. 73, వార్డు నం. 7, డోర్ నం. 1-73, RCC ఇల్లు. దీని సరిహద్దులు... ఈ సరిహద్దుల మధ్య 193.6 చదరపు గజాల స్థలం విస్తీర్ణం ఉంది, అందులో 750 చదరపు అడుగులు అన్ని అమరికలు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన RCC ఇంటి నిర్మాణం

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 23660001189125, కొమ్ముల మోషే (రుణగ్రహీత), కొమ్ముల మేరీ కుమారి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,14,067/- ఏడు లక్షల పద్నాలుగు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
ప్రకాశం జిల్లా - ఒంగోలు రెవెన్యూ డివిజన్ - పొదిలి సబ్-డివిజన్ - మర్రిపూడి మండలం - కెల్లంపల్లి గ్రామ పంచాయతీ - కెల్లంపల్లి గ్రామకంఠం సర్వే నం. 334/2లో 240 చదరపు గజాల స్థలం అన్ని రాకపోకల మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24660000292166, దాసరి రాజేష్ (రుణగ్రహీత), బత్తాని శిరీష (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 10,13,741/- పది లక్షల పదమూడు వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
బాపట్ల జిల్లా, రేపల్లె సబ్-డివిజన్, రేపల్లె మండలం, ఛత్రగడ్డ గ్రామ పంచాయతీ పరిధి, ఛత్రగడ్డ గ్రామం, ఇంటి నం. 2-91, D.No: 25 [illegible]

[illegible]

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 22660000624677, తన్నీరు మహేష్ బాబు (రుణగ్రహీత), తన్నీరు కళ్యాణి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,27,259/- రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల యాభై తొమ్మిది మాత్రమే 15-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, కొండపి గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టవారిపాలెం ప్రాంతం, కొండపి గ్రామం, సర్వే నం. 756/1 ఉప-విభజన సర్వే నం. 756/1A, మొత్తం విస్తీర్ణం ఎక.0-13 సెంట్లు; డోర్ నం. 8-101A, అసెస్‌మెంట్ నం. 2243. దీని సరిహద్దుల మధ్య 104.86 చదరపు గజాలు లేదా 88.082 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ఉన్న 336 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ వినియోగ హక్కులతో సహా.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 21660000509686 & 23660000748522, దాసి పుష్పలీల (రుణగ్రహీత), దాసి జయ ప్రకాష్ కెన్నెడీ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,00,135/- రూపాయలు ఎనిమిది లక్షల నూట ముప్పై ఐదు మాత్రమే 15-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోదండ రామాలయం వీధి, హిల్ పోరంబోకు ప్రాంతంలో ఉన్న స్థిరాస్తి: దీని విస్తీర్ణం 47.75 చదరపు గజాలు లేదా 39.25 చదరపు మీటర్లు నివాస స్థలం మరియు అందులోని నిర్మాణాలు. దీని వివరాలు: N.T.S నం. 387/23P భాగం, డోర్ నం. 1-3/4-104 ప్రస్తుత డోర్ నం. 1-3/4-103, అసెస్‌మెంట్ నం. 1073002528, రెవెన్యూ వార్డ్ నం. 33. దీని సరిహద్దులు:-

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 22660000340751, జి. అనసూయమ్మ (రుణగ్రహీత), ఎం. సుబ్బన్న గౌడు (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 4,42,035/- నాలుగు లక్షల నలభై రెండు వేల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే 16-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
చిత్తూరు జిల్లా, కుప్పం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, వి.కోట (వెంకటగిరికోట) మండలం, కొంగటం గ్రామ పంచాయతీ, కొంగటం గ్రామం; కొంగటం గ్రామ కంఠం మెట్ట సర్వే నం. 9, అసెస్‌మెంట్ నం. 266 పరిధిలోని ఆస్తి. తూర్పు-పడమర దిశలో 47 అడుగులు లేదా 14.32 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణ దిశలో 24 అడుగులు లేదా 7.01 మీటర్లు కొలతలు కలిగి, మొత్తం 1081 చదరపు అడుగులు లేదా 120.11 చదరపు గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు దానిపై నిర్మించిన ఇల్లు ప్రస్తుత డోర్ నం. 1-116. ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 266, విద్యుత్ సర్వీస్ నం. 51300723. ఈ ఆస్తిలో ఇల్లు మరియు దానిలోని అన్ని అమరికలు అలాగే 360 చదరపు అడుగుల విస్తీర్ణంతో RCC పైకప్పు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు ఉన్నాయి.

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 22660001206937, ఎతాడి కమల్ బాబు (రుణగ్రహీత), ఎతాడి అనుష (సహ-రుణగ్రహీత), ఎతాడి షాలేమ్ రాజు (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 5,78,679/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే 16-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
బాపట్ల జిల్లా, చీరాల సబ్-డివిజన్, చీరాల మున్సిపాలిటీ, పేరాల గ్రామం, సర్వే నం. 208/2B ప్రస్తుత మున్సిపల్ వార్డు నం. 26, డోర్ నం. 26-8-9, అసెస్‌మెంట్ నం. 1032012901, రామ్‌నగర్ ప్రాంతం. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 284.91 చదరపు గజాల లేదా 238.19 చదరపు మీటర్ల స్థలంలో, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 630 చదరపు అడుగుల RCC భవనం ఉంది.

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 22660000751927, కుక్కల నారాయణ రెడ్డి (రుణగ్రహీత), కుక్కల హరి కృష్ణ (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 3,77,348/- రూపాయలు మూడు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల నలభై ఎనిమిది మాత్రమే 16-జూలై-26 నాటికి |

[illegible]

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
61.5 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు D.No. 37-80-1, అసెస్‌మెంట్ నం. 1187014340; ఇంటి పన్ను రసీదు ప్రకారం D.No. 1-37-80-1, అసెస్‌మెంట్ నం. 1187014340). ఇది NTR జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి గ్రామం, R.S.No. 448/1 లో ఉంది.

| | |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000044284, ఎ. చిన్న మాధవ స్వామి (రుణగ్రహీత), మారెడ్డి కవిత (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 8,87,250/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల యాభై మాత్రమే 08-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
స్థిరాస్తి - ఇంటి నం. 2-26 (అసెస్‌మెంట్ నం. 353), విస్తీర్ణం 175.00 చదరపు గజాలు, సర్వే నం. 438 పైకి (Sy.No. 438 Paiki), తేదకనపల్లె గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా SRO కల్లూరు మరియు RO కర్నూలు పరిధి. కొలతలు: తూర్పు-పడమర 45 అడుగులు మరియు ఉత్తరం-దక్షిణం 35 అడుగులు. మొత్తం వైశాల్యం 1575 చదరపు అడుగులు, దీనిపై ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా.

తేదీ : 02.09.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

3-9pg7exHMNWJQE.qxd:3-9pg7exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించండి

- డి.సిఎం పవన్ కళ్యాణ్.. బాలిక మృతిపై విచారం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందుల (క్లోరోక్విన్)ను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై బాలిక కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సిఎంకు జిల్లా కలెక్టర్ వివరించారు.

# విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాత ఎయిర్‌పోర్టులో వాణిజ్య విమానాల నిలిపివేతపై దాఖలైన పిల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ సమస్య ఉత్పన్నమైంది విశాఖపట్నంలోనే అని, స్థానిక హైకోర్టులోనే సవాల్ చేయాలని న్యాయస్థానం సూచించింది. ఫోరమ్ కన్వీనియన్స్ ప్రాతిపదికన ఈ పిటిషన్ కొట్టివేసింది. ప్రధాన కార్యాచరణ అంతా ఎపిలోనే ఉందని చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం స్పష్టం చేసింది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పిటిషనర్ వాదనలు వినిపించారు. కొత్త ఎయిర్‌పోర్ట్ విశాఖ నగరానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉందని, కనెక్టివిటీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హైకోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకువచ్చారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అవుతోందని న్యాయస్థానానికి పిటిషనర్ వివరించారు. అయితే బాధితులంతా విశాఖపట్నంలోనే ఉన్నందున సంబంధిత హైకోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతినిచ్చింది,

# సాయికృష్ణ లాకప్ డెత్ కేసు నలుగురు నిందితులకు దక్కని బెయిల్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో అరెస్టయిన నలుగురు పోలీసు అధికారుల బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏ1 సస్పెండయిన సిఐ నాగరాజు, ఏ3 హెడ్ కానిస్టేబుల్ జంగం నాని, ఏ5 హెడ్ కానిస్టేబుల్ బాబురావు, ఏ6 సాంబయ్య దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు డిస్మిస్ చేసింది. సాయికృష్ణ లాకప్ డెత్‌కు సంబంధించిన కేసులో పోలీసులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం సస్పెండయిన సిఐ నాగరాజు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జంగం నాని ఏలూరు సబ్ జైలులో, బాబురావు అవనిగడ్డ సబ్ జైలులో, సాంబయ్య గన్నవరం సబ్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. తమకు బెయిల్ మంజూరు చేయాలని నలుగురు నిందితులు కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం వారి పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. దీంతో నలుగురూ ప్రస్తుతం జైల్లోనే కొనసాగనున్నారు. సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో తదుపరి విచారణపై జరగవలసి ఉంది. ఇక నాగరాజుది లాకప్‌డెత్ కేసుగా సిట్ నిందితుల రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసినా ఇప్పటి వరకు నాగరాజు మరణించాడనే అంశానికి సంబంధించి సిట్ ఇంకా పూర్తి ఆధారాలు సాధించలేదు.

# భర్త ఇంటి ముందు రెండో భార్య ధర్నా



భర్త ఇంటిముందు ధర్నా చేస్తున్న రెండోభార్య జీవిత, కుటుంబీకులు

**కుప్పం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** కుప్పంలో ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ తనను రెండో పెళ్లి చేసుకుని ఓ యువకుడు మోసం చేశాడని అతని రెండో భార్య తన తల్లి, బంధువులతో కలసి భర్త ఇంటి ముందర ధర్నాకు దిగింది. ఈ సమయంలో మాటమాట పెరగడంతో భర్త ఇంట్లో వస్తే చంపేస్తానంటూ మచ్చుకత్తితో బెదిరించాడని తనకు న్యాయం చేయాల ంటూ రెండో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, రెండో భార్య జీవిత తెలిపిన మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా రామకుప్పం మండల ంకు చెందిన హరీష్, మంజుల దంపతులు కొన్నేళ్ల క్రితం కుప్పంలోని డికెపల్లికి వచ్చి స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె జీవిత సంతాన ం. కాగా కుప్పం మండలం నడిమూరుకు చెందిన దామోదర్ అనే యువకుడు కుప్పంలో ఫోటోగ్రాఫర్‌గా పనిచేసేవాడన్నారు. జీవిత తల్లి మంజుల, ఆమె అవ్వ వద్దకు ఫైనాన్స్ చీటీల విషయంగా దామోదర్ ఇంటికి వచ్చేవాడన్నారు. ఈ నేపథ్యంలో దామోదర్ తాను జీవితను పెళ్లి చేసుకుంటానని జీవిత తల్లి, కుటుంబీకులతో చెప్పగా తమ పాపను ఇంకా చదివించాలని పేర్కొన్నారని అయితే పెళ్లి చేయాలని పట్టుబట్టడంతో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో దామోదర్ జీవితను కదిరిలోని శ్రీ నరసింహస్వామి ఆలయంలో పెళ్లి చేసుకునా ్నడన్నారు. అప్పటినుంచి మూడు నెలల పాటు తమ ఇంట్లోనే ఉన్న దామోదర్ ఈ మూడు నెలల కాలంలోనే ఇంటిని కొనుగోలు చేయాలని తమ వద్ద నుంచి సుమారు 30లక్షలు తీసుకున్నట్లు జీవిత తల్లి తెలిపింది. ఈ సొమ్ముతో కుప్పంలోని ప్యాలస్ రోడ్డులో ఇల్లు కొన్న దామోదర్ తన కుటుంబీకులతో కలసి ఆ ఇంటికి చేరాడన్నారు. తమ కుమార్తెను పట్టించుకోలేదన్నారు. చివరకు ఆరా తీస్తే దామోదర్‌కు ఇదివరకే పెళ్లయి పిల్లలు సైతం ఉన్నారని తెలిపింది. ఈ విషయంగా తాము దామోదర్ ఇంటి ఎదుట ధర్నాకు దిగామన్నారు. అయితే దామోదర్ తమను ఇంట్లో ప్రవేశిస్తే చంపేస్తానని కత్తితో బెదిరించాడని జీవిత, ఆమె తల్లి పేర్కొన్నారు. ఈ విషయంగా తనకు న్యాయం చేయాలని జీవిత కుప్పం పోలీసులను ఆ శ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అర్బన్ ఎస్సై బాబు తెలిపారు.

# గ్రోత్ సెంటర్లో పరిశ్రమలు రావు

- వచ్చే పరిశ్రమలతో కార్మికుల ప్రాణాలు గాల్లోనే
- మూడు సంవత్సరాల్లో 14 మంది ప్రాణాలు గాలిలోకి

**విజయనగరం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** నిరంతరం విషవాయువులు చుట్టుపక్కల గ్రామాలకు నిర్లక్ష్యంతో వదులుతున్నారు. స్థానిక గ్రోత్ సెంటర్‌లో మెటల్ పరిశ్రమలో వికాస్ కుమార్ అనే కార్మికుడు మృతి చెందాడు. మెటల్ వేసే ఇనుప గల్లా మీద పడడంతో చనిపోయాడు. ఈయన బీహార్‌కు చెందిన వ్యక్తి. గత నెల 21న బొబ్బిలి పారిశ్రామిక వార్డులో బెర్రీ ఫెర్రో అల్లా ఎస్ ఎస్ పరిశ్రమలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గ్యాస్ లీకేజీ ఘటనలో సరోజ పాలనే కార్మికుడు (65) కాలిపోయాడు. యాదయ్య అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సరోజ్ పాల్వాల్ ఇటీవల మరణించాడు. ఈ సంవత్సరం జూన్ 17న రాజాం సీతారామ ఆయిల్ ఇండస్ట్రీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పులు ఎగిసిపడి వ్యాపించడంతో మంటలు అల్లుకున్నాయి. దాదాపు రెండు లక్షల విలువ చేసే సామాగ్రి కాలిపోయింది. అక్కడ కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిపోయింది. గతంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో బాలాజీ రసాయన పరిశ్రమల్లో ట్యాంక్ పేలడంతో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. అధికారులు వచ్చి హడావుడి చేశారు. తరువాత చేతులు దులుపుకొని కార్మికుల కుటుంబాలలో బుగ్గి పోశారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న వివిధ కారణాలవల్ల మూతపడినవే ఎక్కువ. అయినా నిరుద్యోగ సమస్యతో మన రాష్ట్రమే కాదు అనేక రాష్ట్రాల నుంచి మన జిల్లాకు వచ్చి పొట్టకూటి కోసం పట్టెడు అన్నం కోసం ప్రాణాల సైతం లెక్క చేయకుండా సేఫ్టీ మేజర్స్ పాటించకపోయిన కార్మికుల వృత్తి ధర్మంగా పొట్టకూటి కోసం ప్రమాదమని తెలిసినా తను నమ్మిన సిద్ధాంతానికి పరిశ్రమకు హాని చేయకూడదని ఉద్దేశంతో తన ప్రాణాలను పణంగా పెట్టి పరిశ్రమలలో పనిచేస్తున్నారు. జిల్లాలో బొబ్బిలి, రాజాం ప్రాంతాల్లో పరిశ్రమలు ఉన్నాయి. వివిధ కారణాలతో మూత దశలో ఎక్కువ పరిశ్రమలు ఉన్నాయి. ఉన్న పరిశ్రమలకు ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ లేక గుత్తేదారు పారిశ్రామికవేత్తలు సేఫ్టీ మెజర్స్ పాటించకుండా విచ్చలవిడిగా పొగను విరజల్లుతుంటే స్థానిక ఎమ్మెల్యే కూడా చేతులెత్తేసి నేనేం చేయాలి మహా ప్రభు అని అసెంబ్లీలో స్పీకర్ ముందు తన గోడు ఏకరుగా వినిపించారు. ఇటీవల ఒక కార్మికుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాయి బరేలి గరంపురి నేపాల్‌కు చెందిన సరోజిపాల్ అనే వ్యక్తి గ్యాస్ ట్యాంకర్ లీకై 12 రోజులు మృత్యువుతో పోరాడి ఆఖరికి శ్వాస విడిచాడు. పరిశ్రమ చట్టం ప్రకారంగా ఒక్కొక్క ప్రాణానికి 25 లక్షలు అపరాధృశం చెల్లించవలసి ఉన్న స్థానిక పోలీసులు జిల్లా సేఫ్టీ మెజర్స్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పోయింది వాడి ప్రాణమే కదా అని మీరు చేతులు తడుపుకొని కంపెనీ వరకు వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణ కోకలుగా వినిపిస్తుంది. ఒక్కో పరిశ్రమ సేఫ్టీ పాటించి కార్మికులకు అండగా నిలిచినాడు ఈ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందుతాయన్నది జగమెరిగిన సత్యం. ఒరిస్సాల పుట్టెం ఒరిస్సాల పెరిగాం ఆంధ్రలో ఉద్యోగం చేశాం పరిశ్రమలు పెట్టాం మీకెందుకు మధ్య భాదని ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆగ్రహం వెలగక్కుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ స్థాయి అధికారులు దీనిపై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నది ఇక్కడ ఈ ప్రాంత ప్రజల ఆశాభావం. పరిశ్రమల కోసం 1100 ఎకరాలు భూమిని ఇచ్చాం అయినా మాకు వచ్చింది బూడిద తప్ప ఏమీ లేదని ఇటీవల ఒక పరిశ్రమ అప్గ్రేడ్ చేయడానికి పెట్టిన సమావేశంలో ప్రజాభిప్రాయన సేకరణ రసా బసగా మిగిలింది. ఇక్కడ ఉన్న పరిశ్రమలు పొగ వెదజల్లడమే తప్ప మాకు వచ్చిన లాభమేమి లేదని కూ ఎక్కడ ఉన్నత ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని వారు జిల్లా అధికారుల ముందు యాకరు పెట్టారు. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు పరిశ్రమలు వచ్చాయి నిరుద్యోగ సమస్య అలాగే ఉంది ఇక్కడ ఉన్న వారిని ఎవరు పట్టించుకునే దాఖలు కనిపించట్లేదు వ్యర్థ పదార్థాలు తీవ్రస్థాయిలో దిశలో పరిశ్రమలు ఉన్నాయి చుట్టూ ఉన్న ప్రాంతాలు రాను రాను అనారోగ్యానికి గురికావస్తున్నాయి దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. బెర్రీలో 16 మంది కార్మికులు ప్రాణాలు గాలిలో కలిసిపోయిన నిమ్మక నీరెత్తినట్లు ఈ పరిశ్రమ సేఫ్టీ మెజర్స్ ఎక్కడ పాటించలేదన్న ఆరోపణ అన్ని వర్గాల నుంచి వినిపిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకునే దాఖలు ఎక్కడా లేవు. మామూలు కాలే చూసుకుంటున్నారు తప్ప కార్మికులు చుట్టూ ఉన్న గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణ ఏమాత్రము పట్టించుకోలేదని ఆరోపణ ఎమ్మెల్యే స్థాయి నాయకులే దీనికి ఆరోపణ చేస్తున్నారంటే ఇక్కడ పారిశ్రామిక వాడలో జరుగుతున్న పోకడ ఏమిటని ప్రాంత ప్రజలు విస్తుపోతున్నారు. 25 లక్షలు ప్రాణానికి ఇవ్వవలసి ఉన్న లక్ష రూపాయలు కూడా ఇవ్వకుండా బెర్రీ పరిశ్రమ చేతులు దులుపుకొని పోయింది వాడి ప్రాణం లే నాకెందుకని చూస్తున్నారు తప్ప. కార్మికుల సంరక్షణ ఏమాత్రము బాగోలేదని బొబ్బిలి ఆర్డిఓ స్థాయి అధికారులే ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ వేసి పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని పలు సంఘాలు పలు గ్రామాల ప్రజలు ఏకరు పెడుతున్న పట్టించుకునే నాథుడు లేకపోవడం విడ్డూరంగ ఉందని అంటున్నారు.

# గురుకుల పాఠశాల అభివృద్ధిపై వైసిపి నేతలు తప్పుడు ప్రచారం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలను రాజకీయాలకు వేదికగా మార్చడం అత్యంత దుర దృష్టకరమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ వ్యాఖ్యానించారు.. మారికవలస గురుకుల రెసిడెన్షియల్ స్కూల్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారికవలస గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను మరింత ఉన్నత స్థాయికి అప్‌గ్రేడ్ చేయడంతో పాటు జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ (Centre for ExcellenceĐCoE) ద్వారా ఐఐటీ జెఇఇ, .నీట్, ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. గిరిజన విద్యార్థులు కేవలం పాఠశాల విద్యకే పరిమితం కాకుండా, ఉన్నత విద్యలో దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందే స్థాయికి ఎదగాలన్నదే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తే తప్పేంటి?.. సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుతో గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచి, వారికి నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ అందించి ।।గిరినిని, వినినిగి, తి।।లీలీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు. మారికవలస రెసిడెన్షియల్ స్కూల్‌లో సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేయడం కోసం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారికవలసకు చెందిన 445 మంది విద్యార్థులను ఇతర ప్రాంతాల్లోని పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటుంటే తప్పేంటని నరహరి ప్రసార్ ప్రశ్నించారు.

# గొల్లగుప్ప ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్

- బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యసేవలందించండి
- మన్యానికి హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలు
- ఫోరెన్సిక్ ల్యాబ్‌కు క్లోరోక్విన్ మాత్రల బ్యాచ్

**చింతూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో క్లోరోక్విన్ మాత్రలు వికటించి ఒక విద్యార్థిని మృతి చెందగా 53 మంది అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి జరిగిన ఘటనపై ఆరా తియ్యటంతో పాటు మేరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను అదేసించారు. హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలను మన్యం ప్రాంతానికి పంపించి, బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన వైద్య సహాయం అందేలా అన్ని



భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చిన్నారులను పరామర్శించిన కలెక్టర్ దేనేష్ కుమార్, చింతూరు పి ఓ శుభం నొక్వాల్.3.గొల్లగూప్పలో వైద్య బృందాలు.

చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లోరోక్విన్ మాత్రల క్యాసి రిపోర్టులు, ఎక్స్పైరీ డేట్ సర్వసాధారణంగా ఉన్న ఆ మాత్రల బ్యాచ్‌ను ఫారెన్సిక్ ల్యాబ్‌కు పంపించి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి భాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చెపట్టారు. ముఖ్యమంత్రి అదేశాలతో రాత్రికి రాత్రి చింతూరు చేరుకున్న జిల్లా కలెక్టర్ దేనేష్ కుమార్ తెల్లవరెకల్లా చింతూరు ఐటిడిఏ పిఓతో కలిసి భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి బాధితుల పరామర్శించారు. 'ఎవరు భయపడవద్దు ప్రభుత్వం అండగా ఉంద్ధి అని వారిలో భరోసా కలిగించారు. మొత్తం గొల్లగుప్ప గ్రామములో 54 కుటుంబాల్లో 273 మంది ఉన్నారు. వారిలో 48 మంది పాఠశాల విద్యార్థులతో పాటు ఐదుగురు గ్రామస్తులతో కలిపి మొత్తం 53 మందిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒక విద్యార్థిని జాముని మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న 53 మంది పరిస్థితి నిలకడగా ఉంది. గ్రామంలో కూడా మరో 17 మంది వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గొల్లగుప్ప గ్రామాన్ని నాలుగు ప్రత్యేక వైద్య బృందాలు సందర్శించి పరిస్థితి సమీక్షి స్తున్నాయి. కాకినాడ, ఏలూరు, విజయవాడ, రాజమండ్రికి చెందిన వైద్య బృందలతో పాటు ఎన్‌విబిడిసిపి (వెక్టర్ బర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం) జోనల్ జాయింట్ డైరెక్టర్ కె.అర్జున రావు, జిల్లా వైద్యధికారి సరిత, డిప్యూటీ డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విశ్వ చైతన్య, సుమారు 20 మంది డాక్టర్‌ల బృందం గొల్లగుప్పలో పర్యటించారు. వైద్య ఆరోగ్యం శాఖ సిబ్బంది మొత్తం అక్కడే ఉన్నారు. పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో బాధిత కుటుంబాల్లో కొంత భరోసా నెలకొంది.

పరీక్షలు నిర్వహించనున్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు గొల్లగుప్ప చేరుకొని గ్రామస్తులందరి రక్త నమూనాలను సేకరించి స్క్రీనింగ్ రిపోర్ట్స్ తయారు చేస్తున్నారు. సోమవారం రాత్రి విషయం తెలిసిన వెంటనే చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నొక్వాల్‌అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు ఎఎస్ పి.హేమంత్‌తో కలిసి అర్ధరాత్రి సమయంలో లక్ష్మీపురం పిహెచ్‌సికి చేరుకొని అక్కడ వైద్యం పొందుతున్న వారందరికీ భద్రాచలం ఏరియా ఆసుపత్రి తరలించారు. అక్కడ నుండి భద్రాచలం చేరుకొని అక్కడ

# పవన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ

- పవర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించారన్న చంద్రబాబు
- రాష్ట్ర పునర్నిర్మాణానికి పవన్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడిన ముఖ్యమంత్రి
- పవన్ కళ్యాణ్‌ను దేవుడిచ్చిన అన్నయ్యగా అభివర్ణించిన మంత్రి నారా లోకేశ్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం వారు 'ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్టులు చేశారు. పవన్ కల్యాణ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని చంద్రబాబు ఆకాంక్షించారు. "ప్రియ మిత్రుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. పవర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో మీరు సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నార్ను అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పవన్ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గిరిజన గ్రామాలకు రహదారుల అనుసంధానం, పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలతో ఆయన కీలక సంస్కరణలు తీసుకువస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ "దేవుడిచ్చిన అన్నయ్య పవన్ కల్యాణ్ నిండు నూరేళ్ల ఆనంద ఆరోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్ను అని ట్వీట్ చేశారు. పలు సేవా కార్యక్రమాలతో అభిమానులు ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమని లోకేశ్ పేర్కొన్నారు. మంత్రి దుర్గేష్ సైతం...జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి దుర్గేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ జన్మదినం పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేస్తున్న జనసైనికులు, వీర మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రధాని మోడీ, ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పుట్టినరోజు శుభాకాంక్షలు** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్ ఎంతో ప్రజాదరణ పొందిన నాయకుడని ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలనను ముందుండి నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటూ సమాజ సేవలో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. భగవంతుడు పవన్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అడుగడుగునా సామాన్యుడి పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే పవన్ కల్యాణ్ ప్రజా ప్రస్థానం అభినందనీయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ శుభాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధాని చూపిన అభిమానం, అందిస్తోన్న ప్రోత్సాహం మరువలేనిదని సంతోషం వ్యక్తం చేసారు. ప్రధాని ప్రోత్సాహం మరింత నిబద్ధతతో సేవ చేసేందుకు కొత్త ఉత్సాహం నింపుతోందన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం కోసం ప్రధాని నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన నాయకత్వం దేశానికే స్ఫూర్తిదాయకమని చెప్పారు. ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో ఎపి అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ నజీర్ గవర్నర్ నజీర్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు



శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవచేయాలన్నారు. ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో పవన్ చూపిస్తున్న నిష్ఠ, నాయకత్వం ఎంతో ప్రేరణకు నిలుస్తున్నాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. భగవంతుడు పవన్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అడుగడుగునా సామాన్యుడి పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే పవన్ కల్యాణ్ ప్రజా ప్రస్థానం అభినందనీయమని అన్నారు.

**పవన్‌కు ఆయన భార్య అన్నా కొణిదెల ప్రత్యేకంగా శుభాకాంక్షలు** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నటుడు పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన భార్య అన్నా కొణిదెల ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. పవన్ ఎంతో మంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నారని పేర్కొన్నారు. భర్తతో కలిసి దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "ఈ రోజు నిన్ను సెలబ్రేట్ చేసుకుంటున్నాం. నువ్వు ఎంతోమంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నావు. ఎంతోమంది జీవితాలను నువ్వు ప్రభావితం చేశావనడానికి ఇది నిదర్శనం. ఇతరులకు ఎంతో ఇచ్చావు. పుట్టినరోజు **శుభాకాంక్షల్ను అంటూ అన్నా పోస్టు చేశారు.** అన్నా పంచుకున్న ఫొటోలో దంపతులిద్దరూ కిటికీ పక్కన కూర్చున్నారు. పవన్ పక్కనే అన్నా కూర్చొని ఆయన వైపు ఆప్యాయంగా చూస్తూ కనిపించారు. ఈ పోస్టు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.పవన్ కల్యాణ్ 1996లో 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయ్ను చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత 'తొలిప్రేమ్ను, "తమ్ముడ్ను, 'బద్రి్ణ, 'ఖుషి్ణ వంటి వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జల్సా, గబ్బర్‌సింగ్, అత్తారింటికి దారేది, "గోపాల గోపాల, భీమ్లా నాయక్ చిత్రాలతోనూ విజయాలు అందుకున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. నటుడిగా ఆయనకు ప్రత్యేకమైన శైలి, మేనరిజమ్స్ ఉన్నాయి. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయనకు పుస్తకాలు చదవడం కూడా ఇష్టం అన్నారు.

## పవన్ కల్యాణ్ పేరుతో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ సారథ్యంలో ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పట్టణంలోని సన్నిధివీధిలోని రాఘవేంద్రస్వామి మఠంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా తిరుపతి శాసనసభ్యుడు (జనసేన) ఆరణి శ్రీనివాసులు, పవన్ బాలాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పేరు ఒక నినాదం కాదని జనసైనికులకు స్ఫూర్తి అన్నారు. ఆయన ఆశయం ప్రజాసంక్షేమమే అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఆయన రాజకీయాల్లో మనుగడ సాగిస్తున్నారని శ్రీనివాసులు వివరించారు. పవన్ నాయకత్వం ప్రజలకు పార్టీ కార్యకర్తలకు భరోసా అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హోమాలు నిర్వహించామని శ్రీనివాసులు వివరించారు.

## ఫ్లెక్సీ కడుతూ విద్యుదాఘాతంతో జనసైనికుడి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీ కడుతు విద్యుదాఘాతానికి గురై ఓ యువ ఇంజనీరింగ్ పట్టభద్రుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లాలో చోటు చేసుకుంది. తోటి జనసైనికుడు ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటన తెలుసుకున్న సేనాని పుట్టినరోజు వేడుకలలో విషాదఛాయలు అలుముకున్నాయి. అల్లవరం మండలం ఓడలరేవులో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాత్రి పవన్ కల్యాణ్ ఫ్లెక్సీ కడుతు ప్రమాదవశాత్తు విద్యుత్తుం కిగురై జరిగిన ప్రమాదంలో జనసేన కార్యకర్త ప్రేమ్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబాన్ని పరామర్శించినవారు సైతం ప్రేమ్ కుమార్ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆవేదన చెందుతున్నారు.

## అమలాపురంలో విద్యుత్ షాక్‌తో జనసైనికుడి మృతిపై పవన్ కళ్యాణ్ విచారం

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్‌కు గురై ప్రేమ్‌కుమార్ మృతిచెందిన ఘటనపై ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ.. యువకుడి మృతిపై ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై జనసైనికుడు ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యువకుడి కుటుంబానికి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. జీవితం ఎంతో అమూల్యమైనదని పవన్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సమయంలో మన కోసం కుటుంబం ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఎత్తైన ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసే సమయంలో, ర్యాలీల్లో స్వీయ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ సూర్యప్రకాష్‌కు శుభాకాంక్షలు

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:** కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో సినీ విజ్ఞాన విశారద ఎస్ వి రామారావు 87వ పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రులు చంద్రమోళీశ్వరరావు, కామేశ్వరమ్మ జ్ఞాపకార్థం నెలకొల్పిన జీవిత సాఫల్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ గడిచిన 35 సంవత్సరాలకు పైగా ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో అందించిన విశిష్ట సేవలకు, అపార నైపుణ్యానికి, రోగుల పట్ల చూపిన అపూర్వమైన కరుణకు, అలాగే గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేసిన నిరంతర కృషికి గాను జీవిత సాఫల్య పురస్కారముకు ఎంపిక చేశారు. ఈనేపథ్యంలో డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు జీవిత సాఫల్య పురస్కారమును తన నిస్వార్థ సేవాభావంతో వేలాది మంది జీవితాల్లో ఆశను నింపి, ఆరోగ్యాన్ని అందించిన మహోన్నత వైద్యునిగా డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ నిలిచారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ అరుదైన గౌరవం డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు దక్కడం రావుపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం. ఈఅద్భుతమైన, చిరస్మరణీయ విజయాన్ని సాధించిన డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు హృదయ పూర్వక అభినందనలు. భగవంతుడు ఆయనకు ఆయుం "రోగ్యాలు ప్రసాదిం చి, మరెన్నో సంవత్సరాలు మానవాళికి సేవ చేసే శక్తిని ఇవ్వాలని పలువురు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యాగజైన్ భారత దేశంలోని టాప్ 10 ఇంటర్వెన్ష నల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ లలో గుర్తి పొందిన డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ రావు స్వగ్రామము పార్వతీ పురం మన్యం జి గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామం. తన స్వగ్రామమైన రావుపల్లిలో సామా మరియు సేవా కార్యక్రమాలను నిర్వహి స్తుంటారు. గ్రామంలో పలుమార్లు ప్ర వైద్య శిబిరాలను నిర్వహించి రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజ నిష్ణాతులైన వైద్యు లచే వైద్యసేవలందించి ప్రజల మన్నన లనుపొందారు.గ్రా నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారి కి ఇరువైప పచ్చదనం ఫరిడవిల్లెలా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అయి నాటిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా సంరక్షి ంచే బాధ్యతను స్వీక రించా పలువురు గ్రామస్తులను డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ రావు కోరిన మీదట పలువా ముందుకు వచ్చి మొక్కలను సంరక్షి ంచే బాధ్యతను స్వీకరించారు. ఈనేపథ్యం మొక్కలను సంరక్షి ంచే బాధ్యతను చేపట్టిన పలువురికి గ్రామంలో ప్రత్యేకసమా ఏర్పాటు చేసి ఘనంగా సత్కరిం చారు. అదే విధంగా ప్రముఖ కార్డియాల జిస్ట్ డా గుల్ల సూర్యప్రకాష్ రావును ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యాగజైన్ భారత దేశంగా టాప్ 10 ఇంటర్వెన్ష నల్ కార్డియాలజిస్టులలో ఒకరిగా గుర్తింపు ఇవ్వడం పట్ల ఉమ విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మడా బాపూజీ నాయుడు, రావుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బొండా మహేశ్వరరావు (మహేష్), మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, గుల్ల అన్నపూర్ణ గుల్ల శంకర్రావు మాస్టారు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు



## - ఎన్‌సిఒ కీలక ప్రకటన - షాంఘై సహకార సదస్సులో

## 'బిష్కెక్ డిక్లరేషన్'కు ఆమోదం - రాజకీయ దౌత్యమే పరిష్కార మార్గం :భారత్

**బిష్కెక్, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయదౌత్య పరిష్కారమే మార్గమని తన వైఖరిని కొనసాగించింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు. ఎస్‌సిఒ వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది. ఎస్‌సిఒ సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివ రించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటు వాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోడీ, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోడీ పునరుద్ఘాటించారు. మొత్తంగా బిష్కెక్ ఎస్‌సిఒ సదస్సు.. భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, రష్యాచైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## భారత్‌ను హిందూదేశంగా ప్రకటించాలి

### పద్మభూషణ్ గ్రహీత సాధ్వి రితంబర

**పూరీ, సెప్టెంబరు 2:** భారత్ సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు, జీవన విధానం పరంగా ఇప్పటికే హిందూ దేశంగా ఉందని పద్మభూషణ్ అవార్డు గ్రహీత సాధ్వి రితంభర అన్నారు. రాజకీయంగానూ భారత్‌ను హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పూరీలో బుధవారం శ్రీ జగన్నాథుడిని దర్శించుకున్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పూరీలోని బాలియాపండాలోని సెవెన్ హిల్స్‌లో ఏడు రోజుల పాటు భాగవత కథ నిర్వహించేందుకు సాధ్వి రితంభర వచ్చారు. ఈ సందర్భంగా హిందూ రాష్ట్రం డిమాండ్‌పై జరుగుతున్న రాజకీయ చర్చపై ఆమె స్పందించారు. భారతదేశ మెజారిటీ ప్రజల ఆలోచనల్లో 'వసుధైవ కుటుంబకం' భావన ఉందన్నారు. ప్రపంచమంతా ఒకే కుటుంబమనే ఈ సిద్ధాంతాన్ని రాజకీయ పార్టీలు ప్రపంచానికి పరిచయం చేయాలని చెప్పారు. సనాతన ధర్మంలోని ప్రాథమిక సిద్ధాంతాలను ప్రోత్సహించడం ద్వారా 'వసుధైవ కుటుంబకం సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించవచ్చని సాధ్వి రితంభర అన్నారు. భారతీయ సంప్రదాయాలు, ఆచారాలు, సామూహిక చైతన్యంలో హిందూ దేశ భావన ఇప్పటికే ఉందని చెప్పారు. భారత రాజ్యాంగంలో శ్రీరామచంద్రుడి ప్రస్తావన నుంచి 'సత్యమేవ జయతే వరకు దేశ సాంస్కృతిక భావజాలం కనిపిస్తోందని ఆమె అన్నారు. హిందువుల సంక్షేమమే భారత సంక్షేమమని వ్యాఖ్యానించారు. భావాలు, ప్రవర్తన, జీవన విధానం పరంగా భారత్ హిందూ దేశంగానే ఉందని.. రాజకీయంగా కూడా హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆవుల సంరక్షణపైనా ఆమె మాట్లాడారు. గోవధ, మహిళలపై హింస, గర్భంలోని ఆడ శిశువుల హత్య జరిగే చోట శాంతి, సంతోషం ఉండవని అన్నారు. ప్రభుత్వాలు ఇతర మార్గాల్లో ఆదాయం పొందవచ్చని.. గోమాంసం విక్రయాల ద్వారా ఆదాయం పొందడం తీవ్రమైన పాపమని వ్యాఖ్యానించారు. జగన్నాథుడి దర్శనం తనకు ఎంతో భావోద్వేగ అనుభూతిని ఇచ్చిందని సాధ్వి రితంభర తెలిపారు. పూరీ సమన్వయానికి ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్రమని ఆమె పేర్కొన్నారు.

## బర్త్‌రైట్ సిటిజెన్‌షిప్‌కు ట్రంప్ చెక్

# నిబంధనలు మరింత కఠినం



**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే ఆటోమేటిక్ పౌరసత్వం విషయంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో సంచలన నిర్ణయానికి తెరదీస్తోంది. అమెరికాలో జన్మించిన చిన్నారులకు పాస్‌పోర్ట్ కావాలంటే ఇకపై కేవలం వారి బర్త్ సర్టిఫికేట్ మాత్రమే సరిపోదు. దరఖాస్తు చేసుకునే సమయంలో తల్లిదండ్రులు కూడా తమ పౌరసత్వాన్ని లేదా అధికారిక ఇమ్మిగ్రేషన్ హోదాను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందనే ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ సిద్ధం చేస్తోంది. కేవలం పిల్లలకు అమెరికా పౌరసత్వం సంపాదించడం కోసమే చాలామంది విదేశీయులు గర్భవతిగా ఉన్న సమయంలో పర్యాటక వీసాలపై యూఎస్ వస్తుంటారు. దీనిని అరికట్టడానికే ట్రంప్ ప్రభుత్వం గతనెల6న ఒక ప్రత్యేక కార్య నిర్వాహక ఉత్తర్వును జారీ చేసింది. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేయడంలో భాగంగానే స్టేట్ డిపార్ట్‌మెంట్ కొత్త రూల్స్ రూపకల్పన చేస్తోంది. అమెరికన్ పౌరసత్వానికి ఉన్న విలువను కాపాడటానికే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ తేల్చి చెప్పారు. పిల్లలకు పాస్‌పోర్ట్ అప్లై చేసేటప్పుడు తల్లిదండ్రులు తాము అమెరికన్ పౌరులమని నిరూపించుకోవడానికి చెల్లుబాటు అయ్యే యూఎస్ పాస్‌పోర్ట్ లేదా బర్త్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ తల్లిదండ్రులు విదేశీయులైతే తమ ఇమ్మిగ్రేషన్ హోదాను స్పష్టం చేసే ఐ94 ఫారం లేదా గ్రీన్ కార్డ్ వంటి కీలక పత్రాలను చూపించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానంలో పిల్లల బర్త్ సర్టిఫికేట్, తల్లిదండ్రుల ఫోటో ఐడీ మాత్రమే అడుగుతున్నారు తప్ప, తల్లిదండ్రుల పౌరసత్వానికి సంబంధించిన ప్రత్యేక ఆధారాలు అడగడం లేదు. పుట్టుకతో వచ్చే పౌరసత్వాన్ని రద్దు చేసేందుకు ట్రంప్ గతంలో తెచ్చిన ఆదేశాలను అమెరికా సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. దీంతో ఈసారి విదేశీ దౌత్యవేత్తలు, మోసపూరిత మార్గాల్లో పౌరసత్వం పొందేందుకు వచ్చినవారు, లేదా బర్త్ టూరిజం ద్వారా వచ్చిన వారి పిల్లలకు మాత్రమే పౌరసత్వాన్ని పరిమితం చేస్తూ కొత్త ఉత్తర్వులను తీసుకొచ్చారు. అయితే ఈ కొత్త ఉత్తర్వులపైనా ఇప్పటికే అమెరికా కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. మేరీల్యాండ్‌లోని ఫెడరల్ జడ్జి ముందు ఈ కేసుకు సంబంధించి విచారణ జరుగుతుండగా, ప్రభుత్వం ఇంకా అధికారికంగా నోటిఫికేషన్ ఇవ్వలేదు కాబట్టి ఇప్పటికిప్పుడు స్టే ఇవ్వలేమని న్యాయశాఖ లాయర్లు వాదిస్తున్నారు.



## రామ్ మందిర్ సిఇఒగా మాజీ ఐఎఎఫ్ అధికారి జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబరు 2:** అయోధ్యలోని రామ్ మందిర్‌కు తొలి పూర్తికాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా మాజీ భారత వైమానిక దళ (ఐఎఎఫ్) అధికారి జితేంద్ర మిశ్రా నియమితులయ్యారు. మొత్తం 5,585 దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో మిశ్రాను సీఈఓగా ఎంపిక చేశారు. ఆలయ విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఎనిమిది మంది అరెస్టు కావడం, రామ్ మందిర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేయడం వంటి పరిణామాల అనంతరం అయోధ్యలో ట్రస్ట్ సమావేశమైంది. ఈ సమావేశంలోనే సీఈఓ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మూడు ట్రస్టీ పదవులను భర్తీ చేసే అంశంపైనా చర్చించారు. ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్, స్వామి కమలనయన్ దాస్, తాత్కాలిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ మోహన్, ట్రస్టీ మహంత్ దినేంద్ర దాస్, కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ట్రస్ట్ మత వ్యవహారాల కమిటీలో సభ్యుడైన స్వామి కమలనయన్ దాస్ సమావేశానికి ముందు మాట్లాడుతూ ఆలయ కార్యకలాపాలు సజావుగా కొనసాగడమే తన ప్రధాన ప్రాధాన్యత అని తెలిపారు. ట్రస్ట్ డీడ్‌లో సవరణలు చేయడం, మీడియా ప్రతినిధిని నియమించడం, ఇతర పరిపాలనా అంశాలపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ట్రస్ట్ అధ్యక్షుడి నివాసంలో ఈ సమావేశం జరిగింది.

## భారత్ అభివృద్ధి ఇతర దేశాలకు పాఠం!

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్‌బంగా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు మరో దేశానికి పాఠంగా మారే స్థాయికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా అన్నారు. భారత్ సాధించిన అనుభవాలను ఇతర దేశాలతో పంచుకునే అవకాశాలు పెరిగాయని చెప్పారు. జీ20 ఆర్థిక మంత్రుల సమావేశం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో దేశ ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో భారత్ పొందే స్థానం కూడా కీలకమని బంగా చెప్పారు. పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రభావాన్ని పెంచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు ఏర్పడిన డిజిటల్ వ్యవస్థను ఇతర దేశాలు అధ్యయనం చేయవచ్చని చెప్పారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగం కూడా ప్రపంచానికి ఉపయోగపడే మరో నమూనా అని అన్నారు. తాను ఇటీవల ఉత్తరప్రదేశ్లో పర్యటించినప్పుడు చిన్న రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తున్న విధానాన్ని చూశానని బంగా తెలిపారు. టెక్నాలజీ సాయంతో ఈ సేవలను పెద్ద సంఖ్యలో రైతులకు చేరువ చేయడం మంచి ప్రయత్నమని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిజిటల్ వ్యవస్థలతో ప్రాంతీయ ఆసుపత్రులు, వైద్యులతో అనుసంధానించవచ్చని ఆయన వివరించారు. మౌలిక వసతులు, విద్య, నైపుణ్యాలు, ఆరోగ్యం, నియంత్రణ సంస్కరణలు, ప్రైవేటు పెట్టుబడుల సమీకరణ వంటి రంగాల్లో భారత్తో ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తోందన్నారు.

## అమెరికాలో శాశ్వత నివాసానికి 179 యేళ్ల నిరీక్షణ



**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో ఉద్యోగం చేస్తూ శాశ్వత నివాసం పొందాలనుకునే భారతీయ నిపుణులకు ఎదురుచూపులు మరింత పెరిగాయి. గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసే కొందరు భారతీయులు 179 ఏళ్ల వరకు వేచి చూడాల్సి రావచ్చని 'నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ తాజా అంచనా వెల్లడించింది. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో ఇతర దేశాల వారితో పోలిస్తే భారతీయులకే అత్యంత సుదీర్ఘ నిరీక్షణ ఉంటోందని తెలిపింది. డిసెంబరు 2025 నాటికి ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రేషన్ పెండింగ్ దరఖాస్తులు 12 లక్షలు దాటాయి. వీటిలో దాదాపు 10 లక్షల మంది భారతీయులే ఉన్నారు. అంటే మొత్తం పెండింగ్ దరఖాస్తుల్లో భారతీయుల వాటా 79 శాతంగా ఉంది. జనవరి 2026 లేదా ఆ తర్వాత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తు లేదా ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రెంట్ పిటిషన్ దాఖలు చేసిన భారతీయులకు ఈబీ2 కేటగిరీలో గ్రీన్‌కార్డ్ రావడానికి 179 ఏళ్లు, ఈబీ3లో 38 ఏళ్లు, ఈబీ1లో 5 ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఎన్ఎఫ్ఏపీ పేర్కొంది. అమెరికా చట్టాల ప్రకారం ప్రతి ఏడాది ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డులకు సుమారు 1.40 లక్షల పరిమితి ఉంది. ఇందులో ఉద్యోగితో పాటు అతడి కుటుంబ సభ్యులకూ గ్రీన్ కార్డులు ఉంటాయి. మరోవైపు దేశాల వారీగా కూడా కోటా పరిమితులు ఉన్నాయి. జనాభా భారీగా ఉన్న భారత్ వంటి దేశాలకు చిన్న దేశాలతో సమానంగా పరిమిత సంఖ్యలో గ్రీన్‌కార్డులు లభిస్తుండటంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. చైనాకు చెందిన ఈబీ2 దరఖాస్తుదారులకు సుమారు 25 ఏళ్ల నిరీక్షణ ఉండొచ్చని ఎన్ఎఫ్ఏపీ అంచనా వేసింది. చైనా ఈబీ3 దరఖాస్తుదారులకు దాదాపు 7 ఏళ్ల సమయం పడొచ్చని తెలిపింది. భారతీయుల ఈబీ2 క్యూ ఎలా పెరిగిందో గత గణాంకాలు కూడా చెబుతున్నాయి.

2016లో 47,601 మంది భారతీయుల ఈబీ 2 పిటిషన్లను యూఎస్‌సీఐఎస్ క్లియర్ చేసింది. కుటుంబ సభ్యులతో కలిపి ఇది దాదాపు 98,594 మందికి సమానం. అయితే ఆ ఏడాది కేవలం 4,407 మంది భారతీయులకే ఈబీ2 శాశ్వత నివాసం లభించింది.



## నేపాల్‌లో వరద బాధితులకు సోనూసూద్ సాయం

### వరద ఉపద్రవాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన బాలీవుడ్ నటుడు


**ముంబయి, సెప్టెంబరు 2:** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ నేపాల్ వరద బాధితలకు సహాయక సామగ్రి అందిస్తున్నారు. నేపాల్‌లో ఆయన సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. నేపాల్ వెళ్లిన నటుడు సోనూ సూద్ బుధవారం ఉదయం త్రిశూలీ బజార్‌ను సందర్శించారు. సోనూసూద్ ఛారిటీ క్లబ్ తరపున ఆయన సాయం చేస్తున్నారు. ఆగస్టు 26వ తేదీన సంభవించిన వరదల్లో త్రిశూలీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న త్రిశూలీ గ్రామం, బజార్ పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. కళ్లముందు చాలా విధ్వంసం జరిగిందని, దాని తీవ్రత మరీ అధికంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. త్రిశూలీ నదిలో బురద, బండరాళ్లతో కూడిన వరద పోటెత్తుతున్నా ఓ ఇళ్లు మాత్రం చెక్కుచెదరకుండా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ లైట్ గ్రీన్ హౌజ్‌ను ఇప్పుడు మిరాకిల్ హౌజ్‌గా పిలుస్తున్నారు. ఆ ఇంటి సమీపానికి నటుడు సోనూ సూద్ చేరుకున్నారు. వరదల సమయంలో ఆ మిరాకిల్ ఇల్లు ఎలా సజీవంగా నిలిచిందో చూడవచ్చు అని అయన అన్నారు. ఆ ఇంట్లో ఆరుగురు పైకప్పుపై నిలుచుని ప్రాణాలు కాపాడుకున్నారు. సుమారు 9 గంటలు శ్రమించిన తర్వాత తాము త్రిశూలీ ప్రాంతానికి చేరుకున్నట్లు సోనూ సూద్ చెప్పాడు. ఇక్కడ చాలా మంది ఇండ్లు , కుటుంబాలు కోల్పోయారని, వారిని చూస్తుంటే బాధేస్తుందన్నారు. చాలా కఠినమైన ప్రదేశాలకు చేరుకుని, వీలైనంత సహాయం చేయనున్నట్లు సోనూ సూద్ చెప్పాడు.

## రష్యాపై అతిపెద్ద డ్రోన్లదాడి చేసి తీరుతాం: జెలెన్స్కీ

**కీవ్, సెప్టెంబరు 2:** రష్యాఉక్రెయిన్ యుద్ధం మరోసారి అత్యంత ఉద్రిక్త రూపం దాల్చింది. రష్యాపై మునుపెన్నడూ లేని రీతిలో అతిపెద్ద డ్రోన్ దాడులు చేయడానికి సిద్ధమైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఏ క్షణంలోనైనా ఈ దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రష్యా గగనతలం పౌర విమానయానానికి ఎంతమాత్రం సురక్షితం కాదని, మాస్కోలోని విమానాశ్రయాలు కూడా తమ లక్ష్యాలలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పౌర విమానాలు తమ టార్గెట్ కాదనే ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ బహిరంగ హెచ్చరిక జారీ చేశామని, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించి ఆ ప్రాంతంలో ప్రయాణాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. రష్యా స్వయంగా ప్రారంభించిన యుద్ధం వల్లే నేడు ఆ దేశానికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన వ్యాఖ్యానించారు. జెలెన్స్కీ చేసిన ఈ బహిరంగ హెచ్చరికలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉక్రెయిన్ వైఖరి ఉగ్రవాదుల తీరును తలపిస్తోందని ఆరో పించారు. అంతర్జాతీయంగా తమపై ఎంత ఒత్తిడి వచ్చినా, ఉగ్రవాద తరహా చర్యలకు పాల్పడుతున్నవారితో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని పుతిన్ తెగేసి చెప్పారు. ఈ పరిణామాల మధ్యనే రష్యా జరిపిన విధ్వంసకర దాడుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు.

## పిఎఫ్ ట్రస్టులకు మరోసారి కార్మికశాఖ వెసులుబాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోని ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ భారీ ఊరట కల్పించింది. ఆదాయపు పన్ను చట్టం కింద గుర్తింపు పొంది, ఈపీఎఫ్ చట్టం ప్రకారం అధికారిక మినహాయింపు ఉత్తర్వులు లేని పీఎఫ్ ట్రస్టుల కోసం వన్ టైమ్ పరిష్కార పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన ట్రస్టులు తమ మినహాయింపు హోదాను క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 28వ తేదీ వరకు గడువు విధించింది. ఈ మేరకు 2026 జూన్ 29న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆదాయపు పన్ను చట్టం1961 కింద గుర్తింపు ఉండి, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్స్ అండ్ మిసిలేనియస్ ప్రొవిజన్స్ (ఈపీఎఫ్ ఎంపీ) యాక్ట్ 1952లోని సెక్షన్ 17 లేదా కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (సీఓఎస్ఎస్), 2020లోని సెక్షన్ 143 కింద అధికారిక మినహాయింపు లేని పీఎఫ్ ట్రస్టులకు ఈ అమ్నెస్టీ పథకం వర్తిస్తుంది. ఇది ఒక పరివర్తన చర్యగా, ఆరు నెలల పాటు అందుబాటులో ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పథకం అమలుకు సంబంధించిన పూర్తి కార్యాచరణ మార్గదర్శకాలతో ఈపీఎఫ్ఓ 2026 జులై 11న ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ పథకం ద్వారా ట్రస్టులు తమ హోదాను గడిచిన కాలానికి కూడా వర్తించేలా క్రమబద్ధీకరించుకోవచ్చు. దీంతో పాటు కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020లో నిర్దేశించిన పలు నిబంధనల నుంచి కూడా మినహాయింపు లభిస్తుంది. ముఖ్యంగా కనీస ఉద్యోగుల సంఖ్య, కనీస కార్పస్ పరిమాణం, మూడేళ్ల పాటు నిబంధనలు పాటించాలనే షరతుల నుంచి ఉపశమనం కలుగుతుంది. క్రమబద్ధీకరణ తర్వాత సంబంధిత సంస్థలు మినహాయింపు పొందిన సంస్థగా లేదా మినహాయింపు లేని సంస్థగా కొనసాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ అమ్నెస్టీ పథకంపై అర్హులైన పీఎఫ్ ట్రస్టులకు అవగాహన కల్పించేందుకు ఈపీఎఫ్ఓ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) వంటి వృత్తిపరమైన సంస్థల సహకారాన్ని తీసుకుంటోంది. సంస్థల చట్టబద్ధమైన, ఆదాయపు పన్ను ఆడిట్‌లు నిర్వహించే చార్టర్డ్ అకౌంటెంట్లు అర్హులైన ట్రస్టులను సులభంగా గుర్తించగలరని ఈపీఎఫ్ఓ భావిస్తోంది. పథకం వివరాలను తెలియజేసి, అర్హులైన ట్రస్టులు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు.



## మేధస్సుతోనే ఐదునిమిషాల్లో 120 దేశాల టైమ్ లెక్కింపు!

### ప్రపంచ రికార్డుసాధించిన అహ్మదాబాద్ యువకుడు

**అహ్మదాబాద్, సెప్టెంబరు 2:** నగరానికి చెందిన 21 ఏళ్ల విద్యార్థి యశ్ హేమంగ్ బక్షీ అసాధారణ మేధోసంపత్తితో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం, చార్ట్ లేదా ఇతర సహాయం లేకుండా కేవలం తన మెదడుతోనే 120 దేశాల స్థానిక సమయాన్ని కేవలం 5 నిమిషాల 14 సెకన్లలో లెక్కించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అరగంట, 45 నిమిషాల తేడాలున్న సంక్లిష్టమైన టైమ్ జోన్‌లను సైతం పరిగణనలోకి తీసుకుని ఈ ఘనత సాధించడం విశేషం. ఆహ్వానితులు, రికార్డు అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్ యూనియన్ ప్రతినిధి షరీఫా హనీఫా ఈ రికార్డును అధికారికంగా ప్రకటించారు. ఇంతకుముందు కూడా యశ్ తన పేరు మీద రికార్డులు నెలకొల్పాడు. భారత కాలమానం ఆధారంగా 101 దేశాల స్థానిక సమయాన్ని 14 నిమిషాల 42 సెకన్లలో లెక్కించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఇప్పుడు ఆ రికార్డును తానే అధిగమించి 120 దేశాల సమయాన్ని కేవలం 5.14 నిమిషాల్లో లెక్కించి సరికొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించాడు. యశ్ ఈ ఘనత సాధించడం వెనుక అతని గురువు కమలేష్ సుర్తి మార్గదర్శకత్వం ఎంతగానో ఉంది. విద్యార్థులలోని సహజ ప్రతిభను గుర్తించి, బట్టీ పద్ధతులపై కాకుండా దానికే పదునుపెట్టడంపై ఆయన దృష్టి సారిస్తారు. ఆయన శిక్షణలో ఎందరో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ సామర్థ్యాన్ని ప్రసాదించిన భగవంతునికి కృతజ్ఞతలు.

# సంక్షిప్త వార్తలు

## సిక్కింలో 40 ప్రమాదకర సరస్సులు గుర్తించిన సర్కారు



**లేహ్, సెప్టెంబరు 2:** పొరుగు దేశం నేపాల్‌లో హిమ సరస్సుల ఆకస్మిక ఉప్పెన సృష్టించిన పెను విషాదం నేపథ్యంలో సిక్కిం రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న 40 హిమ సరస్సులను జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం గుర్తించింది. వీటిలో ఏడు సరస్సులను అత్యంత ప్రమాదకర జాబితాలో చేర్చారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం హైఅలర్ట్ ప్రకటించి, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించింది. ఈ ప్రమాదకర సరస్సులలో కొన్ని సముద్ర మట్టానికి సుమారు 17వేల అడుగుల ఎత్తులో ఉన్నాయి.

## రైతులపై కేసులన్నీ ఎత్తివేసిన విజయ్ ప్రభుత్వం

**చెన్నై, సెప్టెంబరు 2:** తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. 2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు.

## పరస్పరం ఢీకొన్న వాణిజ్యనౌకలు



**ఇస్తాంబుల్, సెప్టెంబరు 2:** టర్కీలోని ఇస్తాంబుల్ తీరం మార్మరా సముద్రంలో ఘోర నౌకా ప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో టర్కీ పతాకంతో ప్రయాణిస్తున్న రెండు వాణిజ్య నౌకలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక నౌకకు చెందిన 10 మంది సిబ్బందితో సంబంధాలు తెగిపోవడంతో వారి ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్ బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

## థాయ్‌లాండ్ వీసా నిబంధనల్లో మార్పులు

**బ్యాంకాక్, సెప్టెంబరు 2:** థాయ్‌లాండ్ వీసా రహిత ప్రవేశ నిబంధనలను సవరించింది. 2026 సెప్టెంబర్ 15 నుంచి భారతీయ పర్యాటకులకు వీసా లేకుండా థాయ్‌లాండ్‌లో ఉండే గరిష్ఠ వ్యవధిని 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గిస్తోంది. కానీ భారత పాస్‌పోర్ట్‌దారులకు వీసా రహిత ప్రవేశ సౌకర్యాన్ని పూర్తిగా రద్దు చేయలేదు. గతంలో ప్రతిపాదించినట్లుగా భారత్‌ను చెల్లింపు వీసా ఆన్ అరైవల్ విధానంలోకి మార్చకుండా, 30 రోజుల వీసా మినహాయింపును కొనసాగించింది. ఈ సవరించిన నిబంధనలను థాయ్‌లాండ్ రాయల్ గెజిట్ గతనెల 31న ప్రచురించింది. 15 రోజుల తర్వాత, అంటే ఈనెల 15 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి.

## సుశాంత్‌సింగ్ మేనేజర్ మృతిపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశం



**ముంబయి, సెప్టెంబరు 2:** అనుమానాస్పద రీతిలో మృతిచెందిన బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌కు సెలబ్రిటీ మేనేజర్‌గా పని చేసిన దిశా సాలియన్ మృతి కేసులో సీబీఐ దర్యాప్తు చేపట్టాలని ఇవాళ బాంబే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2020లో ఆమె ప్రాణాలు కోల్పోయారు. అయితే దిశా మృతి పట్ల ఆమె తండ్రి అనుమానాలు వ్యక్తం చేశారు. సారంగ్ కోత్వాల్, రంజిత్‌సిన్హా రాజా భోంస్లేతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ ఆ కేసులో ఎఫ్ఐఆర్‌ను సీబీఐ నమోదు చేస్తుందని, దిశా తండ్రి సతీశ్ సాలియన్ వాంగ్మూలం కూడా తీసుకుంటారని పేర్కొన్నది.

# సీఎం చంద్రబాబు పర్యటన దృశ్యమాలిక




## ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేసిన ప్రజలు

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావుపేట పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సభ వేదిక వద్ద ప్రజలకు అభివాదం చేస్తుండగా ఏపీయూడబ్ల్యూజే నాయకత్వంలో అనకాపల్లి జిల్లాలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర రావుతోపాటు జిల్లా కమిటీ సభ్యులు పి .రమేష్, జ్యోతి రాజు, జీవి రమణ, అయినంపూడి రామకృష్ణంరాజు, హాయ్ సత్యనారాయణ తదితరులు కలసి అందజేశారు. ఇదే కాకుండా పలు భూ సమస్యల పైన వింత పత్రాలను అందజేశారు.

## జలహారతికి మాకవరపాలెం టీడీపీ నాయకులు

మాకవరపాలెం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



పోలవరం కాలువ జల హారతి కార్యక్రమానికి మాకరుపాలెం మండలం నుంచి టిడిపి నాయకులు అత్యధిక తరలి వెళ్లారు. ఈ మేరకు బుధవారం మండల టిడిపి అధ్యక్షులు ఆర్వై పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు వబ్బలరెడ్డి గోవింద ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు మహిళా కార్యకర్తలు ప్రజలు తరలి వెళ్లారు.మాకవరపాలెం మండల సముదాయం వద్ద మండలం నుంచి బయలుదేరే ప్రతి బస్సు ఆగి బయలుదేరాయి.మాకవరపాలెం టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు బయలు దేరుతున్న సమయంలో శ్రీకాకుళం టిడిపి ఎమ్మెల్యే గుండు శంకరరావు స్థానిక నాయకులను కలిసి అభినందించారు. టిడిపి నాయకులు వబ్బలరెడ్డి శివ, మళ్ల జైబాబు, సిద్దాబత్తుల శ్రీను, మండల టిడిపి యూత్ అధ్యక్షులు పాశపు సురేష్,వంటకుల శ్రీరామ్మూర్తి, రుత్తల నాని, నానాజీ, తరలివెళ్లినవారిలో ఉన్నారు.

## పేటలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం.. సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు

నక్కపల్లి, ప్రభాతవార్త

గోదావరి జలాలను పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటినందించే కార్యక్రమంలో భాగంగా జల హారతి కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు విజయవంతంగా నిర్వహించడం పట్ల ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి సభను చూసేందుకు ఉదయం నుంచే సభా ప్రాంగానికి కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ నుంచి అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చారు. ప్రధానంగా మహిళలు పెద్ద ఎత్తున ఈ సభకు చేరుకున్నారు. వచ్చిన మహిళలు ఆకుపచ్చని కండువాళ్ళతో సభలో ముఖ్యమంత్రి కి కనిపించారు. సభ 3 గంటలకు ప్రారంభం అవుతుందని భావించిన ప్రజలు 12 గంటలకే సభ వేదిక్కు చేరుకున్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈ సభ విజయవంతం పై బాధ్యత వహించిన ప్రతి ఒక్కరు ఆయా ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు జరక్కుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు ఎక్కడకక్కడ చేశారు. ముఖ్యమంత్రి వచ్చేటప్పుడు వెళ్దాం అనుకొని చాలామంది బస్సుల్లోనే ఉండిపోయారు. పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేసే సమయంలో జల హారతి కార్యక్రమంలో వీక్షించేం దుకు దారి పొడుగునా ముఖ్యమంత్రితో ప్రజలు పరుగులు పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ఎడమ కాలువ వద్ద మంత్రులు అధికారులు నాయకులతో ఫోటోలు దిగారు. అదే సమయంలో అక్కడ ఉన్న అదే సమయంలో అక్కడ ఉన్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రితో ఫోటో దిగేందుకు ముఖ్యమంత్రి ని అడగ్గా స్పందించిన ఆయన పిలిచి ఫోటో ఇచ్చారు. పోలవరం కాలువ ద్వారా నీటి విడుదల చేసే ప్రదేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకునేందుకు టాప్ లేని జీప్ పై వెళుతుండగా దారి పొడుగునా వేలాది మంది చిన్నారులు కోలాటాలు దింసా నృత్యాలు శక్తి వేషాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ ప్రదర్శన తిలకిస్తూ చివరి వరకు చప్పట్లు కొడుతూ ముందుకు సాగారు.పోలవరం ఎడమ కాలువ ఇరువైపులా ఉన్న మహిళలు నీటిని విడుదల చేస్తున్న సందర్భంలో చేతుల పువ్వులు పట్టుకొని నీటిలో విడిచి పెట్టారు. అక్కడినుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు పి ఎల్ పురం వద్ద ఉన్న సభ వేదిక వద్దకు చేరుకున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు

నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లాలో ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలంలో బుధవారం మధ్యాహ్నం జల హారతి కార్యక్రమములో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 06.00 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా వాయు మార్గంలో బయలుదేరి వెళ్లారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, పలువురు జిల్లా అధికారులు, మండల నాయకులు హెలిపాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘనంగా వీడ్కోలు పలికారు.

## రాంబిల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

(రాంబిల్లి సెప్టెంబర్ 02 ప్రభాతవార్త)



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను రాంబిల్లి టీ టైపు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌పై తమకున్న అభిమానం, ప్రేమ, ఆప్యాయతను అభిమానులు చాటుకున్నారు. ఆయన ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### వెంకటాపురం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం


(రాంబిల్లి సెప్టెంబరు 02 ప్రభాతవార్త)



సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల సందర్భంగా బీసీటీ–కేవీకే ఆధ్వర్యంలో వెంకటపురం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఎస్.మీనాక్షి పాల్గొని పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం ఎందుకు తీసుకోవాలి, రోజువారీ ఆహారంలో ఎలాంటి పోషక పదార్థాలను చేర్చుకోవాలి, సమతుల్య ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి అనే అంశాలను ఆమె వివరించారు. ముఖ్యంగా స్థానికంగా సులభంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వినియోగించడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని సూచిస్తూ, పోషకాహారంపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్సులు వితరణ

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని రాజయ్యపేట ఎలిమెంటరీ పాఠశాలకు మల్టీ సౌండ్ బాక్స్‌లను జనసేన పార్టీ నాయకులు పిక్కి స్వామి పాఠశాల ఉపాధ్యాయులు సన్యాసిరావుకు అందజేశారు.

## పవన్ జన్మదినం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

బుచ్చయ్య పేట సెప్టెంబర్ 02 ప్రభాతవార్త



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని వడ్డాదిలో వి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కేర్, వై.నాయుడు సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్‌కుమార్, చోడవరం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు జెర్రిపోతుల నానాజీ శిబిరాన్ని ప్రారంభించారు.పరిసర గ్రామాలకు చెందిన సుమారు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత బస్సు సౌకర్యంతో ఆసుపత్రికి తరలించి, ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేదలకు అండగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సేవలను గ్రామస్తులు అభినందించారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం తెలిపిన మోరంపూడి

(నక్కపల్లి, ప్రభాతవార్త)

పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువకు జలహారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హెలికా ప్టర్ వద్ద మర్యాదపూర్వకంగా యంగ్ ప్రొఫెషనల్ జయరాం మోరంపూడి కలసి స్వాగతం పలికారు.

## వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు ..భారీగా అన్న సమారాధన

(నక్కపల్లి, ప్రభాతవార్త)



దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం వద్ద రాష్ట్ర పార్టీ కార్యదర్శి, దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ నాయకత్వంలో ఘనంగా నివాళులర్పించారు. వందలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు నడుమ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈనాటికి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎన్నటికీ



ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రజలు మర్చిపోరని చిరస్థాయిలో గుండెల్లో ఉంచుకుంటారని రామకృష్ణ అన్నారు. ఏర్పాటుచేసిన అన్న సమ రాధన కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొని అన్న ప్రసాదా లను స్వీకరిం చారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు తో పాటు జిల్లా, మండల పార్టీ నాయకులు కాకర వెంకట్రావు, వీసం రాజు,పొడగట్ల వెంకటేశ్వరరావు, సాదిరెడ్డి శ్రీను, భార్గవ్, ఎల్లేటి సత్యనారాయణ, గంట తిరుపతిరావు, గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, ఎరుపల్లి శ్రీను, ముద్ద శ్రీను, ఎలమంచిలి చందు, దేవరపు వెంకట సత్తయ్య, పిక్కి తాతయ్యలు ఉన్నారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 3, సెప్టెంబరు 2026



## స్పీకర్ అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు సందర్భంగా
# రేపు మెగా రక్తదాన శిబిరం

**నర్సీపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 4వ తేదీ శుక్రవారం నర్సీపట్నంలో భారీ రక్తదాన శిబిరాలు (మెగా బ్లడ్ క్యాంప్) నిర్వహిస్తున్నట్లు ఆయన స్వయంగా మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ రక్తదాన శిబిరాలను ప్రజలు, దాతల సౌకర్యార్థం రెండు కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రద్దీని నియంత్రించి కార్యక్రమం సజావుగా సాగేందుకు వీలుగా ప్రాంతాల వారీగా విభజించి ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పెద బొడ్డేపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసే శిబిరానికి మాకవర పాలెం మండలం, పెదబొడ్డేపల్లి, బలిఘట్టం, (తరువాయి 8వ పేజీలో)



# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారతి





## దేశం మొత్తం విశాఖ, అనకాపల్లి వైపు చూసే విధంగా అభివృద్ధి ఉంటుంది
## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
### మాట ఇచ్చానంటే కట్టుబడి పని చేస్తా .. అది చంద్రబాబు మార్క్...

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ, అనకాపల్లి వైపు దేశం మొత్తం చూసే విధంగా అభివృద్ధి కనిపిస్తుందని, మాట ఇచ్చానంటే ఆ మాటను అనుకున్న సమయానికి నెరవేర్చ డమే నా లక్ష్యం అని అది అన్నాడు మర్చిపోలేదని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పాయకరావు పేట నియోజకవర్గంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు సారలో పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమంలో భాగంగా పిఎల్ పురం మార్కెట్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తర్వాత తలసరి ఆదాయం విశాఖపట్నం అని అది చూసి అసూయపడే విధంగా అభివృద్ధి ఉంటుం దని అన్నారు. అనకాపల్లి అభివృద్ధి ఒక విజన్ అని, ఉప యోగించుకోవాలని, ఉపయోగించుకోకపోతే నష్టపోతారని అన్నారు. ఉత్తరాంధ్రలో వలసలు అధికంగా ఉండడని, ఆ వలసలు రానున్న కాలంలో ఉండవని ఇది రాసి పెట్టు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర ఉత్తమ ఆంధ్ర అవుతుం దని జోష్యం చెప్పారు. గొడ్డలి పార్టీ నాయకుడు 500 కోట్లు ఖర్చుపెట్టి ఋషికొండ లో ప్యాలెస్ కట్టుకున్నారని, ఆ 500 కోట్లు అభివృద్ధి కి ఉపయోగిస్తే ఎంతో ఉపయోగపడేదని అన్నారు. పేటీఎం బ్యాచ్ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని ,వాళ్లకు అభివృద్ధి కనిపించదని అన్నారు. విశాఖపట్నం పోల వరం కాలువ నిర్మాణానికి సంబంధించి గొడ్డలి పార్టీ శాపం అయిందని, 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చి ఉంటే పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి ఉండే వాళ్ళమని, సాధ్యం కాలేకపోయిందని, 2019లో 72 శాతం పూర్తి చేసాము. సోమవారం అంటే పోలవరం అనే విధంగా రాష్ట్రం అంతా వినిపించేదని ముఖ్యమంత్రి అన్నారు. పోల వరం నిర్మాణం గొడ్డలి పార్టీకి శాపం అయిందని అన్నారు. 2024 సంవత్సరంలో కూటమి ప్రభుత్వాన్ని (తరువాయి 8వ పేజీలో)



## మనిషి అనేవారు మరిచిపోలేని రోజు
### స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**నక్కపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
గోదావరి జలాలను పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా తీసు కొచ్చిన ఈ రోజు మనిషి అనే వ్యక్తి ఏ ఒక్కరు కూడా మరిచిపోకూడ దని అటువంటి రోజని శాసనసభ స్పీకర్ సిహెచ్ పాత్రుడు అన్నారు. ఈ పోలవరం కాలువ నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రి అపర భగీరథురిగా కష్టపడి అనుకున్న సమయానికి పూర్తి చేయగలిగారని ఆయనకు నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ (తరువాయి 8వ పేజీలో)

## వీఎంఆర్‌డీఏ ఖాళీ దుకాణాలు కేటాయింపునకు దరఖాస్తులు
### టెండర్, బహిరంగ వేలం ద్వారా కేటాయించేందుకు సన్నాహాలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)చే నిర్మించిన వాణిజ్య సముదాయములు, పాపులు, ఆడిటోరియంలు, ఆఫీసులు మరియు ఖాళీ స్థలములు నెలవారి/సంవత్సరము అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇవ్వటానికి నిర్ణయించటం జరిగింది. ఆయా దుకాణాలు, ఆడిటోరియంలు, కార్యాలయాలు, ఖాళీ స్థలాలను 'టెండర్ మరియు బహిరంగ వేలం పాట ద్వారా నిర్ణయించిన ధరకు అద్దెకు ఇవ్వటం జరుగుతోంది. వాటి పూర్తి (తరువాయి 8వ పేజీలో)

## గోదావరి జలాలతో
# ఉత్తరాంధ్రకు జలకళ
### పోలవరం మోదీ వరం.. సుజల స్రవంతితో మహర్దశ
### 8 లక్షల ఎకరాలకు సాగునీరు.. 30 లక్షల మందికి తాగునీరు
### కేంద్ర నిధులతో పోలవరం నిర్మాణానికి పూర్తి సహకారం : వెన్నా శ్రీరామమూర్తి



**విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి (బాబు జగ్జీవన్ రామ్ ప్రాజెక్టు) సాకారం దిశగా అడుగులు పడటం శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి హర్షం వ్యక్తం చేశారు (తరువాయి 8వ పేజీలో)

## అన్ని రంగాల్లో ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసేందుకు
# కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది



**(ప్రభాతవార్త–విశాఖపట్నం)**
ఉత్తరాంధ్ర ప్రాంతానికి పరిశ్రమలు తీసుకు వస్తున్నాం. పాడిపంటలకు అవసరమైన సాగునీటిని తెస్తున్నాం. సముద్రంలోకి వృధాగా పోయే గోదావరి జలాలను మళ్లించి ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే గోదావరి జలాలను ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేస్తున్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటి వరకు 500 టీఎంసీల నీటిని రైతులు వినియోగించుకున్నారు. అదే తరహాలో ఇకపై పోలవరం ఎడమ కాలువ ద్వారా కూడా రైతుల సాగుకు నీరు అందుతుంది. ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సహా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాలకూ మేలు చేకూరనుంది. 2.87 లక్షల ఎకరాల్లో ఆయకట్టు స్థిరీకరణ జరగనుంది. పోలవరం ఎడమ కాలువ ప్రారంభం అంటే ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధి ఆరంభమే. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానం చేసే ప్రక్రియకూ శ్రీకారం చుట్టనుంది కూటమి ప్రభుత్వం. తమ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉత్తరాంధ్ర వాసుల కలలకు ప్రజా ప్రభుత్వం రెక్కలు తొడుగుతోంది. ఇప్పటికే ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చాం... ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నాం. సమగ్రాభివృద్ధి. సర్వతోముఖాభివృద్ధి ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

## పండగ వాతావరణంలో పోలవరం ఎడమ కాలువకు
# జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- అడుగడుగునా స్వాగతం పలికిన రైతులు ప్రజలు..
- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

**నక్కపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
పాయకరావుపేట వద్ద గోదావరి నుంచి వచ్చే పోలవరం ఎడమకి జల హారతి ఇచ్చి నీటి విడుదల చేసే కార్యక్రమానికి బుధవారం ఇక్కడికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో రాష్ట్ర మంత్రులు జిల్లా శాసనసభ్యులు అధికారులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ఎడమ కాలువకు నీరు విడిచి పెట్టేందుకు జలహారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతమంతా ఒక పండగ వాతావరణంలో మునిగి పోయింది. మూడు గంటలకు పాయకరావుపేట చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా పోలవరం ఎడమ కాలువకి హారతి ఇచ్చేందుకు టాప్‌లేని జీపు పై అందరికీ ఆహ్వానం చేస్తూ వెళ్లారు. అడుగడుగునా ప్రజలు స్వాగతం పలుకుతూ పువ్వుల వర్షం కురిపించారు. అనంతరం రైతులతో కలిసి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావు పేట క్రాస్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న గోదావరి జలాలకు పోలవరం ఎడమ కాలువలోనే నిల్చుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా రైతులు చేతుల మీదుగా గేట్లు కొంత





ఓపెన్ చెయ్ చేయగా కాల్వ కింది భాగంలో నీటిని తాకే విధంగా సీఎం చంద్రబాబు నిల్చును న్నారు. వచ్చిన నీటిలో పూలమాలలు అమ్మవారికి పసుపు కుంకాలు తోపాటు సారిని సమర్పించి గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి నమస్కరిం చారు. గోదావరి జలాలను తన చుట్టూ ఉన్న వారిపై చల్లారు. సీఎం చంద్రబాబు, మంత్రులు అనిత, నిమ్మల రామానాయుడు, సీఎం రమేష్ ,కొల్లు రవీంద్ర, నారాయణ, అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, ఎంపీలు విజయ్, తో పాటు జిల్లా ఎమ్మెల్యేలపై పవిత్ర గోదావరి జలాలను శిరస్సుపై చల్లుకుని అందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు చల్లి ఆశీర్వదించారు.

పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువకు ఇరువైపులా నిలిచి గోదావరి జలాలకు పుష్పాలతో స్వాగతం పలికిన విధానం ముఖ్య మంత్రి చూసి సంతోషం వ్యక్తం చేశారు. గోదావరి జలాలాలను చూసి పులకరించిన ఉత్తరాంధ్ర వాసులు, గోదారమ్మ ప్రవాహానికి అడుగడుగునా పుష్పాంజలి ఘటిస్తూ హారతులు ఇచ్చిన మహిళలు. పోలవరం ఎడమ కాలువ నుంచి అరుణ వర్ణంలో ప్రవహిస్తున్న గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకువచ్చి నందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన రైతు ఆయనను సత్కరించారు. అనంతరం పూర్తిస్థాయిలో ఎడమ కాలువలో నీరు విడిచిపెట్టి ప్రక్రియలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక రైతు చేయి పట్టుకొని బటన్ నొక్కి కిందికి నీరు విడిచిపెట్టారు. ఆయనతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు నడిచారు.

## ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజుకు జాతీయ ఐఈటీఈ
# జీవిత సాఫల్య పురస్కారం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**



ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విద్య, పరిశోధన రంగాల్లో విశేష సేవలంది ంచిన ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజుకు ప్రతిష్ఠాత్మక నేషనల్ ఐఈటీఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. దేశంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రంగంలో అత్యున్నత పురస్కారాల్లో ఒకటిగా భావించే ఈ అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. విద్య, పరిశోధన రంగాల్లో ఆయన చేసిన విశేష కృషి, సేవలను గుర్తించి ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్స్ (ఐఈటీఈ) ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ అవార్డును ఈ నెల 25న కోల్‌కతాలో నిర్వహించనున్న మెగా కార్యక్రమంలో ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజుకు ప్రదానం చేయనున్నారు. ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల విద్యావేత్తలు, పరిశోధకులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రంగానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

## నగరంలో ఘనంగా
# వైఎస్సార్ వర్ధంతి వేడుకలు
### మద్దిలపాలెం, జగదాంబ, పార్క్ హోటల్ వద్ద నివాళులు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా విశాఖ నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. మద్దిలపాలెం, జగదాంబ జంక్షన్, బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్ సమీపంలో వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా సంస్కృతి విభాగం అధ్యక్షులు మారుతి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్డులోని జిల్లా పార్టీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వేంపాడ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్క్ హోటల్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ప్రత్యేక నివాళి కార్యక్రమం జరిగింది. 29వ వార్డు అధ్యక్షులు పీతల వాసు ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్‌లో పేదలకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు తదితరులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి గోదావరి జలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం: కేకే రాజు**
ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు కేకే రాజు మాట్లాడుతూ వైఎస్సార్ పేదల పెన్నిధిగా, రైతు బాంధవుడిగా, విద్యా ప్రదాతగా ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో (తరువాయి 8వ పేజీలో)



## సెప్టెంబర్ 4న మెగా రక్తదాన శిబిరం

(7వ పేజీ తరువాయి)

చెట్టుపల్లి, ధర్మసాగరం, ఓ.ఎల్.పురం గ్రామాల ప్రజలు హాజరుకావాలని సూచించారు. అలాగే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసే శిబిరానికి గొలుగొండ మండలం, నాతవరం మండలం, నర్సీపట్నం పట్టణం సహా నర్సీపట్నం మండలంలోని మిగిలిన గ్రామాల ప్రజలు విచ్చేసి రక్తదానం చేయాలని కోరారు. రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితుల్లో ప్రాణదాతలుగా నిలవడం ఎంతో పుణ్యకరమైన కార్యమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.. డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ తదితర కాలేజీల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సేవా సంఘాలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వీఎంఆర్‌డీఏ ఖాళీ దుకాణాలు కేటాయింపునకు దరఖాస్తులు

(7వ పేజీ తరువాయి)

వివరములైన విస్తీర్ణము, అద్దె, నిర్ణయించిన ధర తదితర వివరాలు వీఎంఆర్‌డీఏ వెబ్‌సైట్ www.vmrda.gov.in నందు పొందుపరచటం జరిగింది. ఈ షాపులు, వాణిజ్య సముదాయములు యదాతథంగా 3 ఏళ్ల కాల పరిమితి కొరకు నెలవారి/సంవత్సరము అద్దె ప్రాతిపదికపై బహిరంగ వేలం వేయటం జరుగుతోంది. ఆశక్తిగల వారు, దరఖాస్తులను వీఎంఆర్‌డీఏ వెబ్ సైట్ నందు గాని. వీఎంఆర్‌డీఏ కార్యాలయము (8వ అంతస్తు) రెవిన్యూ విభాగం నుంచి గానీ పొందవచ్చును. అదేవిధంగా ధరఖాస్తుతో పాటుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (ఉడా బ్రాంచ్) సిరిపురంలో ధరఖాస్తు రుసుము ఒక్కంటికి రూ. 2,000 చలానా రూపములో చెల్లించి, ధరావత్తు సొమ్ము (ఇఎండి) ఒక్కింటికి రూ.1,00,000 "ది మెట్రోపాలిటన్ కమీషనర్, వీఎంఆర్‌డీఏ, విశాఖపట్నం" వారి పేరున డి.డి. తీసుకొని, పూరించిన ధరఖాస్తు, చలానా, డి.డి. లు మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కార్యాలయంలో (8వ అంతస్తు) నందు 02-09- 2026 నుండి 15-09-2026 సాయంత్రము 5:00 గంటలలోపు అందజేయవలెను. ఎస్సీ/ ఎస్టీ/ పిహెచ్ క్యాటగిరి వారు అయినట్లయితే వారి కులము మరియు సంబంధిత ధృవపత్రమును తప్పనిసరిగా జతపరచవలెను. బహిరంగ వేలము 17-09-2026 ఉదయం 11 గంటలకు సిరిపురం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ థియేటర్ ఆవరణలో నిర్వహించటం జరుగుతోందని వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## రిసార్ట్ యజమానులకు సీఐ ఎర్రం నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్

### పేకాట, డ్రగ్స్, వ్యభిచారానికి తావిస్తే కఠిన చర్యలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే రిసార్టులపై కేసులు తప్పవు



ఆనందపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసార్టుల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న పలు అవాంఛనీయ సంఘటనల నేపథ్యంలో రిసార్ట్ యజమానులకు సీఐ ఎర్రం నాయుడు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో రిసార్ట్ యజమానులతో సమావేశం నిర్వహించి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. రిసార్టులను పేకాట, వ్యభిచారం, డ్రగ్స్ వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వేదికలుగా మార్చితే సహించేది లేదని హెచ్చరించారు. ఎటువంటి అనుమతులు లేకుండా పార్టీలు నిర్వహించరాదని, రిసార్టుకు వచ్చే ప్రతి వ్యక్తి పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులను సేకరించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి రిసార్టులో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి 24 గంటలు పనిచేసేలా చూడాలని, కనీసం 30 రోజుల ఫుటేజీ నిల్వ ఉండాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదని, రాత్రి 10 గంటల తర్వాత కార్యకలాపాలను నిలిపివేయాలని స్పష్టం చేశారు. మద్యం వినియోగం, అక్రమ సరఫరాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. పోలీసు, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే రిసార్ట్ల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని సీఐ ఎర్రం నాయుడు తీవ్రంగా హెచ్చరించారు.

## మనిషి అనేవారు మరిచిపోలేని రోజు

(7వ పేజీ తరువాయి)

విషయంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని తన కృషిని తన పట్టుదలకు ధన్యవాదాలు అని అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతాన్ని మరింతగా ప్రతి ఒక్కరం సహకరించాలని పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ శతాబ్దాల కల నెరవేరిందని అన్నారు. పోలవరం కాలువ నిర్మాణం కోసం ఆనాడు తండ్రి చలపతిరావు పాదయాత్ర చేసిన సంఘటనలు ఉన్నాయని 1952లో మానిఫెస్టోలో చేసినప్పటికీ ఆనాడు చార్జింగ్ కాలేదని ప్రధాని మోదీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎడమ కుడి కాలువలకు నీరు ఇచ్చే కార్యక్రమం 2029 పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. దాని ద్వారా 14 లక్షలు ఎకరాలకు సాగు త్రాగునీరు అందుతుందని పరిశ్రమలకు ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సభలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 2026 లో పూర్తి చేస్తామని చెప్పామని ఆ విధంగా పోలవరం ఎడమ కాలువకు నీరు అందించే కార్యక్రమం గోదావరి ద్వారా సాధ్యమైందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలలో తట్టు మట్టి పని చేయలేదని రూపాయి ఖర్చు చేయలేదని కానీ వాళ్ళ మాటలకు అర్థం లేదని అన్నారు. రైతులు కోసం పట్టించుకోలేని గొడ్డలి పార్టీకి ఉత్తరాంధ్ర నుంచి తరిమికొట్టాలని అభివృద్ధి కోసం బాటలు వేస్తున్న చంద్రబాబుకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఈ కార్యక్రమం చూసి కడుపులో మంట ప్రారంభం అవుతుందని ఆ మంటను తట్టుకోలేక ఏదో మాట్లాడుతాడని ఆ మాటలు ఎవరు నమ్మవలసిన అవసరం లేదని అన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కొ కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు గోదావరి ద్వారా పోలవరం ఎడమ కాలువ కు నీటిని విడుదల చేసే కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కలిసి రావడం ఇది ఉత్తరాంధ్రకు కానుకనని అన్నారు. జీవితంలో పోలవరం చూడగలుగుతామా అంతవరకు బ్రతికి ఉంటామా అనే సందేహం ఉండేదని కానీ అది చూసేటట్లు అపర భగీరథుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్య దీక్షతో చేపట్టారని అన్నారు. ఆయన రుణం ఈ ప్రాంత ప్రజలు తీర్చుకోలేనిదని అన్నారు. 1980లో అంజయ్య శంకుస్థాపన చేస్తే 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కార్యరూపం చేస్తే ఈనాడు అపర భగీరథురిగా చంద్రబాబు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎడమ కాలువకు నీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఇటువంటి కార్యక్రమం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పాదాభివందనాలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలవరం ఒక జీవనాడి అటువంటిది కృషి పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనాడు ఉత్తరాంధ్రకు వెన్నుముకగా ఉన్న పాయకరావుపేట నియోజకవర్గం నుంచి నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని చేపట్టినందుకు ప్రాంత ప్రజలు రుణపడి ఉంటామని అన్నారు. మాట ఇచ్చారు కట్టుబడి పని చేశారని ఒక్క ఓటుతోనే ఇంతటి అభివృద్ధి తీసుకురావడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వీరితోపాటు శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి తదితరులు మాట్లాడారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి కృషి చేసిన అధికారులను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుల సారధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్రువపత్రం అందజేసి సీల్డ్ తో సత్కరించారు..

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు పాదాభివందనాలు చేసిన ఎంపీ విజయ్...!

పాయకరావుపేట ప్రాంతంలో గోదావరి ద్వారా పోలవరం ఎడమ కాలువకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా జరిగిన సభ అనంతరం రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఘనంగా సత్కరించి నాగలిని అందజేసి కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనకాపల్లి శాసనసభ్యులు మాజీమంత్రి కొణతాల రామకృష్ణ ముఖ్యమంత్రిని సత్కరించారు. ఆయనతోపాటు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యమంత్రి చంద్రబాబు కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## వైఎస్సార్ వర్ధంతి రోజే పోలవరం ఎడమ కాలువలోకి నీళ్లు

### పురుషోత్తపట్నం నుంచి నీళ్లు తెచ్చి పోలవరం జలాలుగా బిల్డప్: గుడివాడ అమర్నాథ్

### ఉత్తరాంధ్రను మరోసారి మోసం చేసిన చంద్రబాబు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: పురుషోత్తపట్నం లిఫ్ట్ నుంచి నీటిని పోలవరం ఎడమ కాలువలోకి ఎత్తిపోసి, పోలవరం ప్రాజెక్టు నుంచి ఉత్తరాంధ్రకు నీళు తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. ఇది ఉత్తరాంధ్ర ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నమని ఆరోపించారు. వైఎస్సార్ వర్ధంతి రోజునే ఆయన నిర్మించిన పోలవరం ఎడమ కాలువలోకి నీరు రావడం 'దేవుడి స్క్రిప్ట్' అని వ్యాఖ్యానించారు. విశాఖలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గుడివాడ అమర్నాథ్ మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో చంద్రబాబు పర్యటన డ్రామాలా సాగిందని విమర్శించారు. పురుషోత్తపట్నం నుంచి లిఫ్ట్ ద్వారా నీటిని తీసుకొచ్చి పోలవరం జలాలుగా ప్రచారం చేసుకోవడం సీనియర్ ముఖ్యమంత్రి అని చెప్పుకునే చంద్రబాబుకు తగదన్నారు.

పోలవరం ప్రాజెక్టుపై చంద్రబాబుకు ఏనాడూ చిత్తశుద్ధి లేదని గుడివాడ ఆరోపించారు.



ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు తగ్గించేందుకు ప్రభుత్వం అంగీకరించడంతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకుంటున్నారని, నిజంగా పోలవరం నుంచి నీరు వచ్చి ఉంటే తామంతా సంతోషించేవారమని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 1982-83లో అప్పటి ముఖ్యమంత్రి అంజయ్య పునాదులు వేశారని గుడివాడ తెలిపారు. 2004లో వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు తీసుకురావడంతో పాటు కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టి, ఎడమ ప్రధాన కాలువ నిర్మాణాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేశారని చెప్పారు. రైతులు, వ్యవసాయం పట్ల వైఎస్సార్‌కు ఉన్న చిత్తశుద్ధి వల్లే పోలవరం పనులు వేగం పుంజుకున్నాయని అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం చేపడుతున్నట్లు చెప్పుకుంటున్న పలు ప్రాజెక్టులకు గతంలోనే వైఎస్సార్ హయాంలో పునాదులు పడ్డాయని పేర్కొన్నారు. "పోలవరం నుంచి ఒక్క ఎకరానికైనా నీరు అందిస్తే వైఎస్సార్‌సీపీ తరఫున మేం సంతోషిస్తాం. ప్రస్తుతం విడుదల చేసిన నీరు పోలవరం నుంచి వచ్చిందా? లేక పురుషోత్తపట్నం నుంచి ఎత్తిపోశారా? చంద్రబాబు సమాధానం చెప్పాలి" అని గుడివాడ డిమాండ్ చేశారు. వైఎస్సార్ వర్ధంతి రోజున ఆయన హయాంలో నిర్మించిన పోలవరం ఎడమ కాలువలోకి నీరు రావడం యాదృచ్ఛికమే అయినా, వైఎస్సార్ రైతాంగం కోసం చేసిన కృషిని మాత్రం ఎవరూ చెరిపివేయలేరన్నారు. ఇప్పటికైనా ఉత్తరాంధ్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై చంద్రబాబు దృష్టి పెట్టాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్సార్‌సీపీని విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజుకు జాతీయ ఐఈటీఈ జీవిత సాఫల్య పురస్కారం

(7వ పేజీ తరువాయి)

(ఐఈటీఈ) ఈ పురస్కా రాన్ని ప్రకటించింది. ఈ అవార్డును ఈ నెల 25న కోల్‌కతాలో నిర్వహిం చనున్న మెగా కార్యక్రమంలో ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజుకు ప్రదానం చేయనున్నారు. ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల విద్యావేత్తలు, పరిశోధకులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రంగానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

## ఆరిలోవలో ఘనంగా వైఎస్‌అర్ 17వ వర్ధంతి



ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవాత: మరుపురాని మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆరిలోవలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ పాల్గొని వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మేయర్ మాట్లాడుతూ.. మహానేత వై యస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి గొప్ప కార్యక్రమాలు ప్రపంచానికే దిక్సూచిగా నిలిచినటువంటి కార్యక్రమాలని, అలాంటి మహానేత మన మధ్య నుంచి దూరమై 17 సంవత్సరాలైనా సరే ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా లీడర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్ది శ్రీ ధర్మశాస్తా సేవా పీఠంలో ఘనంగా ప్రారంభమైన అయ్యప్ప మండల దీక్షలు



పద్మనాభం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : మండలంలో మద్దిగ్రామంలో పల్లెగెడ్డ వద్ద ఉన్న శ్రీదర్మశాస్తా అయ్యప్ప సేవా పీఠంలో బుధవారం అయ్యప్ప మండల మాల ధారణ దీక్షలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురుస్వామి, వేదపండితులు సామవేదం బదిరకావాసు పలువురు అయ్యప్ప భక్తులకు మాలధారణ చేసారు. ఈ సందర్భంగా బదిరకావాసు మాట్లాడుతూ అయ్యప్పస్వామి కఠినమైన నియమాలు తప్పకుండా పాటించినపుడే స్వామి యొక్క కృప కలుగుతుందని ఆయన భక్తులకు సూచించారు. అనంతరం స్వామికి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, సాగరదుర్గ ఆలయ ధర్మకర్త బుగత సత్యనారాయణ,నాయకులు కంటుబోతు నారాయణరావు పాల్గొన్నారు.

## నేటి అర్ధరాత్రి నుంచే ఆర్మీ నియామక ర్యాలీ

### పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం

### 20వ తేదీ వరకు నిర్వహణ.. హాజరు కానున్న 10,350 మంది అభ్యర్థులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త : అగ్నివీర్ పథకం కింద విశాఖపట్నంలో నిర్వహించనున్న ఆర్మీ నియామక ర్యాలీ నేటి అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 2 అర్ధరాత్రి నుంచి 20వ తేదీ వరకు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ర్యాలీ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి సుమారు 10,350 మంది అభ్యర్థులు ర్యాలీకి హాజరు కానున్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, లైటింగ్, మరుగుదొడ్లు, బారికేడింగ్ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు.ర్యాలీలో భాగంగా ఆర్.కె. బీచ్ రోడ్డులోని ఎన్‌టీఆర్ సర్కిల్ నుంచి 1.6 కిలోమీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను సిద్ధం చేశారు. అభ్యర్థుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ర్యాలీ ప్రాంగణం, రన్నింగ్ సైట్ వద్ద వైద్య బృందాలు, అంబులెన్సులను అందుబాటులో ఉంచారు. అగ్నిప్రమాద నివారణకు ఫైర్ టెండర్, విద్యుత్ అంతరాయాలు లేకుండా జనరేటర్లను సిద్ధంగా ఉంచారు.జిల్లా యంత్రాంగం, ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, పోలీస్, జీవీఎంసీ, రెవెన్యూ, విద్యుత్, వైద్యారోగ్య శాఖల అధికారులు సమన్వయంతో ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీ, సమయానికి ర్యాలీ ప్రాంగణానికి చేరుకుని, సంబంధిత అర్హత పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికెట్లు, అవసరమైన ఇతర డాక్యుమెంట్లతో హాజరుకా వాలని అధికారులు సూచించారు. ర్యాలీ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

### రాత్రి 11 నుంచి వాహనాల రాకపోకలకు ఆంక్షలు

ఆర్మీ నియామక ర్యాలీ దృష్ట్యా సెప్టెంబర్ 2 నుంచి 20వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి 11 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు పార్క్ హోటల్ జంక్షన్ నుంచి ఎన్‌టీఆర్ సర్కిల్ వరకు ఇరువైపులా ఎటువంటి వాహనాలను అనుమతించరు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను గమనించి, ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని జిల్లా యంత్రాంగం సూచించింది. ఆర్మీ నియామక ర్యాలీ సజావుగా నిర్వహించేందుకు వాహనదారులు, ప్రజలు సహకరించాలని కోరింది.

## 94, 95 వార్డుల్లో నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త : వేపగుంట-పినగాడి రోడ్డు విస్తరణలో భాగంగా నూతన పైపులైన్‌కు అనుసంధాన పనులు చేపడుతున్నందున సెప్టెంబర్ 3న పెందుర్తి జోన్‌లోని 94, 95 వార్డుల్లో పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోనుంది. సేనాతివానిపాలెం, వేపగుంట పాత ఊరు, వరలక్ష్మి నగర్, సంతోష్ నగర్, ఉగాది లక్ష్మి నగర్, శేషాద్రి నగర్, ఎంఈఎస్ లేఅవుట్, చీమలపల్లి తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని జీవీఎంసీ మంచినీటి విభాగం పర్యవేక్షక ఇంజనీర్ పల్లం రాజు తెలిపారు.

## ఉత్తరాంధ్రకు గోదావరి జలహారతి

(7వ పేజీ తరువాయి)

గెలిపించారు నది పైనుంచి నదులు పెట్టాము పోలవరం విషయంలో తాళ్లపాలెం, కుమ్మరిలోవ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విషయంపై దృష్టి పెట్టడం సకాలంలో కట్టకపోతే కాంట్రాక్టర్లు జైల్లో పెడతామని హెచ్చరించడం కూడా జరిగిందని చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పారు. కృష్ణమ్మ, గోదావరి అమ్మ లకు మంచి జరగాలని 4192 కోట్లు ఖర్చు చేశామని ,2280 కోట్లు ఖర్చు చేయనున్నమని, మరో ఎనిమిది వందల కోట్లు ఖర్చు చేసి 5000 కోట్లతో పోలవరం పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామని ఈరోజు ఇది ఒక మంచి పండుగని అన్నారు. తెలుగు తల్లి రుణం తీర్చుకుంటాం గలగల గోదావరి పాటను దృష్టిలో పెట్టుకొని ముందడుగు వేస్తున్నామని అన్నారు. జల విజయం.. ప్రజల విజయం.. హామీ ఇచ్చాను చేసి చూపానని, నీటి విలువ తెలుసు సాగు నీరు ఉంటే ఎంత అభివృద్ధి మన కళ్ల ముందు చూడవచ్చు ఒక్కసారి ఆలోచించాలని, ఆ ఆలోచనతోనే గోదావరి నుంచి పోలవరానికి నీరు తీసుకురావడం జరుగుతుందని , ఇది చరిత్రలో నిలిచిపోయిన రోజు అని అన్నారు. నిర్వాసితులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేని గొడ్డలి పార్టీ పేటీఎం బ్యాచ్ ద్వారా అంతా మేమే చేశామనే ప్రగల్బాలు పలకడానికి సిద్ధంగా ఉంటారని, వారికి సిగ్గులేదని అన్నారు. రైతులు అందరి త్యాగం తో పాటు అధికారులు కృషి నిర్వాసితులు త్యాగం ఉన్నదని అన్నారు. ఈ గోదావరి జలాలు పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర నదులు అన్నిటికీ అనుసంధానం చేస్తామని అందులో భాగంగా12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 3200 కోట్లు ఖర్చు చేయనున్నామని 2028 నాటికి ఈ 12 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని చంద్రబాబు నాయుడు సభలో చెప్పారు. ఒకసారి రాష్ట్ర ప్రజలకు మాటిచ్చాను అంటే ఆరు నూరైనా ఆ మాట నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని, టిసిఎస్ కంపెనీ తో పాటు అనేకమైన కంపెనీలు వస్తున్నాయని ,దేశంలోనే అత్యధికంగా విశాఖపట్నం అతివేగంగా అభివృద్ధి చెందుతుందని ,మూలపేట పోర్టు నిర్మాణం చేయనున్నామని అన్నారు. అల్లూరి సీతారామరాజు ఎయిర్పోర్టు భోగాపురంలో తీసుకురావడం జరిగిందని, వెలుగొండ ప్రాజెక్టుతోపాటు గోదావరి ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు నీళ్లు ఇచ్చే ప్రక్రియ గొప్ప విశేషమని అన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పాము చేసామని, విమర్శించే వారికి గట్టిగా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేసేందుకు సేవకులుగా పనిచేస్తామని, అదే మా అందరి లక్ష్యమని, అహంకారం లేదని అంకితభావంతో పని చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. చంద్రబాబు నాయుడు అనే నేను 35 వేల రూపాయలతో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, ఇప్పటికే 10 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ,మరో 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని, అందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకరిస్తూ వస్తున్నారని, వారికి ధన్యవాదాలు అని అన్నారు. దేశం లో నెంబర్ వన్ గా ఉంచేందుకు కలిసి నడుద్దాం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం విశాఖపట్నం ఏఐ పట్టణంగా ,గూగుల్ తయారవుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ,జీవితం అంటూ గుర్తు చేసుకుంటే కూటమి ప్రభుత్వం అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని ప్రజలకు చెప్పారు. పాయకరావుపేట ప్రాంతం నుంచి అనకాపల్లి వరకు గోదారమ్మ పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు వచ్చిందని ప్రతి ఒక్కరు నమస్కరించాలి, స్వాగతాలు పలకాలని పిలుపునిచ్చారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో పోలవరం ఎడమ కాలువకు నీరు తీసుకొచ్చామని, సింహాద్రి అప్పన్న చెంతకు తీసుకువెళ్లను ఉన్నామని ,అక్కడి నుంచి వంశధార, లను అనుసంధానం చేస్తూ అరసవిల్లి సూర్యనారాయణ మూర్తి వరకు తీసుకుపోనున్నామని ,ఆ విధంగా తీసుకువెళ్లి తెలుగు తల్లి రుణం తీర్చుకుంటామని ,అందుకోసం అటు ప్రధాన మోడీ ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నామని , విశాఖ రైల్వే జోన్ తీసుకొచ్చామని, దీనంతటికీ ప్రధాన కారణం భారత ప్రధాని మోదీ సహకారం అని చెబుతూ ఫార్మా కంపెనీలను తీసుకొస్తున్నామని గుర్తు చేశారు.

### సభలో హోరెత్తిన ఎత్తున నినాదాలు

పోలవరం ఎడమ కాలువకి జలహారతి కార్యక్రమంలో భాగంగా జలహారతి ఇచ్చేందుకు పాయకరావుపేట ప్రాంతానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి ఎల్ పురం వద్ద జరిగిన సభలో భారత్ మాతాకీ జై.. తెలుగు తల్లికి జై.. అంటూ ఇచ్చిన నినాదాలు సభ మొత్తం మారుమ్రోగింది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ముఖ్యమంత్రి "చంద్రబాబు"... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ సందర్భంగా పాయకరావు పేటలో జరిగిన పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమం అనంతరం జరిగిన సభలో శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంలో సభలో పెద్ద ఎత్తున నినాదాలు వినిపించాయి.

## నగరంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

(7వ పేజీ తరువాయి)

నిలిచిపోయారని అన్నారు. ఆయన మరణించి 17 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెల్లో స్థానం చెక్కుచెదరలేదని పేర్కొన్నారు.

వైఎస్సార్ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత చర్యలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి జలయజ్ఞం ద్వారా పునాది వేశారని అన్నారు. పోలవరం సహా ఉత్తరాంధ్రకు సాగునీరు అందించే పలు ప్రాజెక్టులకు వైఎస్సార్ హయాంలోనే పునాదులు పడ్డాయని కేకే రాజు పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ ఆశయాల సాధనకు పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్, దేవన్‌రెడ్డి, మొల్లి అప్పారావు, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీలు కుంభ రవిబాబు, వరుదు కళ్యాణ్, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, తిప్పల నాగిరెడ్డి, కోటగళ్లి భాగ్యలక్ష్మి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవిరెడ్డి, పార్టీ నాయకులు కోలా గురువులు, జహీర్ అహ్మద్, మహిళా అధ్యక్షురాలు పెడాడ రమణికుమారి, మాజీ మేయర్ గొల్లగాని హరి వెంకటకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో ఉత్తరాంధ్రకు జలకళ

(7వ పేజీ తరువాయి)

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రలోని ఎత్తైన, వెనుకబడిన ప్రాంతాలకు తరలించడం ద్వారా సాగునీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు, దాదాపు 30 లక్షల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని అనేక ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చనుందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఆలోచన తొలిసారిగా జూలై 1941 సంవత్సరంలో అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో ఇరిగేషన్ విభాగం చీఫ్ ఇంజనీర్ దివాన్ బహదూర్ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ పోలవరం ప్రాంతంలో సర్వే నిర్వహించి రిజర్వాయర్ నిర్మాణానికి ప్రతిపాదన రూపొందించారు అని గుర్తు చేశారు.1980 లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య శంకుస్థాపన చేసారన్నారు. గోదావరి-కృష్ణ నదుల అనుసంధానం లో భాగంగా పోలవరం-కృష్ణ (విజయవాడ) నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ సాధ్యాసాధ్యాల నివేదికను సిద్ధం చేసినట్లు తెలిపారు. 2004లో ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం భూమి పూజ నిర్వహించిందని తెలియజేశారు. ప్రాజెక్టు వ్యయం రూ.10,151.04 కోట్ల అంచనా 25 ఫిబ్రవరి 2009లో డీపీఆర్‌కు అప్పటి ప్రణాళిక సంఘం పెట్టుబడి అనుమతిని మంజూరు చేయగా, 2010-11 ధరల ప్రకారం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.16,010.45 కోట్లకు సవరిస్తూ 4 జనవరి 2011న కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ సలహా కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 90 ప్రకారం పోలవరం సాగునీటి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా 1 మార్చి 2014 న ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మాణం, అవసరమైన అనుమతులు, పునరావాసం తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించేలా చట్టపరమైన వ్యవస్థ ఏర్పాటు తో పాటు 28 మే 2014 న కేంద్ర ప్రభుత్వం " పోలవరం ప్రాజెక్టు అథారిటీ ( పీపీఏ)" ఏర్పాటు చేసారన్నారు. కేంద్ర మంత్రివర్గం పోలవరం ప్రాజెక్ట్ కు సవరించిన వ్యయాన్ని రూ.30,436.95 కోట్లుగా 28 ఆగస్టు 2024 న ఆమోదించి, రూ.5052.71 కోట్లను అడ్వాన్సుగా కేంద్రం విడుదల చేసిందన్నారు. ఏప్రిల్ 1,2014 నుండి 31 అక్టోబర్ 2025 వరకు పోలవరం సాగునీటి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.20,658.67 కోట్లను విడుదల చేసినట్లు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ వెల్లడించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కలిసి ప్రాజెక్టు ను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.ప్రాజెక్టు ద్వారా సుమారు 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు, గోదావరి-కృష్ణా డెల్టాల్లో 23.5 లక్షల ఎకరాల స్థిరీకరణ,80 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా బేసిన్ కు తరలింపు, విశాఖపట్నం తో పాటు సుమారు 28.5 లక్షల మందికి తాగునీరు,960 మెగావాట్ల జలవిద్యుత్ వంటి ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్నాయన్నారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర మెట్ట ప్రాంతాలకు చేరితే వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు. సాగునీరు అందుబాటులోకి రావడంతో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలోని అనేక ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సమస్యకు సుజల స్రవంతి ప్రాజెక్టు పరిష్కారం చూపనుందని ఆయన తెలిపారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వేగవంతం చేసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చర్యలను వెన్నా శ్రీరామమూర్తి అభినందించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.

గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడం ఈ ప్రాంత అభివృద్ధి చరిత్రలో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. "ప్రతి రైతు పొలానికి సాగునీరు.. ప్రతి ఇంటికీ తాగునీరు" అనే లక్ష్యంతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




## రాజ్మా సాగు విస్తీర్ణం పెంచాలి



హుకుంపేట, సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):

మండలంలోని బాకూరు సచివాలయంలో సబ్సిడీ రాజ్మా విత్తనాలను హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు బుధవారం రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్మాకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని,గిట్టుబాటు ధర కూడా లభిస్తుందని, రాజ్ మా చిక్కుడ్లు స్వంతంగా వినియోగించు కుంటే ఆరోగ్యం పరంగా బహుళ ప్రయోజన కరంగా ఉంటుందని అన్నారు.రోజు రోజుకు రాజ్మా సాగు తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు, సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉన్నాన్నారు.రైతులు సబ్సిడీ రాజ్మా విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జర్రా కొండ మాజీ సూపర్ వైస్ సర్పంచ్ సీదరి లక్ష్మణ రావు,అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మి, నేచురల్ ఫార్మింగ్ అసిస్టెంట్ పాంగి మత్స్య రాజు, గన్నేరు పుట్టు పీసా సెక్రటరీ దూసురు కర్రన్న, రైతులు పాలి బాబ్జి,దూసురు నాగేశ్వరరావు, గెమ్మెలి అప్పన్న,పెద్ద సంఖ్యలో యువ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మొత్తి కుటుంబానికి ఆశ కార్యకర్తలు 5 వేలు ఆర్థిక సహాయం

ముంచంగిపుట్టు, సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):



మండలంలోని బరడ పంచాయతీ వుర్చేలి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త పొదువ మొత్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. బుధవారం లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ఆశ కార్యకర్తల యూనియన్ నాయకులు కిముడు శాంతమ్మ, సీసా జయసుధ, మహేశ్వరి వుర్చేలి గ్రామంలో చేరుకొని కుటుంబాన్ని పరామర్శించారు. మృతిచెందిన ఆశ కార్యకర్త పొదువ మొత్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్యంతో ఆమె మృతి చెందిందని, ప్రభుత్వం స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆశ కార్యకర్తగా విధులు నిర్వహిస్తూ, వచ్చే చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని ఆమె పోషిస్తుండేదని, ఆమె హఠాన్మరణంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందన్నారు. ఆమె మరణం కుటుంబానికి తీరని లోటని, ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ ఏదైనా ఆమె కుటుంబ సభ్యులకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లబ్బూరు పీహెచ్ పరిధిలోగల ఆశ కార్యకర్తలు చెరోకొంత వేసుకుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం హర్షించదగినది. ఆశ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ప్రసన్న, మోహన్ పాల్గొన్నారు.

## 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి



హుకుంపేట,సెప్టెంబరు 2,(ప్రభాతవార్త):

1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులు చేపట్టిన అక్రమ నిర్మాణదారులపై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలని, గిరిజనేతరులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూము లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ఆక్రమిత భూములు వెనక్కి తీసుకోవాలని. డిమాండ్ చేస్తూ ఆదివాసి ప్రజా ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రంలో నాలుగురోడ్ల కూడలినుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ కి మెమోరాండం అందజేసినట్లు. ఐక్య వేదిక నాయకులు టి క్రిష్ణరావు పి రంజిత్ కుమార్ డి కృష్ణమూర్తి పి రామారావు, జి భూషణ్ సూరిబాబు నిఖిల్, కె.అరుణ,ఆశ, వాసు రాజారావు తెలియజేశారు. చితలవిడి దిగుడుపుట్టు, పనసబంద, ఒలుబెడ్డ, తదితర గ్రామాలకు చెందిన పీసా కమిటీ సభ్యులు గిరిజనులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి : ఎంపీపీ

డుంబ్రిగుడ, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):



మండల అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యపడిందని ఎంపీపీ ఈశ్వరి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించడం అభినందనీయమన్నారు. అయిదేళ్ల పదవి కాలంలో ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడం అదృష్టంగా భావి స్తున్నామని చెప్పారు. గిరిజన ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తు సేవలు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రాదేశిక సభ్యుల పదవీ కాలం ఈనెల 28న ముగుస్తుండటంతో ఎంపీడీఓ సీతయ్య సమక్షంలో జ్ఞాపికలను అందజేస్తూ అధికారులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ ఆధ్వర్యాన ప్రేమపూర్వకంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, తహసీల్దార్ శంకరరావు, ఉప ఎంపీపీలు అనందరావు, లలిత, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజ్మాతో ఆదాయాన్ని పెంపొందించుకోండి : ఎమ్మెల్యే

డుంబ్రిగుడ, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):



రాజ్మా విత్తనాలతో ఆదాయాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం చెప్పారు.మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన రాజ్మా విత్తనాల కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే గిరిజన రైతులకు విత్తనా లను పంపిణీ చేశారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితి అనుకూలంగా లేనప్పటికీ, నీటి వనరులను ఉపయోగిం చుకుని పంట సాగు చేయా లన్నారు. మండల వ్యాప్తంగా 203 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలను వ్యవసాయ శాఖ పంపిణీ చేస్తోందన్నారు. 90 శాతం రాయితీతో విత్తనాలను పొంది ఆదాయాన్ని గిరిజన రైతులు పెంపొందించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గీత, వ్యవసాయ శాఖ అధికారి వాసుదేవరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాల సాధకుకు పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి,మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, వైస్ ఎంపీపీ లోత వేమయ్య, కొర్ర రాంబాబు, అరికట్ల ఆంజనేయులు (అంజి),ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### డుంబ్రిగుడలో..

డుంబ్రిగుడ, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని వైఎస్ రాజశేఖర్రెడ్డి 17వ వర్ధంతిని మండల వైకాపా అధ్యక్షుడు పాంగి పరశురామ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత మహానేత, అపర భగీరథుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉముఖ్యమంత్రి, 108 సృష్టికర్త, ఇందిరమ్మ గృహాల ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బాకా ఈశ్వరి, జడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీలు శెట్టి.ఆనంద్, లలిత, గుంటసీమ, తూటంగి ఎంపీటీసీలు కూడా పాపారావు, బి రామారావు, మండల కార్యదర్శి మఠం శంకర్రావు, మజీ జడ్పీటీసీ శ్రీరాములు, నాయకులు చిరంజీవి విజయదశమి భాక సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ

డుంబ్రిగుడ, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):

కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి కుమార్ రత్న, నేత్ర వైద్యాధికారి వీవీకే అప్పారావు ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణించిన 6 గంటలలోపు కంటిలో నల్లపొరలను సేకరించి కార్నియా అంధత్వంతో బాధపడు తున్న మరో ఇద్దరు అందులకు అమర్చడం ద్వారా కంటి చూపు కలుగుతుందన్నారు. కళ్లద్దాలు ధరించేవారు, చక్కెర, రక్తపోటు, ఆస్తమా, క్షయ, గుండె జబ్బులు ఉన్నవారు కూడా నేత్రదానం చేయవచ్చు అన్నారు. ర్యాలీలో విద్యార్థులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైయస్ఆర్

### ఘనంగా నివాళులర్పించిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు, సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):



మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో బుధవారం వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన ఆశయాలను సాధించాలని నినదించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ మహానేత పేదల పెన్నిదన్నారు. రైతులకు ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. ఈరోజు ప్రతి పేదవాడు ఆరోగ్యం భద్రంగా ఉందంటే ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ కారణం అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, వైఎస్ఆర్సిపి జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, ప్రధాన కార్యదర్శి గొల్లోరి సన్యాసిరావు, రాంప్రసాద్ , సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కిముడు గాసి, గంపరాయి రామ్మూర్తి, ఎండి సులేమాన్, ఎంపిటిసి కూడా నబ్బు, మజ్జి సుబ్బలక్ష్మి, సీనియర్ నాయకులు జయదేవ్, గల్లెల అర్జున్, మాజీ సర్పంచులు రమేష్, నర్సింగరావు బాలరాజు, నైకం సురేష్ , సీనియర్ నాయకులు నాని బాబు, సుభాష్ , మాజీ సర్పంచ్లు , ఎంపీటీసీలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ముంచంగిపుట్టు ,సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):

మండల పరిధిలో గల పనసపుట్టు పంచాయతీ కొర్రాయిపుట్ ఎంపిపి పాఠశాలలో చదువుచున్న 24 మంది విద్యార్థులకు పెన్సిల్స్ బాక్స్ పెన్నులు స్టడీ మెటీరియల్ను భాగ్యవతి సేవా సంఘం సభ్యుడుబోర్గం పూర్ణారావు ఉపాధ్యాయుడు వీరన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు భాగ్యవతి సేవా సంఘం సభ్యులు పూర్ణారావు తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేయటం సంతోషకరమని విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎవరు కూడా ముందుకు వచ్చి చేయడం లేదని మీలాంటి వారు చేయటం మాకు ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం భాగ్య వతి సేవ సంఘం మాట్లాడుతూ మండలంలో అనేక పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశామని ఆయన అన్నారు. ఈరోజు మీ పాఠశాలకు వచ్చి పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని పూర్ణ అన్నారు. గొడుగు విద్యార్థి చక్కగా చదువుకుని ఉన్నత స్థానంలో వెళ్లి ప్రయోజకులు అవ్వాలని మా సేవ సంఘం ఆకాంక్షాన్ని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాషా విద్యావలంటర్ సుఖదేవ్, చిరంజీవి పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

### జనసైనికుల భారీ బైక్ ర్యాలీ, కేక్ కటింగ్

అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :



జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం అరకులోయలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గ ఇంచార్జి చెట్టి చిరంజీవి ఆధ్వర్యంలో జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి తమ వంతు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు అరకలోయ లోనిజనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ ప్రసంగం, యువగళం ఆవిష్కరణ నిర్వహించారు. డిప్యూటీ సీఎం పుట్టినరోజు సందర్భంగా అరకులోయలో జనసేన జెండాలు, నినాదాలతో మారు మ్రోగిపోయింది. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్రా మధుసూదన రావు , నాయకులు సమర్ధి నరేష్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బడి కోసం డొనేట్ పోర్టల్ను సద్వినియోగం చేసుకోవాలి




పాడేరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త;

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రా మికవేత్తలు, ప్రజలు తమ వంతు సహాయాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన 'బడి కోసం డొనేట్' పోర్టల్ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి. నిశాంతి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన విద్యాశాఖ సమీక్షకు అధ్యక్షత వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, ఐఏఎస్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శఆదిత్య వర్మ, ,అదనపు కోఆర్డినేటర్ స్వామినాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. భానుమూర్తి రాజు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ టి.బి.కె. పారిమళ ఎంఈఓలు, క్లస్టర్ హెడ్మాస్టర్లు , తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ "మన బడి – మన బాధ్యత" అనే భావనతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మనం చదువుకున్న పాఠశాలలకు, మన ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలకు సహాయం చేయడం ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.చిన్న సహాయం కూడా ఒక విద్యార్థి భవిష్యత్తును మార్చగలదని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన సహాయాన్ని అందించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీ ఆదిత్య వర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 'బడి కోసం డొనేట్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. చిన్న సహాయంతో ప్రారంభిస్తే అది భవిష్యత్తులో పెద్ద సహాయంగా మారి అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, తమకు సాధ్యమైన సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ మనం చదువుకున్న పాఠశాలకు లేదా ప్రభుత్వ పాఠశాలలకు సహాయం చేయడం ద్వారా మన చిన్ననాటి పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడంతో పాటు, సమాజానికి మన వంతు సేవ చేసిన ఆత్మసంతృప్తి కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ 'బడి కోసం డొనేట్' కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

## నేటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గ్రామసభలు : ఎంపీడీవో

ముంచంగిపుట్టు ,సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):



మండలంలో ఈనెల 3 నుంచి ముంచనపుట్టు మండలంలో పంచాయతీ కార్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ ఓటర్ల గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందని ముంచంగిపుట్టు మండల పరిషత్ అధికారి కే ధర్మారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 7వ తారీకు వరకు ప్రతి సచివాలయంలో షెడ్యూల్లో వారీగా ఈ గ్రామ సభలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామసభల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లకు సంబంధించిన వివరాలను వెల్లడించడం జరుగుతుందన్నారు. మొదటిగా గురువారం కించాయిపుట్టు పంచాయతీ సచివాలయంలో ఉదయం 10 గంటల30 నిమిషాలకు ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్ల ధ్రువీకరణ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రామ సభలను స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కనుక కించాయి పుట్టు పంచాయితీ పరిధిలోగల ప్రజలు ప్రజాప్రతినిధులు మరియు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కే ధర్మారావు కోరారు.

## డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకల్లో పాడేరులో జనసేన ప్రభంజనం


పాడేరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త:





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులుపవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా పాడేరు నియోజకవర్గంలో జనసేన శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి.ఈ సందర్భంగా జీకే వీధి మండలం ధారకొండ పరిధి నుంచి అధిక సంఖ్యలో యువత, పార్టీ అభిమానులు, ప్రజలు జనసేన పార్టీలో చేరి పవన్ కళ్యాణ్ నాయకత్వానికి తమ మద్దతు ప్రకటించారు. డిప్యూటీ సిఎం జన్మదినం పురస్కరించుకుని విఆర్ ఫంక్షన్ హాలులో బర్త్ డే కేకును పార్టీ శ్రేణులు సమక్షంలో చైర్మన్ కేకును కేట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పాడేరు జనసేన కార్యాలయం నుంచి చైర్మన్ గంగులయ్య ఆధ్వర్యంలో సుమారు వేయి ద్విచక్ర వాహనాలతోపాడేరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కిట్లాంగి పద్మ ఉపాధ్యక్షురాలు సీతారాం జిల్లా కార్యదర్శి గొర్లె విరవెంకట్ సిదరి. రమణమూర్తి మురళి కృష్ణ, సాలెబు అశోక్, సిసలా భూపాల్జార్రా అఖింత్ తరడా రమేష్ నాయుడు లంకెలా పవన్ మాద్ధి నగేష్ తల్లే త్రిమూర్తులు, పాంగి శివాజీ. వంపూరు, రమేష్ , డైరెక్టర్ రంబాబు, జగిడి ఈశ్వర్రావు, శోభన్ ,మసాడి బీమన్న, బాలు, సీనియర్ నాయకుడు కమల్, దివ్యలత, ప్రసాద్, వంశీకృష్ణ, జగన్,కొయ్యం ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

## జీకే వీధిలో ఆటోలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

మండలంలో తిరిగే ప్రతి ఆటోకు పోలీసుల ద్వారా కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబరు తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ మేరకు ఆటో యూనియన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఆటోలను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వారం రోజుల గడువు ఇచ్చారు. గడువులోగా జీకే వీధి పరిధిలో తిరిగే అన్ని ఆటోలను పోలీస్స్టేషన్కు తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నంబరింగ్ ద్వారా ఇస్తామని వివరించారు.

## గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

### ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):



జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా తన సొంత మండలంలో శిథిలావస్థకు చేరుకున్న మండల ప్రజా పరిషత్తుకు అదనపు భవన నిర్మాణం చేపట్టాలన్న లిజల్లిపల్లి సుభద్ర కలను నెరవేర్చుకుంటున్నారు. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ అదనపు భవన నిర్మాణానికి ఏకంగా జిల్లా పరిషత్ నుంచి రూ .30 లక్షల నిధులను కేటాయించారు. 15 ఆర్థిక సంఘం నుంచి రూ. 20 లక్షలు జిల్లా పరిషత్తు సాధారణ నిధుల నుంచి రూ.10లక్షలు ఈ భవన నిర్మాణానికి కేటాయించారు. ముందుగా రూ. 30 లక్షలు నిధులతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అదనపు భవన నిర్మాణానికి 30 లక్షలు చాలని పక్షంలో అవసరమైతే మరో రూ. 10 లక్షలు మండల ప్రజా పరిషత్ నుంచి, రూ. 10 జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె ప్రకటించారు. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్తు ప్రాంగణంలో అదనపు భవన నిర్మాణ పనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర బుధవారం శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీలు పాటుబోయిన సత్యనారాయణ, సిరగం భాగ్యవతి, ఎంపీడీవో కె ధర్మారావు, సీనియర్ అసిస్టెంట్ వెంకట్, జూనియర్ అసిస్టెంట్ మురళి, జే సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, ప్రధాన కార్యదర్శి గొల్లోరి సన్యాసిరావు, రాంప్రసాద్ , సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కిముడు గాసి, గంపరాయి రామ్మూర్తి, ఎండి సులేమాన్, ఎంపిటిసి కూడా నబ్బు, మజ్జి సుబ్బలక్ష్మి, సీనియర్ నాయకులు జయదేవ్, గల్లెల అర్జున్, మాజీ సర్పంచులు రమేష్, నర్సింగరావు బాలరాజు, నైకం సురేష్ , సీనియర్ నాయకులు నాని బాబు, సుభాష్ , మాజీ సర్పంచ్లు , ఎంపీటీసీలు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మహానేత వైఎస్సాఆర్కు ఘన నివాళి




పాడేరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త;

దివంగత ముఖ్యమంత్రి మహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా శాసన సభ్యులు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పార్టీ నాయకులతో కలిసి పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాడేరు ప్రభుత్వ హాస్పిటల్లో బాలింతలకు పాలు రొట్టెలు పంపిణీ చేసి సేవ కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, సుర్మని మత్యకొండం నాయుడు, ప్రచార కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కూతంగి సూరిబాబు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి భూసారి క్రిష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీదిరి మంగ్లన్న దొరా, వంజారి సీతారాం నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశిరాణి, లకే రామసత్యవతి, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీ కుంతురు కనకాలమ్మ, కుడుముల సత్య నారాయణ, జి.మాడుగుల మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిర్మ పండన్న, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ లకే రామకృష్ణ పాత్రుడు, కుంతురు నర్సింహమూర్తి, చిప్పడ మీన, మాజీ సర్పంచులు వి.బసవన్న దొరా, ఐ.హనుమంతరావు,కె. రాంబాబు, చిట్టిబాబు, గల్లెల్లి లింగమూర్తి, వి. నరేష్, సీనియర్ నాయకులు ముదిలి సత్యనారాయణ, కిల్లు కోటి బాబు, కూడా సుబ్రమణ్యం,మినుముల కన్నపాత్రుడు, పాంగి నాగరాజు, పలాసి రామారావు, లక్ష్మీ కొండమ్మ, కూడా సుశీల, బోనంగి రమణ, డి.పి రాంబాబు, దశమూర్తి, రాజారావు, బొంజు బాబు, లకే రత్నబాయి, పి.రాజేష్, సింహాచలం, శ్రీనాథ్, గెమ్మెలి రాజు, లక్ష్మోజీ, రబ్బా కృష్ణారావు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ భగవానుని విగ్రహావిష్కరణ కార్యక్రమం

పాడేరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త:



పాడేరు గిరి కైలాస క్షేత్రంలో ఈ నెల 4వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు భక్తుల సమక్షంలో 81/2 అడుగుల శ్రీకృష్ణ భగవానుని దివ్య మంగళ స్వరూపాన్ని ఆవిష్కరిస్తారు. కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నారు. చిన్నారుల నృత్య ప్రసనలు భగవద్గీత పంపిణీ, భజనలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు పాడేరు శ్రీ కైలాస క్షేత్రంలో చేపట్టను న్నామని ఆలయ ధర్మకర్త కొట్ట గుల్లి సింహాచలం నాయుడు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం తెలిపారు. కార్యక్రమానికి భక్తులు పూర్వ ప్రజలు తరలి రావాల్సిన విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ప్రతి ఇంటికీ టీడీపీ.. ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా



పాడేరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త:

గాజువాక: 85వ వార్డు టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జ్ కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, గాజువాక నియోజకవర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు 85వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే డోర్ టు డోర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి కుటుంబంతో ఆత్మీయంగా మాట్లాడి, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. టీడీపీకి ప్రజలే బలమని, ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి వార్డులో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ప్రసాద్, రౌతు శ్రీనివాస్, కరణం సత్యారావు, కర్రి అప్పలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్కు బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

పాడేరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల్లో 800 మంది ఔట్సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్కు బకాయి ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలి, ఆంధ్రప్రదేశ్లోని 196 గిరిజన గురుకులల్లో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చర్స్ పరిస్థితి దయనీయంగా తయారైంది. గతంలో 1600 మంది ఔట్సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా 1200 మంది గిరిజన సంక్షేమ గురుకులలో నియామకాలు చేపట్టడంతో జీతాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. 2026 విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నేటికీ నాలుగు నెలలు నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ జీతాలు చెల్లించలేదు కుటుంబ పోషణ తల్లితండ్రుల ఆరోగ్యం చిన్నచిన్న ఖర్చులకు కూడా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. అర్ధాకలితోనే పాఠాలు ఎలా బోధించాలని రూమ్ రెంట్లు కట్టుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెగ్యులర్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెలవారి జీతాలు ఒకటో తేదీని చెల్లిస్తున్నారు. కానీ ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయ అధ్యా పకులకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించలేదు ఏపీ ప్రభుత్వం జీతాలు చెల్లించలేని దుస్థితిలో ఉందా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు బకాయి పడ్డ నాలుగు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని గిరిజన సంక్షేమ గురుకులం అవుట్ సోర్సింగ్ అధ్యాపకుల తరపున అల్లూరి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు సాగిని ధర్మన్న పడల్ మాజీఅధ్యక్షులు బోండా సన్నిబాబు ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.

## అకడమిక్ ఇన్స్ట్రక్టర్గా గత ఏడాది పనిచేసిన వారికి ప్రాధాన్యత కల్పించాలి

ముంచంగిపుట్టు, సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):



మండలంలోఎకడమిక్ ఇన్స్ట్రక్టర్లుగా గత ఏడాది పని చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తూ వారిని కొనసాగించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర త్రినాథ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో అభ్యర్థులు పాంగీ జాన్సన్ (దివ్యాంగుడు) ఎం.గాయత్రితో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొర్రా త్రినాథ్ మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలో నలుగురు నియమిం చారని. 5 నెలల పాటు కష్టపడి పనిచేసిన ఒక్క రూపాయి ఆండోరియం విడుదల చేయలేదు,అందుచేత కుటుంబ నిర్వహణ చాలా కష్టతరంగా మారిందని,2026-2027 విద్యా సంవత్సరానికి ఇచ్చిన నోటిఫికేషన్లో కూడా దరఖాస్తు చేసుకొన్న ఇద్దరిని నియమించి, ఇద్దరిని నియమించకుండా అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అవకాశం కల్పించాలని కలెక్టర్కి, డిఇఓకి వినతి పత్రం అందజేస్తే స్పందిం చిన అధికారులు మండల విద్యాశాఖ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చిన బెకతరు చేసి సెలక్షన్ లిస్టులో పేరు లేకుండా చేసి అన్యాయం చేశారని ఆరోపించారు.కార్యక్రమంలో సీనియర్ నేతలు ఎం.నర్సింగ్ పడాల్, కె.శంకర్,పి.రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలమంచిలిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**అచ్యుతాపురం నుంచి ఎలమంచిలి వరకు భారీ బైక్ ర్యాలీ..రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకుని ఎలమంచిలి నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు**



ఎలమంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అచ్యుతాపురం నుంచి ఎలమంచిలి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అచ్యుతాపురంలోని ఎమ్మెల్యే నివాసం నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ఎలమంచిలిలోని గుర్రప్ప కళ్యాణ మండపానికి చేరుకున్నారు.అనంతరం గుర్రప్ప కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , జనసైనికులు కలిసి పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన యువజన విభాగం నూతన లోగోను, ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలను తీసుకురావడం ఎంతో సంతోషకరమన్నారు. గోదావరి జలాలు జిల్లాకు రావడంతో పండగ వాతావరణం నెలకొందని అన్నారు.అభివృద్ధి, సంపద సృష్టి ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఎలమంచిలి నియోజకవర్గాన్ని సుమారు రూ.1,500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గంలోని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా అనకాపల్లి నుండి అచ్యుతాపురం అచ్చుతాపురం జంక్షన్ లో ఫ్లైఓవర్ నిర్మాణం త్వరలోనే ఇది ప్రారంభం కూడా జరుగుతుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధికి వస్తే మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులోనూ డ్రైనేజీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, పిఏసిఎస్ చైర్మన్ గోపి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం బాబ్జి,జనసేన నాయకులు కర్రి ఝాన్సీ, ఊటకూటి రమేష్ నాయుడు, పిట్టా శ్రీనివాసరావు, కొటారు శ్రీనివాసరావు, కొటారు నరేష్, లంకా ఉదయ్ కుమార్, చిట్టిబాబు, లవుడు లోవరాజు,పల్లా సత్యనారాయణ, కర్రీ శ్రీను,వీర మహిళలు, జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహా నేతను స్మరించుకుంటూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి..

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కన్నబాబు

**కార్యకర్తల కోసం స్థానిక సంస్థ ఎన్నికల్లో తన వంతు కృషి చేస్తాను మాజీ ఎమ్మెల్యే కన్నబాబు**

ఎలమంచిలి, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త



డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ జంక్షన్ వద్ద గల డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే కన్నబాబు, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మాజీ ఎంపీపీ బోధుపు గోవింద్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజల గుండెల్లో ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన 108, ఫీజు రియంబర్స్మెంట్ పేద ప్రజలు చదువు కునేందుకు తోడ్పాటును ఇచ్చే కార్యక్రమం, ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందజేశారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నియోజకవర్గంలోని అభివృద్ధి అంటూ ఏమి చేయలేదని తాను చేసిన పనులనే ప్రస్తుత పాలకులు తామే చేసామంటూ చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో మొదటి నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తల కోసం తాను ముందు ఉండి మున్సిపాలిటీలోనూ పంచాయితీల్లోనూ వైఎస్సార్ జెండా ఎగురువేస్తానని అన్నారు. కార్యకర్తలు ఉంటేనే పార్టీ ఉంటుందని కార్యకర్తలను ఏ నాయకుడు మర్చిపోకూడదని అన్నారు. మున్సిపాలిటీని ఎలాగైనా వైసీపీ జెండాను ఎగురవేసేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. వైసీపీ నాయకులు బొద్దపు ఎర్రయ్య దొర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బెజవాడ నాగేశ్వరరావు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నో మైనింగ్ జోన్ జీవో వచ్చిన... తవ్వకాల?



**మూడు మైనింగ్ లీజులను రద్దు చేయాలి- కరణం ధర్మశ్రీ**

రాంబిల్లి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

పంచదార్ల శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి కొండను నో మైనింగ్ జోన్‌గా ప్రకటిస్తూ ఆగస్టు 27న ప్రభుత్వం జీవో జారీ చేసినా, కొండపై తవ్వకాలు, రాత్రివేళల్లో గ్రావెల్ తరలింపు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆరోపించారు. నో మైనింగ్ జోన్ ఉత్తర్వులు అమలవుతున్నాయా లేదా అధికారులు స్పష్టం చేయాలని కోరారు. కొండపై ఉన్న మూడు మైనింగ్ లీజులనూ వెంటనే రద్దు చేసి తవ్వకాలు పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేఅవుట్లు, రోడ్లు, డ్రైయిన్ల పేరుతో కొండను తవ్వుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. మైనింగ్ లీజులు, అనుమతులు, తవ్వకాలపై పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు, హైకోర్టుకు వెల్లడించాలని కోరారు. ఎంఆర్ఓ, జిల్లా కలెక్టర్, మైనింగ్ ఏడీ, ఏపీఐఐసీ అధికారులు తక్షణమే స్పందించాలని అన్నారు. మూడు రోజుల్లో ప్రభుత్వం వివరణ ఇవ్వకపోతే నాలుగో రోజు నుంచి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని కరణం ధర్మశ్రీ హెచ్చరించారు.

## మహానేత వైఎస్సార్‌కు రాంబిల్లిలో ఘన నివాళి

**వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం : కరణం ధర్మశ్రీ**

రాంబిల్లి సెప్టెంబర్ 02 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా రాంబిల్లి మండలంలోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, 108 అత్యవసర సేవలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలకు అండగా నిలిచారని ధర్మశ్రీ అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు పి. కిషోర్, జడ్పీటీసీ దూలి నాగరాజు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల శ్రీనుబాబు, కోవిరి రామకృష్ణ, ఎన్.వి. సూర్యనారాయణ, సిహెచ్. చిట్టిబాబు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న నాగేశ్వరరావు



ఎలమంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాలమ్మ అమ్మవారిని సీనియర్ రాజకీయ నాయకులు గొంతిన వెంకట నాగేశ్వరరావు బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు గొంతిన వెంకట నాగేశ్వరరావుకు స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొంతిన వెంకట నాగేశ్వరరావుకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ధర్మకర్త శంకర్రావు, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, స్థానిక వ్యాపారస్తులు మొగలపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులపర్తి, రాంబిల్లి,అచ్యుతాపురం ప్రాంతాలలో పలువురు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం అయ్యారు.

## గోదావరి జలాలతో రైతులకు కొత్త ఆశలు -యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్

(రాంబిల్లి సెప్టెంబర్ 02 ప్రభాతవార్త)




గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకువచ్చే జలహారతి కార్యక్రమం సందర్భంగా రాంబిల్లి మండల యూనిట్ ఇన్చార్జి అందుకూరి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగునీరు అందక పొలాలను బీడుగా పెట్టుకున్న రైతులకు గోదావరి జలాల రాక కొత్త ఆశలు నింపిందని ఆయన తెలిపారు. పోలవరం ఎడమ కాలువ నీళ్లను తాళ్లపాలెం నుంచి మామిడివాడ కాలువ ద్వారా నర్సాపురం డ్యామ్ లోకి పంపించి తిరిగి మూలజంపా, రాజాల, మర్రిపాలెం తదితర ప్రాంతాలకు సాగునీరు అందించే చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ నీటితో సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 2.50 లక్షల కుటుంబాలకు తాగునీరు అందే అవకాశం ఉందని తెలిపారు. తమ ప్రాంత రైతుల చిరకాల సమస్యకు పరిష్కారం చూపుతున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రభుత్వం మరింతగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## జలహారతికి మున్సిపాలిటీన నుంచి భారీగా తరలివెళ్లిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు



ఎలమంచిలి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త

పాయకరావుపేటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే గోదావరి జలాల 'జలహారతి' కార్యక్రమానికి మున్సిపాలిటీ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అగ్రహారం, వెంకటాపురం గ్రామాల నుంచి పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ (నానాజీ) నాయకత్వంలో ప్రత్యేక వాహనాల్లో పాయకరావుపేటకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శ్రేణులంతా ఉత్సాహంతో పాయకరావుపేటకు తరలివెళ్లినట్లు గొర్లె నానాజీ తెలిపారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్‌సిసి ఆర్మీ సెలెక్షన్స్

అనకాపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎన్‌సిసి ఆర్మీ విభాగంలో జాయిన్ కావటానికి 13 ఆంధ్ర బెటాలియన్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో బుధవారం సెలెక్షన్స్ జరిగాయి. సుభేదార్ మేజర్ రాజేంద్రన్, సుబేదార్ శేఖర్, సుబేదార్ అనిల్ తాప,హవల్దార్ చంద్ర శేఖర్, హవల్దార్ జనార్ధన్, హవల్దార్ మంగునాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎత్తు,బరువు,పరీక్షించి అనంతరం రన్నింగ్ చేయించి,మెడికల్ పరీక్షలు, రాత పరీక్ష నిర్వహించి సుమారు 100మంది సెలెక్షన్ కి వస్తే వారిలో 31 మందిని సెలెక్ట్ చేశారు.సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సాగర్ అభినందిస్తూ సెలెక్ట్ అయిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకొని, చదువుతో పాటు ఎన్ సి సి సి సర్టిఫికెట్ సాధించుకోవడం మీ భవిష్యత్తు కు ఎంతో మంచిదని తెలిపారు. కళాశాల నుండి ఎంతో మంది ఎన్ సి సి విద్యార్థులు అగ్నివీర్ కు సెలెక్ట్ అవుతున్నారు అని తెలిపారు.వీరిని కళాశాల సూపరింటెండెంట్ అనూరాధ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారులు కెప్టెన్ దాడి జగదీశ్వరరావు, కెప్టెన్ ఏ ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## పోషకాహారం ప్రాముఖ్యతపై చిత్రలేఖన పోటీ



అగనంపూడి, ప్రభాతవార్త

జాతీయ పోషకాహార వారోత్సవం 2026 (సెప్టెంబర్ 1 నుండి 7 వరకు) లో భాగంగా లుపిన్ హ్యూమన్ వెల్ఫేర్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మేనేజర్ వెంకట్ ఆధ్వర్యంలో జెడ్.పి.హెచ్.ఎస్, ఇస్లాంపేటలో "పోషకాహారం, పండ్లు, కూరగాయల ప్రాముఖ్యత అనే అంశంపై చిత్రలేఖన పోటీ నిర్వహించబడింది. విద్యార్థులలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సమతుల్య ఆహారం, మంచి ఆరోగ్యానికి పండ్లు, కూరగాయల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ తమ సృజనాత్మకతను రంగురంగుల చిత్రాల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు లితరగతుల వారీగా విజేతలకు (1వ, 2వ, 3వ బహుమతులు) బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. ప్రమీల, సీనియర్ ఉపాధ్యాయులు, హక్, ఆనందారావు, నిజముద్దీన్, మూర్తి, నూకరాజు, రాజేష్, నసీమ బేగం, అన్నాజీ రావు లుపిన్ సిఎస్ఆర్ బృందం పాల్గొని, దైనందిన జీవితంలో పోషకాహారాన్ని అలవర్చుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. చివరగా ఆరోగ్యకరమైన ఆహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది.

## అనకాపల్లి మైన్స్ కార్యాలయంలో రికార్డులు భద్రం

**అనకాపల్లి మైన్స్ శాఖ అధికారులు వెల్లడి**

అనకాపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



అనకాపల్లి మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యాలయంలో ఎటువంటి రికార్డులు తస్కరించబడలేదని, సస్పెండ్ అయిన అధికారి సర్వేయర్ మురళీకృష్ణ అంబేద్కర్ ఎటువంటి రికార్డులను తీసుకెళ్లలేదని అనకాపల్లి మైన్స్ శాఖ కార్యాలయ అధికారులు నిర్ధారణ చేశారు. గత రెండు రోజులుగా వివిధ ప్రసారమాధ్యమాల్లో వస్తున్న కథనాలపై మైన్ శాఖ అధికారులు స్పందించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు తస్కరించడం అనేది పెద్ద విషయమని, నిరాధారంగా అటువంటి ఆరోపణలు చేయకూడదని అన్నారు. ఏసీబీ ట్రాప్ లో సస్పెండ్ అయిన కార్యాలయ ఉద్యోగి కేవలం తన సొంత వస్తువులు అనగా క్యారియర్ మెడికల్ కిట్టు హాస్పిటల్ రిపోర్టులు తదితరవి మాత్రమే సోమవారం అనకాపల్లి కార్యాలయానికి వచ్చి తన వెంట తీసుకువెళ్లారని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగి ఏసీబీ ట్రాప్ ద్వారా పట్టుబడి సస్పెండ్ అయినప్పటికీ నిజనిర్ధారణ కాకుండా అతనిపై అభాండాలు వేయడం, ఆధారం లేకుండా తప్పుడు ప్రచారాలు అదేపనిగా చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వివరించారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఎలమంచిలి హాకీ గ్రౌండ్‌లో హాకీ పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన కర్రి ఝాన్సీ, బొద్దపు శ్రీనివాసరావు..**



ఎలమంచిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్క రించుకుని పట్టణంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన హాకీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు కర్రి ఝాన్సీ, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కర్రి ఝాన్సీ మాట్లాడుతూ హాకీ అంటే ఎలమంచిలి అని, త్వరలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలమంచిలిలో టర్ఫ్ కోర్టు నిర్మాణం జరగనుందని అన్నారు. విజేతగా రాంబాబు జట్టు- క్యాష్ ప్రైజ్ ట్రోఫీ, రన్నర్స్‌గా ఆర్మీ బాయ్స్ జట్టు 3వ స్థానం శ్రీరాములు టీం విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కోటారు నరేష్, అసోసియేషన్ ప్రతినిధులు శెట్టి రమేష్, జి.రాంబాబు, సీనియర్ హాకీ ప్లేయర్లు పాల్గొన్నారు.

## రూ. 195 కోట్ల టర్నోవర్‌తో దూసుకెళ్తున్న ఎలమంచిలి యూనియన్ బ్యాంకు

ఎలమంచిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త




పట్టణంలోని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ రూ.195 కోట్ల టర్నోవర్‌తో ముందుకు సాగుతోందని బ్రాంచ్ మేనేజర్ కే.లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో బ్యాంకు 54వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ - బ్రాంచ్‌లో ప్రస్తుతం రూ.95 కోట్ల డిపాజిట్లు, రూ. 100 కోట్ల రుణాలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 50 వేలకు పైగా ఖాతాదారులు, 500 వరకు కరెంట్ ఖాతాలు ఉన్నాయన్నారు.రైతులు, వ్యాపారులు, డ్వాక్రా మహిళలకు సులభతరంగా రుణాలు అందిస్తున్నామని, డిపాజిట్లపై గరిష్ఠంగా 6.55% వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఖాతాదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ జి. సాంబశివుడు, చీఫ్ మేనేజర్ కే లక్ష్మీనారాయణ,రిటైర్డ్ డీజీఎంలు ఆర్. అప్పుడు, వై. సుబ్బారావు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులే లక్ష్యంగా.. వడ్డాదిలో పనులకు శ్రీకారం

**రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు**



బుచ్చయ్య పేట సెప్టెంబర్ 2 ప్రభాత వార్త

గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి, ఉమ్మడి జిల్లా జడ్పీటీసీ ఫోరం అధ్యక్షుడు దొండా రాంబాబు తెలిపారు. వడ్డాది గ్రామంలోని పెద్దబజారు వీధిలో జడ్పీ నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న సులభ్ కాంప్లెక్స్, వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దొండా రాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో వడ్డాది గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి, వైసీపీ టౌన్ యూత్ అధ్యక్షుడు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా మహానేత వైఎస్ఆర్ 17వ వర్ధంతి

గొలుగొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వ హించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొరుప్రోలు ఫణి శాంతా రాం ఆధ్వర్యంలో చీడిగుమ్మలలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి జెడ్పిటిసి వెంకటగిరి బాబు పూలమాలవేసి ఘనంగా స్మరించారు. జోగుంపేటలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఏ ఎల్ పురంలో జిల్లా వైఎస్ఆర్సిపి మహిళ అధ్యక్షురాలు లోచల సుజాత ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చోద్యం గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా స్మరించారు. పాకలపాడులో వైయస్సార్ కు ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సంక్షేమంలో తనకంటూ ముద్ర వేసుకొని ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతని కొనియాడారు. ప్రజారోగ్యం ప్రజా సంక్షేమం జల యజ్ఞంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, ఎంపీటీసీలు లెక్కల అప్పలనాయుడు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ సభ్యులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ కు నివాళులర్పించి సేవలను కొనియాడారు.

## అనకాపల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**భారీ బైక్ ర్యాలీతో హోరెత్తిన అనకాపల్లి - శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిన ఎమ్మెల్యే కొణతాల**

అనకాపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లి జన్మదినోత్సవ వేడుకలు అనకాపల్లి నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణలి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం నుంచి డాక్టర్ రావుగోపాలరావు కళాక్షేత్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై జనసేన, జై పవన్ కళ్యాణ్ నినాదాలతో అనకాపల్లిని హోరెత్తించారు. డా.రావుగోపాలరావు కళాక్షేత్రంలో నిర్వహించిన సభలో కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనసేన శ్రేణుల మధ్య పవన్ కళ్యాణ్ జన్మదిన కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొణతాల మాట్లాడుతూ ప్రజాసేవా స్ఫూర్తి, రాష్ట్ర ప్రయోజనాల పట్ల నిబద్ధతను కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విశాఖ రైల్వే జోన్, పోలవరం ఎడమ కాలువ, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వంటి కీలక అంశాల్లో పవన్ కళ్యాణ్ చొరవను ఈ సందర్భంగా కొణతాల ప్రస్తావించారు. అనంతరం పిఠాపురంలో నిర్వహించిన జనసేన యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమాన్ని వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. జనసేన శ్రేణులు ఉత్సాహంగా జై కొట్టు నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే అనకాపల్లి నియోజకవర్గంలో అత్యధిక జనసేన సభ్యత్వాలను నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను కొణతాల రామకృష్ణ ఘనంగా సత్కరించి అభినందించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి భారీగా తరలివచ్చిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, యువత, అభిమానులతో వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.

## అవంతిలో విద్యార్థుల పట్ల రక్షణ, బాధ్యత మాప్రత్యేకత : చైర్మన్ శ్రీనివాసరావు

మాకవరపాలెం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త





అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో చేరిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ రక్షణ బాధ్యతకు భరోసా ఇస్తుందని అవంతి విద్యాసంస్థల చైర్మన్ మాజీ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు పరిచయ (ఇండెక్స్ మీట్) కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అవంతి కళాశాలలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల కంటే మించిన బాధ్యతను తీసుకుంటుందన్నారు. సాధారణ విద్యార్థిగా కళాశాలలో చేరిన వారికి విద్య,ఉద్యోగ అవకాశాలు అందుపుచ్చుకునేలా తర్ఫీదు ఇవ్వడం అవంతి ప్రత్యేకత అన్నారు. రాగింగ్ రహిత కళాశాలగా అవంతి కళాశాలకు ఒక ప్రత్యేకత ఉందని విద్యార్థులు నిర్భయంగా విద్యను అభ్యసించవచ్చునన్నారు. కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథి డబ్ల్యూఎన్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఎల్ నారాయణరావు మాట్లాడుతూ నర్సీపట్నం-మాకవరపాలెం లాంటి మారుమూల ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల పెట్టి గ్రామీణ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్న అవంతి ఆలోచన అభినందనీ యమన్నారు.తన తండ్రి పుట్టిన ఊరు నర్సీపట్నం అని ఈప్రాంతంలో మట్టిలో మాణిక్యాలు ఉన్నారని అటువంటి వారికి వెలికి తీసే ప్రయత్నంలో అవంతి ముందుకు రావడం పట్ల శ్రీనివాసరావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనకాపల్లి జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుపుచ్చుకునేందుకు తగిన పరిజ్ఞానాన్ని విద్యార్థులు సంపాదించాలని పిలుపునిచ్చారు. కంపెనీలకు అవసరమైన పరిజ్ఞానం మన దగ్గర లేనప్పుడే ఇతర ప్రాంతాల వారు మన ప్రాంతాల ఉద్యోగాలు నియమించబడుతుంది అన్న విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ టి ఎల్ సైంటిస్ట్ ఈశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి కష్టపడి చదివే కంటే ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలు సాధించడం సాధ్యమన్నారు. ఉద్యోగాలకు మార్కుల ప్రామాణికం కాదని, నైపుణ్యం చాలా ముఖ్యమైన విషయం ప్రతి విద్యార్థి గ్రహించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవంతి కళాశాల 150పారిశ్రామిక సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు 2025-26 సంవత్సరంలో 50కంపెనీలలో 1200 మందికి ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులను శ్రీనివాసరావు చేతుల మీదుగా సాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఇటీవల అమరావతిలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలు బాలుర విభాగంలో ప్రథమ బహుమతి బాలిక విభాగంలో తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ రావు తెలిపారు. అదేవిధంగా కబడ్డీ,ఖో ఖో బ్యాట్మెంటన్ వాలీబాల్ గెలుపొందిన విద్యార్థులకు కళాశాల తరఫున జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 680 మంది విద్యార్థులు వారు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలవరం - ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి టిడిపి శ్రేణుల తరలింపు

**పాయకరావుపేట జల హారతి కార్యక్రమానికి రాంబిల్లి మండలం నుండి 22 బస్సులు**

(రాంబిల్లి సెప్టెంబర్ 02 ప్రభాతవార్త)



పోలవరం-ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా బుధవారం పాయకరావు పేటలో నిర్వహించిన జలహారతి కార్యక్రమానికి రాంబిల్లి మండలం నుంచి ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు 22 బస్సులలో సుమారు 1200 మంది తరలివెళ్లారు. నారాయణపురం నుంచి బయలుదేరిన బస్సులను నియోజకవర్గ పరిశీలకులు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందం, ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు లాలం భరత్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతానికి గోదావరి జలాలను అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జలహారతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమానికి తరలివెళ్తున్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు పాటించి సురక్షితంగా వెళ్లి, కార్యక్రమం అనంతరం క్షేమంగా తిరిగి రావాలని సూచించారు. మండల మాజీ అధ్యక్షుడు వసంతవాడ దినుబాబు, అచ్చుతాపురం మండల పరిశీలకులు స్వరూప, రాంబిల్లి మండల పరిశీలకులు మధుసూదన్ రావు, మామిడి శివ అప్పారావు, రాంబిల్లి మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఆనందపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ 57వ జన్మదిన వేడుకలు ఆనందపురం మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆనందపురం జనసేన రూరల్ పార్టీ కార్యాలయం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన 'జై కొట్టు' కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఇంచార్జి, రాష్ట్ర పీసీబీ డైరెక్టర్ సందీప్ పంచకర్లతో కలిసి వీక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, వేములవలస పీఏసీఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు గొలగాని గోవింద్ బాబు, శివకృష్ణ, గుడిలోవ దేవస్థానం వైస్ చైర్మన్ నిమ్మరోతు అప్పలరాజు, ఏఎంసీ డైరెక్టర్ రామలక్ష్మి, కొణిదల శంకర్రావు, సుబ్బు, అల్లి రాజు, వెన్ని అప్పలరాజు, సురేష్‌తో పాటు పలువురు జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 54వ వార్డులో పారిశుధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బుల పంపిణీ

మాధవధార సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త)



జీవీఎంసీ 54వ వార్డు జ్యోతి నగర్ వార్డ్ ఆఫీసులో బుధవారం వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ చేశారు. వార్డు టీడీపీ అధ్యక్షులు కార్తీక్ కుట్టా పాల్గొని ఆయన చేతుల మీదుగా సిబ్బందికి నాలుగు లీటర్ల కొబ్బరినూనె, 12 లైఫ్ బాయ్ సబ్బులను అందించారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ కఠినమైన వాతావరణంలో పనిచేస్తారని, వారి చర్మ రక్షణకు ఇవి ఎంతగానో తోడ్పడతాయన్నారు. నిరంతరం మురికి, వ్యర్థాలతో పనిచేసే పారిశుధ్య కార్మికుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యాన్ని సంరక్షించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కార్తీక్ అన్నారు. ఉప్పాడ శేఖర్, దారపు జగదీష్, రాంబాబు, గుజ్జు నారాయణ, అవునపు శ్రీనివాస్, కర్రి రామకృష్ణ, అచ్యుతాంబ ఉన్నారు.

## జాతీయ స్థాయి యోగ పోటీలకు గుడిలోవ విద్యార్థి

విశాఖపట్నం, సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త)



విశాఖ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో కేంద్రంగా ఆగస్ట్ 29, 30 తేదీలలో నిర్వహించిన 51వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా స్పోర్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో గుడిలోవ విజ్ఞాన విహార్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. 14-16 సంవత్సరాల బాలుర విభాగంలో విజ్ఞాన విహార గుడిలోవ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బి.సద్గుణకార్ నాయుడు బంగారు పతకం సాధించి జాతీయ యోగా పోటీలకు ఎంపిక అయ్యారు. అక్టోబర్ 3 నుండి 5 వరకు రాజస్థాన్ జైపూర్‌లో జరిగే జాతీయ యోగా పోటీల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి

సింహాచలం, సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త)



98వ వార్డులో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి మార్కెట్ కూడలిలో స్థానిక వైయస్సార్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నాయకులు అంత రెండు నిముషాలు పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా పేదవారికి చీరలు పులిహోర పంపిణీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుసు ఈశ్వరరావు, అడవివరం కో ఆప్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, లంక సత్తిబాబు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కర్రి అప్పలస్వామి మాట్లాడుతూ ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్యక్రమం వలన ఎందరో పేద ప్రజలకు ప్రాణాలు కాపాడారని, ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా ఎందరో పేద విద్యార్థులు ను ఇంజనీర్లు గాను డాక్టర్లు గాను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అంతే కాకున్నా ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. నాయకులు పీతల అప్పలరాజు, బోరప్రసాద్ రెడ్డి, ఎన్.అప్పారావు, తోమురోతు రాము, కొలుసు శ్రీను, బొట్టా శ్రీను, సిరిపురపు కృష్ణ, అక్కిరెడ్డి శ్రీను, సిరిపురపు సత్తిబాబు, కంచుబోయిన సింహాద్రి, బోర కృష్ణ, సోర్నపుడి చిన్నారావు, బోర మోహన్ రెడ్డి, మజ్జి ధర్మ రాజు, పాలురి సూరిబాబు, దమ్ము ఎర్రజీ పాల్గొన్నారు.

## గుడిలోవ దేవాలయాల అభివృద్ధిపై కూటమి నాయకుల సమావేశం

ఆనందపురం,సెప్టెంబర్2, ప్రభాతవార్త



మండలంలోని గుడిలోవలో ఉన్న నారాయ నేశ్వరస్వామి, శ్రీ రంగనాథస్వామి దేవాలయాల అభివృద్ధికి సంబంధించి కూటమి నాయకులు సమావేశమై విస్తృతంగా చర్చించారు. మంగళ వారం గుడిలోవ దేవాలయాల ప్రాంగణంలో గుడిలోవ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చందవరపు కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయ ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, ఆర్.బి. నాయుడు మహంతి శివాజీ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు, బి, ట్రస్ట్ బోర్డు సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాఖపట్నం, సెప్టెంబర్2, ప్రభాతవార్త



ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హోమియోపతిక్ ఫిజిసియన్స్ - విశాఖ జిల్లా శాఖ, జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ సెక్రటరీ డా.సునీత వాకా ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ జంక్షన్ దగ్గర అంకాసా ఫంక్షన్ హోల్ నందు బుధవారం వైద్య బృందం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించగా దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ హోమియో శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం హోమియో వైద్యులు సంస్థ జాతీయ సభ్యులు డా.జి.రాజేంద్ర ప్రసాద్, విశాఖ అధ్యక్షులు డా.పి. రాఘవేంద్రరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వాకా సునీత, డా.సింగారం ఆనంద రావు, డా.సిరి ప్రసన్న, డా.అల్లంశెట్టి భవాని పాల్గొని సుమారు 120 మందికి వివిధ రకాల జబ్బులకు వైద్య చికిత్సలతో పాటు, ఉచిత హోమియో మందులను పంపిణి చేసారు. దక్షిణ నియోజకవర్గపు సభ్యులు, కార్యకర్తలు కలిసి హోమియో వైద్య శిబిర నిర్వహణకు వారి సహాయ సహకారాలను అందించారని జనసేన డాక్టర్ సెల్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డాక్టర్ వాకా సునీత తెలిపారు.

## ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పాయకరావుపేటలో పోలవరం ఎడమ కాలువకు జలహారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే



సభకు హాజరయ్యేందుకు రాష్ట్ర హోంమంత్రి వంగల పూడి అనితమ్మ నాయకత్వంలో నక్కపల్లి మండలం



నలుమూలల నుంచి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ల సారాధ్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. రాజయ్య పేట, నక్కపల్లి, పెద్ద తీనార్ల, దొండవాక, ఉపమాక, వేంపాడు తదితర గ్రామం నుండి పాయకరావుపేట చేరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 27వ వార్డులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త విశాఖపట్నం




ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా 27వ వార్డు దొండపర్తిలో వార్డు అధ్యక్షులు గుండు సురేష్ బాబు(చంటి) ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేక్ ని కట్ చేసి మహిళలకు చీరలు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో 27వ వార్డు జనసేన వైస్ ప్రెసిడెంట్ గంగిరెడ్ల రాజేష్ సీనియర్ నాయకులు పాలికల పెదరాజు, గణేష్, నాయుడు, లలిత, గోవింద రెడ్డి, సతీష్ అభిమానులు పాల్గొన్నారు



## మరపురాని వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పట్టాభిరెడ్డి తోట వానప్రస్థ ఆశ్రమంలో సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య వ్యవస్థాపకులు సనపల నారాయణస్వామి సారధ్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట రమణి కుమారి హాజరయ్యారు. ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించి ఘన నివాళులర్పించారు. తదుపరి ఆమె ప్రసంగిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంక్షేమ పథకాల సారధిగా పేదలపాలిటీ వారధిగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరపురాని వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు. పాల్గొన్న ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ మాట్లాడుతూ పేదల కోసం పేదల పక్షాన వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవించారని తెలిపారు. స్థానిక మాజీ కార్పొరేటర్ వి ప్రసాద్, పి అప్పారావు, వి రామ్మోహన్, ఎస్ రమేష్, రవీంద్ర కుమార్, ఎస్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథి చేతుల మీదగా వానప్రస్థ శ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారందరికీ రొట్టెలను పంపిణీ చేయడం జరిగింది.

## దూళి రఘు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ధూళి రఘు ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలిలో బుధవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ...పవన్ కళ్యాణ్ సినీ రంగంలోనే కాక రాజకీయాల్లో కూడా తనకంటూ అపారమైన అభిమానగణాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. రాజకీయాల్లో ఎదురుదెబ్బలు తగిలినా వెనకడుగు వేయకుండా, 2024 ఎన్నికల్లో జనసేనను 100% స్ట్రైక్ రేట్‌తో గెలిపించి ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.? ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు యువత పాల్గొన్నారు.

## 68వ వార్డులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

### -విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించిన నాయకులు

గాజువాక,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ అన్నారు. 68వ వార్డు పరిధిలో నిర్వహించిన వైఎస్ఆర్ 17వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా లతీష్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి విప్లవాత్మక పథకాలతో వైఎస్ఆర్ పేదలకు ఆపద్బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సంద్రానా నూకరాజు, నాయకులు వరదాడ చిట్టిబాబు, గుర్రం త్రినాథ్, గొంతెన శ్రీను, నేలపాటి శ్యాంబాబు, హుస్సేన్, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, కోటి, వంశీ, శ్రీహరి, పాలూరి రాజు, సత్యనారాయణ, రొక్కం వెంకట్రావు, ఓరుపుల శ్రీను, సురబత్తుల శ్రీను, మోకా శ్రీను, ఈటి వెంకట్రావు, ఆనందరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

గాజువాక,సెప్టెంబర్ 02,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు గణేష్ నగర్ వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లపు రాము ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులు, వికలాంగులు, పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ, 108 వ్యవస్థలతో పేదలకు ప్రాణదానం చేసిన మహోన్నతుడు వైఎస్సార్ అని కొనియాడారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాలు, కాలనీల అభివృద్ధికి రూ 1,075 కోట్లు కేటాయించి బడుగు, బలహీన వర్గాల గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, అప్పిని సన్యాసిరావు, మార్పు గోవిందా, మేస్త్రి కృష్ణ, జెర్రిపోతుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

గాజువాక,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం 50 మంది పేదలు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా వైఎస్సార్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో నాయకులు గంట్యాడ గోవిందరాజు, పల్లా చిన్నతల్లి, కొయ్య భారతి, గొందేసి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు, ఈతలపాక మంగరాజు, టేకటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అట్టాసంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

సింహాచలం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా భీమిలి నృయోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఏపీ పొల్యూషన్ బోర్డ్ మెంబర్ డాక్టర్ సంధీప్ పంచకర్ల, పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేశ్ బాబు ఆదేశాల మేరకు బుధవారం 8:30 గంటలకు 98 వార్డులో భారీ బైక్ ర్యాలీ 98 వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి సూరిబాబు అద్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం పాత అడివివరం జంక్షన్ సమీపంలో జనసైనికులు జనసేన పార్టీ 98 వార్డు అధ్యక్షులు మజ్జి సూర్యబాబు ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్, ఒక నిరిపేద కుటుంబానికి రేషన్ పంపిని మరియు. ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమం అడివివరం జనసైనికుడు దొక్కల ఎర్రిబాబు. చైతూ ముద్దాడా .మహేష్ .నవీన్. రాకేశ్ .మరియు జనసేన పార్టీ నాయకులు 98 వార్డు ఉపాధ్యక్షులు ద్వారపూడి శ్రీను మజ్జి శ్రీను వీరమహిలలు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొనిదెల పవన్ కళ్యాణ్ అభిమానులు మెగా ఫ్యామిలీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఘనంగా దివంగత నేత వైఎస్సార్ వర్ధంతి

ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత నేత జనహృదయనేత స్వర్గీయ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భం గా తూర్పు నియోజకవర్గ స్థానిక 13వ వార్డులో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి విక్టర్, వార్డు పరిశీలకులు వానపల్లి మంగరాజు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరై నివాళులర్పించారు. పార్టీ నాయకులు ప్రసంగి వాసు దంపతులు సౌజన్యంతో పేద వాళ్లకు చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం కోఆర్డినేటర్ అల్లంపల్లి రాజబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వానపల్లి ఈశ్వర్ రావు, తూర్పు నియోజకవర్గం మహిళా ప్రెసిడెంట్ కె శిరీష, నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ బేత దుర్గారావు, వార్డు మహిళా ప్రెసిడెంట్ బేగం, కాకర గోవింద్, వంకర బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో ఘనంగా రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు


పద్మనాభం, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త



మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో ఉన్న వైసీపీ కార్యాలయం వద్ద బుధవారం మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యం లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను నాయ కులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి లక్ష్మణరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, రాంబాబు, నాయకులు సన్యాసినాయుడు, ఈశ్వరరావు, బుగత సత్యనారాయణ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, కోనరమణ,నారాయణరావు,అల్లు అప్పలరాజు, సత్యనారాయణ, నారాయణరావు, పైడన్న, గాడు అప్పలరాజు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో 300 మందికి పరీక్షలు


ఆనందపురం,సెప్టెంబర్2, ప్రభాతవార్త :




గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇండస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చందక గ్రామంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి ఎండీ డాక్టర్ ఎస్. శ్రీధర్ సమక్షంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 300 మంది గ్రామీణులకు వైద్య సేవలు అందించారు. వైద్యుల బృందం రోగులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు ఈసీజీ, ఆర్‌బీఎస్ షుగర్ పరీక్షలు నిర్వహించింది. అవసరమైన రోగుల నుంచి రక్త నమూనాలు సేకరించి వివిధ రక్త పరీక్షలు చేశారు. డాక్టర్ వి. సుజాత, డాక్టర్ రాహుల్ రోగులను పరీక్షించి ఆరోగ్య సమస్యలకు తగిన సూచనలు అందజేశారు. అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది వై. బాపూజీ, అప్పలనారాయణ, రమేష్, కె. కీర్తి, పి. శాంతి, జి. దీపిక, మాజీ సర్పంచులు పాండ్రంకి అప్పలరాజు, బంక శ్రీను, గుషి డి. రమణ, గ్రామ పెద్దలు రెడ్డి శంకర్, లోలుగు శ్రీనివాసరావు, దొంతల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడైన ఆహారం సీజ్.. రూ.45 వేల జరిమానా

గాజువాక,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు గాజువాక పరిధిలోని 66, 72 వార్డుల్లో బుధవారం 'షీ టీమ్స్' అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు హోటళ్లలో నిల్వ ఉంచిన పాడైన ఆహార పదార్థాలను గుర్తించి సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన యజమానులకు రూ.45,000 వరకు జరిమానా విధించారు. ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు వెంటనే లైసెన్సులు పొందాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి జలహారతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబును కలిసిన ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ, ప్రాంతీయ సాగు, తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన జలహారతి మహోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. గోదావరి ఎడమ కాలువ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రను సుజల స్రవంతి ద్వారా సస్యశ్యామలం చేయడానికి చేపట్టిన ఈ ఘట్టంపై ముఖ్యమంత్రికి ఎలమంచిలి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఎలమంచిలి నియోజకవర్గానికి సుజల స్రవంతి ద్వారా అందే సాగునీరు, తాగునీటి ప్రయోజనాలు, ఆయకట్టు స్థిరీకరణపై ముఖ్యమంత్రి చంద్రబాబుకి విన్నవించారు.

## వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహ మూర్తి నాయకత్వంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వందమంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, పార్టీ నాయకులు లోడగల చంద్ర రావు, ఎలమంచిలి తాతబాబు, బచ్చల రాజు, జనపరెడ్డి శేషారత్నం, గొర్ల నాగ తో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## నక్కపల్లిలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

( నక్కపల్లి, ప్రభాతవార్త )




రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ పుట్టినరోజు వేడుకలను నక్కపల్లిలో మెగా అభిమాను లు ఘనంగా నిర్వహించారు. మీగడ సత్యనారాయణ మూర్తి కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జీ గెడ్డం బుజ్జి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి ఫ్యాన్స్ మండల శాఖ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు నానాజీ బ్లూ కలర్ బుజ్జిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు, జనసేన కార్యకర్తలు, సత్తిబాబు లంకా శ్రీనివాసరావు, కర్రి నానాజీ, ముద్దా పెద్ద బాబ్జీ, వెలగా సుధాకర్, దేవవరపు రఘు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభ హాజరయ్యే వారికి భోజనాలు ఏర్పాట్లు

(నక్కపల్లి,ప్రభాతవార్త)



పాయకరావుపేటలో జరిగే ముఖ్యమంత్రి సభకు వెళ్లే ప్రజల కోసం నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద భోజనాలు, వాటర్ బాటిల్స్, స్నాక్స్ ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను తహ శీల్దార్ చిన్ని కృష్ణ, ఎంపీడీవో కే చలపతిరావు, ఏవో దెందుకూరి సీతారామ రాజుతోపాటు పలువురు మండల స్థాయి అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు.


**ఫారం INC - 26**

(2014 కంపెనీలు (పొందుపరచిన ) నియమావళి యొక్క 30వ నియమము ననుసరించి)
ఒక రాష్ట్రము నుండి మరొక రాష్ట్రమునకు రిజిస్టర్డ్ కార్యాలయం
మార్పుటకు వార్తాపత్రికలో ప్రచురించవలసిన ప్రకటన
కేంద్ర ప్రభుత్వ సదరన్ రీజియన్ బెంచ్, ఆంధ్రప్రదేశ్ సమక్షం
2013 కంపెనీల చట్టం 13(4) సెక్షన్ మరియు 2014 కంపెనీల (పొందుపరచిన ) నియమావళి యొక్క 30(6) (a) లకు సంబంధించిన అంశము.
మరియు
మెసర్స్ వశిష్ఠ ఫార్మా కెమ్ ప్రైవేట్ లిమిటెడ్
( CIN: U24297AP2015PTC096994)
రిజిస్టర్డ్ కార్యాలయం: 27B1, 27B2, 27B13, 27B14 APSEZ, డీనోటిఫైడ్ ఏరియా, అచ్యుతాపురం, రాంబిల్లి, విశాఖపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్, ఇండియా-531061 వారికి సంబంధించిన అంశము

కంపెని తమ రిజిస్టర్డ్ కార్యాలయంను " ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రం" నకు మార్చుటకు 13 మార్చి 2026, శుక్రవారం నిర్వహించిన కంపెని అసాధారణ సర్వ సభ్య సమావేశం నందు ప్రత్యేక తీర్మానం ద్వారా ఆమోదించి కంపెని అసోసియేషన్ మెమొరాండం మార్పునకు ధృవీకరణ కోరుతూ 2013 కంపెనీల చట్టం 13వ సెక్షన్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెని ప్రతిపాదించి నట్లు ఈ ప్రకటన మూలముగా యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయటమైనది. కంపెని రిజిస్టర్డ్ కార్యాలయం మార్పు ప్రతిపాదన పట్ల ప్రభావితమైన ఏ వ్యక్తి అయిన అతని/ఆమె ఆసక్తిని మరియు అతని/ఆమె ఆక్షేపణలు (అభ్యంతరములు) స్వరూపం నకు మద్దతుగా తగిన రుజువులతో పత్రాలను రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్, 2వ ఫ్లోర్, కార్పోరేట్ భవన్, GSI పోస్ట్, తట్టిఅన్నారం, నాగోలు, బండ్లగూడ, హైదరాబాద్-500068 వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు (14) రోజులు లోగా పంపాలి మరియు సదరు కాపీని దరఖాస్తుదారు కంపెని యొక్క దిగువ తెలిపిన రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాకు పంపాలి.
రిజిస్టర్డ్ కార్యాలయం: 27B1, 27B2, 27B13, 27B14 APSEZ, డీనోటిఫైడ్ ఏరియా, అచ్యుతాపురం, రాంబిల్లి, విశాఖపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్, ఇండియా-531061

మెసర్స్ వశిష్ఠ ఫార్మా కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
శ్రీనివాస రాజు కనుమూరి
అదనపు డైరెక్టర్, DIN :02991690
తేదీ:03-09-2026
ప్రదేశం: విశాఖపట్నం

**ఫారం INC - 26**

(2014 కంపెనీలు (పొందుపరచిన ) నియమావళి యొక్క 30వ నియమము ననుసరించి)
ఒక రాష్ట్రము నుండి మరొక రాష్ట్రమునకు రిజిస్టర్డ్ కార్యాలయం
మార్పుటకు వార్తాపత్రికలో ప్రచురించవలసిన ప్రకటన
కేంద్ర ప్రభుత్వ సదరన్ రీజియన్ బెంచ్, ఆంధ్రప్రదేశ్ సమక్షం
2013 కంపెనీల చట్టం 13(4) సెక్షన్ మరియు 2014 కంపెనీల (పొందుపరచిన ) నియమావళి యొక్క 30(6) (a) లకు సంబంధించిన అంశము.
మరియు
మెసర్స్ పొత్తూరి కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
( CIN: U21000AP2025PTC122057 )
రిజిస్టర్డ్ కార్యాలయం: APSEZ, లాలంకోడూరు గ్రామం, 27B3, B4, B11, B12, అచ్యుతాపురం, రాంబిల్లి, విశాఖపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్, ఇండియా-531061 వారికి సంబంధించిన అంశము

కంపెని తమ రిజిస్టర్డ్ కార్యాలయంను " ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రం" నకు మార్చుటకు 13 మార్చి 2026, శుక్రవారం నిర్వహించిన కంపెని అసాధారణ సర్వ సభ్య సమావేశం నందు ప్రత్యేక తీర్మానం ద్వారా ఆమోదించి కంపెని అసోసియేషన్ మెమొరాండం మార్పునకు ధృవీకరణ కోరుతూ 2013 కంపెనీల చట్టం 13వ సెక్షన్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెని ప్రతిపాదించి నట్లు ఈ ప్రకటన మూలముగా యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయటమైనది. కంపెని రిజిస్టర్డ్ కార్యాలయం మార్పు ప్రతిపాదన పట్ల ప్రభావితమైన ఏ వ్యక్తి అయిన అతని/ఆమె ఆసక్తిని మరియు అతని/ఆమె ఆక్షేపణలు (అభ్యంతరములు) స్వరూపం నకు మద్దతుగా తగిన రుజువులతో పత్రాలను రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్, 2వ ఫ్లోర్, కార్పోరేట్ భవన్, GSI పోస్ట్, తట్టిఅన్నారం, నాగోలు, బండ్లగూడ, హైదరాబాద్-500068 వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు (14) రోజులు లోగా పంపాలి మరియు సదరు కాపీని దరఖాస్తుదారు కంపెని యొక్క దిగువ తెలిపిన రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాకు పంపాలి.
రిజిస్టర్డ్ కార్యాలయం : APSEZ, లాలంకోడూరు గ్రామం, 27B3, B4, B11, B12, అచ్యుతాపురం, రాంబిల్లి, విశాఖపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్, ఇండియా-531061

మెసర్స్ పొత్తూరి కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
శ్రీనివాస రాజు కనుమూరి
డైరెక్టర్, DIN :02991690
తేదీ: 03-09-2026
ప్రదేశం: విశాఖపట్నం

# సీఎం చంద్రబాబు పర్యటన దృశ్యమాలిక




## ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేసిన ప్రజలు

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావుపేట పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సభ వేదిక వద్ద ప్రజలకు అభివాదం చేస్తుండగా ఏపీయూడబ్ల్యూజే నాయకత్వంలో అనకాపల్లి జిల్లాలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర రావుతోపాటు జిల్లా కమిటీ సభ్యులు పి .రమేష్, జ్యోతి రాజు, జీవి రమణ, అయినంపూడి రామకృష్ణంరాజు, హాయ్ సత్యనారాయణ తదితరులు కలసి అందజేశారు. ఇదే కాకుండా పలు భూ సమస్యల పైన వింత పత్రాలను అందజేశారు.

## జలహారతికి మాకవరపాలెం టీడీపీ నాయకులు

మాకవరపాలెం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



పోలవరం కాలువ జల హారతి కార్యక్రమానికి మాకరుపాలెం మండలం నుంచి టిడిపి నాయకులు అత్యధిక తరలి వెళ్లారు. ఈ మేరకు బుధవారం మండల టిడిపి అధ్యక్షులు ఆర్వై పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు వబ్బలరెడ్డి గోవింద ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు మహిళా కార్యకర్తలు ప్రజలు తరలి వెళ్లారు.మాకవరపాలెం మండల సముదాయం వద్ద మండలం నుంచి బయలుదేరే ప్రతి బస్సు ఆగి బయలుదేరాయి.మాకవరపాలెం టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు బయలు దేరుతున్న సమయంలో శ్రీకాకుళం టిడిపి ఎమ్మెల్యే గుండు శంకరరావు స్థానిక నాయకులను కలిసి అభినందించారు. టిడిపి నాయకులు వబ్బలరెడ్డి శివ, మళ్ల జైబాబు, సిద్దాబత్తుల శ్రీను, మండల టిడిపి యూత్ అధ్యక్షులు పాశపు సురేష్,వంటకుల శ్రీరామ్మూర్తి, రుత్తల నాని, నానాజీ, తరలివెళ్లినవారిలో ఉన్నారు.

## పేటలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం.. సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు

నక్కపల్లి, ప్రభాతవార్త

గోదావరి జలాలను పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటినందించే కార్యక్రమంలో భాగంగా జల హారతి కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు విజయవంతంగా నిర్వహించడం పట్ల ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి సభను చూసేందుకు ఉదయం నుంచే సభా ప్రాంగానికి కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ నుంచి అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చారు. ప్రధానంగా మహిళలు పెద్ద ఎత్తున ఈ సభకు చేరుకున్నారు. వచ్చిన మహిళలు ఆకుపచ్చని కండువాళ్ళతో సభలో ముఖ్యమంత్రి కి కనిపించారు. సభ 3 గంటలకు ప్రారంభం అవుతుందని భావించిన ప్రజలు 12 గంటలకే సభ వేదిక్కు చేరుకున్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈ సభ విజయవంతం పై బాధ్యత వహించిన ప్రతి ఒక్కరు ఆయా ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు జరక్కుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు ఎక్కడకక్కడ చేశారు. ముఖ్యమంత్రి వచ్చేటప్పుడు వెళ్దాం అనుకొని చాలామంది బస్సుల్లోనే ఉండిపోయారు. పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేసే సమయంలో జల హారతి కార్యక్రమంలో వీక్షించేం దుకు దారి పొడుగునా ముఖ్యమంత్రితో ప్రజలు పరుగులు పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ఎడమ కాలువ వద్ద మంత్రులు అధికారులు నాయకులతో ఫోటోలు దిగారు. అదే సమయంలో అక్కడ ఉన్న అదే సమయంలో అక్కడ ఉన్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రితో ఫోటో దిగేందుకు ముఖ్యమంత్రి ని అడగ్గా స్పందించిన ఆయన పిలిచి ఫోటో ఇచ్చారు. పోలవరం కాలువ ద్వారా నీటి విడుదల చేసే ప్రదేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకునేందుకు టాప్ లేని జీప్ పై వెళుతుండగా దారి పొడుగునా వేలాది మంది చిన్నారులు కోలాటాలు దింసా నృత్యాలు శక్తి వేషాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ ప్రదర్శన తిలకిస్తూ చివరి వరకు చప్పట్లు కొడుతూ ముందుకు సాగారు.పోలవరం ఎడమ కాలువ ఇరువైపులా ఉన్న మహిళలు నీటిని విడుదల చేస్తున్న సందర్భంలో చేతుల పువ్వులు పట్టుకొని నీటిలో విడిచి పెట్టారు. అక్కడినుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు పి ఎల్ పురం వద్ద ఉన్న సభ వేదిక వద్దకు చేరుకున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు

నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లాలో ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలంలో బుధవారం మధ్యాహ్నం జల హారతి కార్యక్రమములో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 06.00 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా వాయు మార్గంలో బయలుదేరి వెళ్లారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, పలువురు జిల్లా అధికారులు, మండల నాయకులు హెలిపాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘనంగా వీడ్కోలు పలికారు.

## రాంబిల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

(రాంబిల్లి సెప్టెంబర్ 02 ప్రభాతవార్త)



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను రాంబిల్లి టీ ట్రైపు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌పై తమకున్న అభిమానం, ప్రేమ, ఆప్యాయతను అభిమానులు చాటుకున్నారు. ఆయన ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### వెంకటాపురం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం

(రాంబిల్లి సెప్టెంబరు 02 ప్రభాతవార్త)



సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల సందర్భంగా బీసీటీ–కేవీకే ఆధ్వర్యంలో వెంకటపురం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఎస్.మీనాక్షి పాల్గొని పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం ఎందుకు తీసుకోవాలి, రోజువారీ ఆహారంలో ఎలాంటి పోషక పదార్థాలను చేర్చుకోవాలి, సమతుల్య ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి అనే అంశాలను ఆమె వివరించారు. ముఖ్యంగా స్థానికంగా సులభంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వినియోగించడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని సూచిస్తూ, పోషకాహారంపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్సులు వితరణ

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని రాజయ్యపేట ఎలిమెంటరీ పాఠశాలకు మల్టీ సౌండ్ బాక్స్‌లను జనసేన పార్టీ నాయకులు పిక్కి స్వామి పాఠశాల ఉపాధ్యాయులు సన్యాసిరావుకు అందజేశారు.

## పవన్ జన్మదినం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

బుచ్చయ్య పేట సెప్టెంబర్ 02 ప్రభాతవార్త



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని వడ్డాదిలో వి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కేర్, వై.నాయుడు సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్‌కుమార్, చోడవరం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు జెర్రిపోతుల నానాజీ శిబిరాన్ని ప్రారంభించారు.పరిసర గ్రామాలకు చెందిన సుమారు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత బస్సు సౌకర్యంతో ఆసుపత్రికి తరలించి, ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేదలకు అండగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సేవలను గ్రామస్తులు అభినందించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం తెలిపిన మోరంపూడి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువకు జలహారతి కార్యక్ర మంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హెలికా ప్టర్ వద్ద మర్యాదపూర్వకంగా యంగ్ ప్రొఫెషనల్ జయరాం మోరంపూడి కలసి స్వాగతం పలికారు.

## వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు ..భారీగా అన్న సమారాధన

(నక్కపల్లి, ప్రభాతవార్త)



దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం వద్ద రాష్ట్ర పార్టీ కార్యదర్శి, దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ నాయకత్వంలో ఘనంగా నివాళులర్పించారు. వందలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు నడుమ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈనాటికి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎన్నటికీ



ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రజలు మర్చిపోరని చిరస్థాయిలో గుండెల్లో ఉంచుకుంటారని రామకృష్ణ అన్నారు. ఏర్పాటుచేసిన అన్న సమ రాధన కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొని అన్న ప్రసాదా లను స్వీకరిం చారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు తో పాటు జిల్లా, మండల పార్టీ నాయకులు కాకర వెంకట్రావు, వీసం రాజు,పొడగట్ల వెంకటేశ్వరరావు, సాదిరెడ్డి శ్రీను, భార్గవ్, ఎల్లేటి సత్యనారాయణ, గంట తిరుపతిరావు, గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, ఎరుపల్లి శ్రీను, ముద్ద శ్రీను, ఎలమంచిలి చందు, దేవరపు వెంకట సత్తయ్య, పిక్కి తాతయ్యలు ఉన్నారు.

3skl13:3skl13.qxd 02-09-2026 21:36 Page 1



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కొత్తూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :

కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త బామిడి రాజు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుంచాలపేటలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో కొత్తూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత విజయాన్ని అందించాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసీ వరప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు అగతముడి మాధవరావు, అగతముడి అరుణ్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ మాతల గాంధీ, లోతుగడ్డ భగవాన్, శ్రీనునాయుడు, కోయిలపు శ్రీనివాసరావు, కమలాకర్‌రావు, అరబోల్ దశరథ్, కోటి, బరి గోవింద్, భాస్కర్, పిండి రామారావు, తిరుపతి, ఆనంద్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి



కంచిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

ఉమ్మడి ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్సార్ బడుగుల బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కంచిలి రైల్వే స్టేషన్ దగ్గరలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి హయాంలో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి వారి హృదయాల్లో దైవంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షీ కృష్ణారావు,ఇప్పిలి కృష్ణారావు, గుమ్మడి రామదాస్, వజ్జ మృత్యుంజయం, కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు, సురేష్, కార్యక్రమములో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ సమీపంలో భారీ కొండ చిలువ హతం



సీతంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

సీతంపేట ఐటిడిఏ సమీపంలో సివిల్ సప్లై గోదాం ఎదురుగా రోడ్డు ప్రక్కన భారీ కొండచిలువ హతమై పడి ఉంది. ఎనిమిది అడుగులు పొడవు ఉన్న ఈ కొండచిలువ ఏదో ఆహారం తినే కదల్లేని స్థితిలో అడవి ప్రాంతం నుండి రోడ్డు దాటుతుండగా రాత్రి సమయంలో అటుగా వెళుతున్న వారు ఎవరో కొండ చిలువను హతమరిచి రోడ్డు మీద పడి వేసినట్లు తెలుస్తోంది. గతంలో ఇదే ప్రాంతంలో కొండచిలువ హతమార్చారు. ఈ ప్రాంతంలో తరచూ కొండచిలువ సంచరిస్తుండడంతో ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారు భయాందోళన చెందుతున్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన సురేఖ



కవిటి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

తిరుపతిలో జరిగిన అండర్ 17 కబడ్డీ జూనియర్ విభాగంలో ఛాంపియన్‌షిప్ పోటీల్లో దుమ్ము సురేఖ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇందులో సురేఖ చక్కని ప్రతిభ కనబరిచి అందరి మన్ననలు పొందింది. సురేఖ కవిటి మండలం పెద్ద కపాసుకుద్దిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. పోటీల నుంచి విజేతగా తిరిగివచ్చిన దుమ్ము సురేఖకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థిని సురేఖకు దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు రాంబాబు మహేష్ చౌదరి తిరుపతిరావు భాస్కరరావు, ఎలిజిబెత్ నాతోపాటు పలువురు ఉపాధ్యాయులు స్థానిక విలేఖరి దేవరాజు దుమ్ము నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై సంచరిస్తున్న ఆవులు గోశాలకు తరలింపు



రాజాం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

రాజాం మున్సిపాలిటీలో చాలా రోజులు నుంచి పశువులు రహదారులపై సంచరిస్తూ వాహనదారులు స్థానికులు చాలా ఇబ్బందులు పడేవారు. అలాగే వీటి వలన వాహనదారులు చాలా ప్రమాదాలు బారిన పడ్డారు. ఈ విషయంపై పలు దిన పత్రికల్లో ప్రచురితమయ్యాయి. దీనికి స్పందించిన మున్సిపల్, పోలీస్ శాఖ సంబంధించిన అధికారులు సంయుక్తంగా కలిసి మున్సిపాలిటీలో పశువులు యజమానులకు ముందస్తుగా ప్రచార సాధనాలు సహాయంతో తెలియజేశారు. కానీ కొంతమంది మాత్రం ఈ విషయాన్ని గ్రహించక పశువులను మళ్లీ యధావిధిగా రహదారులపై విడిచిపెట్టడం చేశారు. వెంటనే అధికారులు స్పందించి పట్టుబడిన పశువులను బంధించి వాహనాల సహాయంతో సింహాచలం గోశాలకు తరలించారు. ఈ విధంగా చేయడంతో అధికారులు తీరుపై స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## వరి గట్లపై కంది సాగుతో అదనపు ఆదాయం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

ఖరీఫ్‌లో వరి సాగు చేసే రైతులు వరిగట్లపై కంది, కూరగాయలు సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందవచ్చని టెక్కలి డివిజన్ ఇంచార్జి ఏ.డి.ఏ నర్సిపురం శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని భావనపాడులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గట్లపై కంది, కూరగాయల సాగుతో అదనపు ఆదాయంతో బాటు ఆరోగ్యవంతమైన కందిపప్పు, కూరగాయలు రైతులు స్వయంగా పండించి వినియోగించుకునే సౌకర్యం ఉంటుందన్నారు. సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు, వి.ఏ.ఏ ప్రధాన శివకుమార్, పంచాయతీ కార్యదర్శి పి.ఎస్.రాజు, ఉపాధ్యాయులు అప్పలనాయుడు, హేమశ్రీ గ్రామపెద్దలు గ్రామ పెద్దలు కారాడ మురళీకృష్ణ, అల్లుపల్లి పోతయ్య, బై తులసీదాస్, కారాడ పరమేష్, గొరకల ఆదినారాయణ, అడ్ల దానేష్, అడ్ల ఎర్రయ్య, బుడ్డా భీమారావు, సాహుకారి హేమారావు మొదలుగువారు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కోటబొమ్మాళి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలో జనసేన నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు, కార్య కర్తలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలో గల దంత గ్రామానికి చెందిన జనసేన నాయకులు నక్క సోమేశ్వరరావు, లండ పవన్కుమార్, మెండ రామక్రిష్ణ, రామారావు, సాయిరాం గ్రామంలో ఉన్న ఎంపీయుపీ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్



వీరఘట్టం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కొలువై ఉన్న జనహృదయ నేత వైయస్సార్ అని మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్, వైకాపా యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు అన్నారు. బుధవారం మండలంలోని తెట్టంగి గ్రామంలో వైఎసఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. పేదవాడి ఇంట్లో వెలుగులు నింపి, సంక్షేమ పథకాల సృష్టి కర్తగా, ఆ మోములో తుదిశ్వాస వరకు చెరగని చిరునవ్వుతో వైయస్సార్ మెలిగారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నమునాయుడు మాజీ వైస్ ప్రెసిడెంట్ పొట్నూరు పరిశినాయుడు మాజీ సర్పంచి ప్రతినిధి ఆలజింగి ఏలియా, కృష్ణం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



వీరఘట్టం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

ఉద్యోగ విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ చేసిన ఉప ఎంపీడీవో సిహెచ్ శంకర్రావు, ఆఫీస్ సబార్డినేట్ వి.ఉమాశంకర్ రావుకు జరిగిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ ఉద్యోగికైనా పదవి విరమణ అనేది తప్పనిసరి అని ఆయన చెబుతూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన రోజుల్లో వారు ప్రజలకు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఎంపీడీవో బి.వెంకటరమణ మాట్లాడుతూ వీరి ఇరువురు మండ ప్రజా పరిషత్ కార్యాలయానికి తగిన గుర్తింపు తీసుకువచ్చారని, ప్రజలతో మమేకమై వారి మన్ననలు అందుకున్నారని ఆయన కొనియాడారు. ఏవో రజనీకాంత్, సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, టైపిస్టు ఆఫీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువత గుండెల్లో ధైర్యం నింపిన నాయకుడు పవన్ కళ్యాణ్



ఆమదాలవలస, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

రాజకీయాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ ప్రభంజనమని ఆముదాలవలస జనసేన నియోజవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్రావు అన్నారు. జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రిడ్జి డౌన్ నుంచి కృష్ణాపురం వరకు వేలాది మంది యువత, జనసేన నాయకులు, కార్యకర్తలతో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని పేడాడ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ లక్ష్యం ఉన్నవాడు ఆగకూడదని, ఆశయం ఉన్నవాడు తగ్గకూడదని పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం యువతకు చెప్పే గొప్ప సందేశం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు, సరుబుజ్జిల జనసేన మండల నాయకులు పైడి మురళీమోహన్, పట్టణ నాయకులు డాక్టర్ పైడి నరేష్ కుమార్, ఎస్ గణేష్, బగాధి తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పాలనలోనే సంక్షేమానికి పెద్దపీట



పలాస, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలను విస్తృతంగా అందించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లుగా గ్రామాల్లో అర్హులైన అనేక మందికి కొత్త పెన్షన్లు అందడం లేదని అప్పలరాజు ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో 108,104 సేవలు,ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం పారిశ్రామిక పార్క్, రిమ్స్, మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ, వంశధార ఫేజ్-2, హిరమండలం రిజర్వాయర్ వంటి అభివృద్ధి పనులకు వైఎస్సార్ హయాంలోనే ప్రాధాన్యత లభించిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని ఆయన తప్పుబట్టారు. వైఎస్సార్, జగన్ ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తించాలని కోరారు. వైఎస్సార్ ఆశయాలే స్ఫూర్తిగా పేదలు,రైతులు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం వైసీపీ నిరంతరం పోరాడుతుందని మాజీమంత్రి అప్పలరాజు పేర్కొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత వైయస్సార్



ఆమదాలవలస, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననాయకుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ శేఖర్ రెడ్డి అని ఆయన ఆశయానికి అనుగుణంగా నిరంతరం పని చేస్తానని ఇంచార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం జననేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైసీపీ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ నేతృత్వంలో అనంతరం రాజశేఖర రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పిటిసి బెండి గోవిందరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, గురుగుబెల్లి శ్రీనివాసరావు,ఎన్ని రామచంద్రరావు, దుంపల శ్యామలరావు,కూటికుప్పల సన్యాసిరావు,గురుగుబెల్లి అప్పలనాయుడు,బొడ్డేపల్లి రాజు,పొన్నాడ చిన్నారావు, సంపదరావు రామారావు, మామిడి రమేష్, కృష్ణ, చింతాడ వెంకటరమణ, కార్యకర్తలు, వైఎసఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## సీతంపేటలో విద్యుత్ భద్రత దినోత్సవ ర్యాలీ



సీతంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన సీతంపేటలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ భద్రత దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల రెండో తేదీన విద్యుత్ భద్రత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ గొర్ల నీలిమ తెలిపారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం నుంచి దోనుబయ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యుత్ నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకి ఆహ్వానం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

ఈ నెల 4 శుక్రవారం జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకి హాజరు కావాలని ఇచ్చాపురం నియోజకవర్గ తెలుగుదేశం యాదవ నాయకులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్, ఆమదాలవలస పలాస ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గౌతు శిరీషలకు ఆహ్వానపత్రాలు అందజేశారు. కవిటి మండలం ప్రగడపుట్టుగలో నిర్వహిస్తున్న వేడుకలలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాలీన ఢిల్లీ, పట్టణ అధ్యక్షుడు పత్రి తవిటయ్య, మాజీ కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్, కొర్రాయి ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పసుపు రంగుకు మారితే జింకును చల్లుకోవాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

వరి పంటలో లేత ఆకులు పసుపు రంగులో మారినట్లు ఉంటే జింకు 20 కేజీలు ఒక ఎకరాలకు ఇసుకలో కలిపి చల్లుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు అన్నారు. ఆయన బుధవారం మండలంలో గల పెద్దబమ్మిడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గ్రామాల్లో వరి సాగు పిలకలు పెట్టే దశలో ఉన్నందున యూరియా, పోటాష్ వేసుకోవడం వలన పిలకలు సమృద్ధిగా పెట్టి చీడపీడలను తట్టుకునే శక్తి ఉంటుందని కనుక యూరియా, పోటాష్ వేసుకోవాలని రైతులకు సూచించారు. వీఏఏ ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను టెక్కలి నియోజకవర్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి కణితి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహన పత్రాలు ఖచ్చితంగా ఉండాల్సిందే



వీరఘట్టం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కచ్చితంగా ఉండి తీరాల్సిందేనని ఎస్సై షణ్ముఖరావు అన్నారు. బుధవారం మరియు జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు సంబం ధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని ఆయన సూచించారు.


## విబిజి రాంజీ పథకంపై అవగాహన



సంతకవిటి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

గరికపాడు, కె.ఎస్.పేట గ్రామంలో వి బి జి రాంజీ పథకంపై వేతన దారులకు బుధవారం ఏపీవో హరినాథ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పథకం ద్వారా ఏడాదికి కల్పించే పని దినాలను వివరించారు. ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఘనంగా వినాయక చవితి శుభారంభ ప్రతిష్ఠ



కంచిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

కంచిలి చేపల మార్కెట్ వద్ద వినాయక చవితి సందర్భంగా గణపతి ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా చేపల మార్కెట్‌కు చెందిన యువకులు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా బుధవారం ఉదయం వేదమంత్రాలు, పూజా కార్యక్రమాల నడుమ వినాయకుని ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు, మార్కెట్ వాసులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సంవత్సరంన్నర పిల్లలకు టీకాలు వేయించాలి



జలుమూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

జలుమూరు పీహెచ్సీ పరిధిలోని సంవత్సరంన్నర లోపు పిల్లలకు టీకాలు వేయించాలని వైద్యాధికారి గొలివి సుజాత పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ నెలలో మొదటి, రెండవ బుధవారాలు, అదేవిధంగా మొదటి, రెండవ శనివారాలు టీకాలు వేస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపినట్లు హెచ్ ఎస్ ఓ చిన రాజులు తెలిపారు. గంగాధరపేట పరిసర ప్రాంతాలలో ఉన్నవారికి ఆరోగ్య పరిరక్షణ గురించి తెలిపినట్లు హెచఎస్ చిన రాజులు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మా త్యాగాలకు ప్రతిఫలం ఇదేనా?

### ఆలయాలకు స్థల కేటాయింపులో విష్ణుచక్రం గ్రామస్తులు ఆందోళన



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

మూలపేట పోర్టుకు మా గ్రామాన్ని, భూములను ఇచ్చి త్యాగాలు చేస్తే ప్రతిఫలం ఇదేనా అంటూ నిర్వాసిత గ్రామమైన విష్ణుచక్రం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మా గ్రామానికి ఆలయాల స్థల కేటాయింపులో జరిగిన అన్యాయంపై తహసిల్దార్ హేమ సుందరావును విష్ణుచక్రం గ్రామానికి చెందిన నిర్వాసితులు బుధవారం నిలదీశారు. మా గ్రామంలో ఉన్న ఏడు ఆలయాలకు పునరావాస కాలనీలో చెరువు గట్టును ఎలా కేటాయించారని నిర్వాసితులు ప్రశ్నించారు. దీనికి తోడు చెరువు గట్టు పైన విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఉన్నాయని ఇక్కడ నిర్మాణాలు చేస్తే ప్రమాదాలు జరుగుతాయని, దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని అన్నారు. ఆలయాలకు కేటాయించిన 13 సెంట్లు స్థలాన్ని చూపించాలని గ్రామస్తులు కోరారు. పార్కుకు కేటాయించిన స్థలంలో మూలపేట నిర్వాసితులకు ఏ విధంగా ఆలయాలకు స్థలాన్ని ఇచ్చారో మిగిలిన స్థలంలో మాకు కూడా అక్కడే ఇవ్వాలని కోరారు. పునరావాస కాలనీకి వచ్చి 17 నెలలు అవుతున్న ఆలయాలకు సంబంధించిన పరిహారం డబ్బులు ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అడిగారు. రచ్చబండ నిర్మాణానికి కాలనీలోనే రెండు సెంటు స్థలాన్ని ఇవ్వాలని కోరారు. మా త్యాగాలను గుర్తించి మా సమస్యలు పరిష్కరించాలని విష్ణు చక్రం గ్రామానికి చెందిన నిర్వాసితులు కోరారు.

## వెలిగొండ ప్రాజెక్టు చారిత్రాత్మక ఘట్టం



రణస్థలం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

గత మూడు దశాబ్దాలుగా ఏపీ ప్రజలు ఎదురుచూస్తున్న మహా స్వప్నం వెలిగొండ ప్రాజెక్టు సాకారం అవుతున్న ఈ శుభదినం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము అన్నారు. అభివృద్ధి విషయంలో ఏపీను దేశానికే అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప పరిసర ప్రాంతాల్లో సాగునీటి కష్టాలను తీర్చేలా కృష్ణా జలాలు ప్రవహించడంతో వ్యవసాయం, అభివృద్ధికి కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని తెలిపారు.

## న్యాయవాదులకు ప్రొటెక్ట్ యాక్ట్ అమలు చేయాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడుల నిర్మూలన కోసం న్యాయవాదుల ప్రొటెక్ట్ యాక్ట్ అమలు చేయాలని స్థానిక న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ న్యాయవాదులమంతా విధులను బహిష్కరిస్తున్నామని తెలిపారు. ఇటీవల మన రాష్ట్రంలో ఒక న్యాయవాది తరపు పార్టీ కేసు గెలవడంతో అపోజిషన్ వ్యక్తి సంబంధిత న్యాయవాదిపై దాడిచేయటం పరిపాటి అయిందని, ఈ విధానాన్ని రూపుమాపాలన్నారు దీని కోసమే న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లోకి తేవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాధులు పూజారి వాసుదేవరావు, దుంపల నరసింహమూర్తి, బమ్మిడి జీవన్, వాన నేతాజీ, తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

స్థానిక రైల్వే స్టేషన్ వద్ద రెండున్నర కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను టౌన్ ఎస్ఐ ఎం.ముకుందరావు అరెస్ట్ చేసినట్లు సిఐ ఎం.చిన్నంనాయుడు విలేకరుల సమావేశంలో చెప్పారు. తమిళనాడుకి చెందిన మరియా కిల్ బెర్ట్ రాజశేఖర్ అనే 19 ఏళ్ల యువకుడు మరో 15 ఏళ్ల మైనర్ బాలుడుతో కలిసి ఒడిశా నుంచి గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. తమిళనాడు ఫలని బై పాస్‌కి చెందిన కాళిదాసు వద్ద ఒప్పందం కుదుర్చుకుని ఒడిశా బలియగూడా హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న రామస్వామి దగ్గర 25వేల రూపాయలకి కొని కిలోకి 5వేలు రూపాయలు చొప్పున కిరాయికి తరలిస్తుండగా అరెస్ట్ చేసి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితులలో ఒకరు మైనర్ కావడంతో జువైనల్ కోర్టులో హాజరు పరచునున్నట్లు చెప్పారు. మరో నిందితుడుని సోంపేట కోర్టులో హాజరు పరచనున్నట్లు చెప్పారు.

## సీతయ్య ఫౌండేషన్‌కు ఫిజియోథెరపీ వీల్‌చైర్ల అందజేత



కంచిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

అర్జునాపురం గ్రామ యువత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వినూత్నంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా ఏర్పాటు చేసిన సీతయ్య ఫౌండేషన్‌లోని ఫిజియోథెరపీ కేంద్రానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులు చికిత్స పొందుతున్నారు. వీరిలో నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొనేవారు, వృద్ధులు, శారీరక వైకల్యంతో బాధపడుతున్న వారికి వీల్‌చైర్లు ఎంతో అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన అర్జునాపురం యువత తమ వంతు సామాజిక బాధ్యతగా వీల్‌చైర్లను ఫౌండేషన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంటీఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డెపు కామేష్ రెడ్డి, సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోహన్, రమేష్, యువత దుర్గాసి రవి, బాకి రుషి, నాగరాజు, బుడ్డెపు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మండలంలోని సంతబొమ్మాళి, నౌపడ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి పాలన సువర్ణ యుగమని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంత రెడ్డి, వైఎసఆర్సిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ కెళ్ళి జగన్నాయకులు, వైఎసఆర్సిపి నాయకులు బి.మోహన్ రెడ్డి, మేరుగు అప్పారావు, కోత సతీష్, ఎల్.రాములు, బి.సుధాకర్, పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్.రామిరెడ్డి, వాడరేవు రవికుమార్, అప్పలనాయుడు, కే.నాగరాజు, తదితరులు ఉన్నారు.

# మధుమేహానికి రెండు పార్శ్వాలు



మధుమేహం టైప్ డయాబెటిస్ స్త్రీ, పురుష లిద్దరినీ ఒకే రకంగా బాధించవు. దాని వలన కలిగే ప్రభావాలు వేర్వేరుగా ఉంటాయి. లింగ భేదాన్ని బట్టి వారి కొచ్చే ఆరోగ్య సమస్యలకు వేర్వేరు డయాబెటిస్ నిర్ధారణ తర్వాత మహిళలు మానసిక ఆరోగ్య సమస్యలకు ఎక్కువగా గురవుతుండగా, పురుషుల్లో గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధుల ముప్పు అధికంగా ఉన్నట్లు ఒక తాజా అధ్యయనం తేల్చి చెప్పింది. మరోవైపు, పురుషుల్లో గుండె సంబంధిత వ్యాధులు (కార్డియో వాస్కులర్), కిడ్నీ వైఫల్యం (ఎండ్ స్టేజ్ రీనల్ డిసీజ్), అధిక రక్త పోటు (హైపర్ టెన్షన్) వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యాయి. అంతే కాకుండా, మహిళలతో పోలిస్తే పురుషుల్లో ఈ సమస్యలు తక్కువ వయసులోనే బయటపడుతున్నట్లు గుర్తించారు. అయితే స్త్రీ, పురుషులిద్దరి లోనూ సాధారణంగా కనిపించిన సమస్య అధిక రక్తపోటు కావడం గమనార్హం. ఈ అధ్యయనం ప్రకారం, డయాబెటిస్ నిర్ధారణ తర్వాత మహిళలు మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. మగ వారితో పోలిస్తే (5.3 ), మహిళల్లో (8.1 ) ఈ సమస్యలు అధికంగా కనిపించాయి. వారు ఆరోగ్య సేవలను ఎక్కువగా వినియోగిం చడం, దీర్ఘకాలిక మందులు వాడటం కూడా ఈ నిర్ధారణ రేట్లు పెరగడానికి ఒక కారణం కావొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రముఖ అంతర్జాతీయ సైన్స్ జర్నల్ 'ప్లాస్ మెడిసిన్'లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమ య్యాయి. లండన్‌లోని క్వీన్ మేరీ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం చేపట్టారు. ఇందుకోసం 2010 నుంచి 2020 మధ్య యూకేలో టైప్ 2 డయాబెటిస్ బారినపడిన 28,720 మంది ఆరోగ్య రికార్డులను విశ్లేషించారు. వ్యాధి నిర్ధారణ అయిన కొన్నేళ్లలో వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. చివరాఖకి ఈ అధ్యయనం తేల్చిందేమిటంటే డయాబెటిస్‌కు మానసిక ఆరోగ్య సమస్యలు తోడైతే, అది స్త్రీ, పురుషులిద్దరి లోనూ అకాల మరణాలకు దారితీస్తుందని పరిశోధకులు తీవ్రంగా హెచ్చరిం చారు. ఈ ఫలితాల నేపథ్యంలో, డయాబెటిస్ చికిత్సా విధానాల్లో వయసు, లింగ భేదాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు సిఫార్సు చేస్తున్నారు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న మహిళలకు మానసిక ఆరోగ్యంపై స్క్రీనింగ్ చేయాలి, పురుషుల్లో గుండె, కిడ్నీల ఆరోగ్యంపై మరింత నిశితంగా పర్య వేక్షించాల్సి ఉంటుంది. ◻

# ఏడ్చారని.. భ్రమలో పెట్టద్దు!




ఏదైనా కావాలి అని పిల్లలు ఏడవడం ఆలస్యం.. 'అమ్మమ్మా.. వద్దమ్మా' అని బతిమాలేస్తాం. అన్నం తిన్ననో మరింకెలాగో మొండికేస్తే చాలు కోరిందల్లా తెచ్చి చేతిలోపెడతాం. ఇలాగైతే వాటి విలువ వాళ్లకెలా తెలుస్తుంది? కాబట్టి.. కిందపడో ఏదైనా గాయం తగిలో ఏడుస్తుంటే వాళ్ల ధ్యాస మళ్లించాలినసందే. బుజ్జగించి ఏడుపు ఆపేలా చూడాల్సిందే. వద్దన్న పనిచేసో.. లేదన్న వస్తువు కావాలనో ఏడుస్తోంటే మాత్రం వాళ్లనలా వదిలేయండి. మనసు చివుక్కుమన్నా.. ఆ గోలకి తల నొప్పి వచ్చినా పట్టించుకోవద్దు. అప్పుడే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం, తమని తాము సంభాళించుకోవడం వంటివి పిల్లలకు తెలుస్తాయి. అలాగే ప్రతి చిన్నదానికీ ఏడుపే పరిష్కారం కాదని తెలుస్తుంది. ఇక అలక! వాళ్లకి వాళ్ల హాని తలపెట్టుకోవడం, ఇంట్లో వస్తువు లను పగులుకొట్టడం వంటివి చేయనంతవరకూ దాన్నీ పట్టించుకోవాల్సిన పనిలేదు. అలాగని అలా చేస్తే ఇవ్వమనీ కాదు. వారించాలి, ఆపడానికి ప్రయత్నించాలి. అంతేకానీ అడిగింది ఇవొవ్వద్దు. అలాకాకుండా అన్నం తినకున్నా, మాట్లాడకుండా కూర్చున్నా, కిందపడి ఏడుస్తున్నా పట్టించుకోవద్దు. లేదంటే 'ఇలా చేస్తేనే కావాల్సినవి వస్తా'యన్న భ్రమలోకి వెళ్లిపోతారు. తీరా పెద్దయ్యాక మార్చా లన్నా కష్టమే కాబట్టి, వదిలేయండి. అంతకుముందు ఇస్తానన్నవీ ఇవ్వొద్దు. అప్పుడు గోలచేస్తే అడిగినవి రాకపోగా.. వచ్చేవీ దక్కకుండా పోతాయని అర్థమవుతుంది.

# ఇంటి తోట కోసం..

ఆరోగ్య కారణాల రీత్యా నేడు అందరి ఇళ్లలో మిద్దెతోటలు, బాల్కనీ తోటలంటూ చాలా మొక్కలను పెంచుతున్నారు. వీటిలో కొన్ని ఆలంకరణ కోసం అయితే, మరికొన్ని ఆరోగ్యం కోసం. మనల్ని సంరక్షించే ఈ మొక్కలు ఆరోగ్యంగానే ఉన్నాయా..! అని ఎప్పుడైనా ఆలోచించారా? వాటిని కాపాడేందుకు సహజ ఎరువులను ఇంట్లోనే ఎలాతయారు చేసుకోవాలో తెలుసుకుందామా.. !

**అరటి తొక్కల నీళ్లు..** మన ఇంట్లో అరటి పండ్లు తిన్న తొక్కలను ముక్కలుగా కోసి ఒక బకెట్ లేదా బాటిల్‌లో వేసి నిండుగా నీటిని నింపాలి. వీటిని ఒక రాత్రంతా నిల్వ చేసి మరుసటి రోజు మొక్కలపై పిచికారీ చేసినా.. మొక్క ఉండే కుండీలో వేసినా అవి ఆరోగ్యంగాపెరుగుతాయి. క్రిమికీటకాలు దరిచేరవు.

**నిమ్మనీరు..** ఇంట్లో వాడేసిన నిమ్మ చెక్కలను బకెట్‌లో వేసి రెండురోజుల తరవాత తొక్కలను వడకట్టాలి. ఈ నీటిని మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వల్ల నేలలో పిహెచ్ స్థాయులు స్థిరంగా ఉంటాయి. వేర్లకు పురుగు పట్టకుండా మొక్కలను కాపాడుతుంది. నిమ్మకి బదులు నారింజ తొక్కలను కూడా వాడవచ్చు. ◻



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

# వ్యథ ప్రేమవేరు జీవితం వేరు !

**ప్రశ్న :** నాకు 28 ఏళ్లు. బెంగళూరులోని ఓ మల్టీనేషనల్ కంపెనీలో ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తున్నాను. మా కంపెనీలో పనిచేసే వ్యక్తిని ప్రేమించాను. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించు కున్నాం. కులం వేరు కావడంతో మొదట మా తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పినా, తరువాత అంగీకరించారు. అయితే అతనిది విచ్ఛిన్న కుటుంబం. అతని తల్లి భర్తను వదిలి మరొక వ్యక్తితో వెళ్లి, తరువాత అతడిని కూడా వదిలేసింది. ప్రస్తుతం ఒంటరిగా ఉంటోంది. అతని తమ్ముడు ఓ అత్యాచారం కేసులో నిందితుడని తెలిసింది. అతనికి మద్యం అలవాటు కూడా ఉంది. నేను ఫోన్ సమయానికి లిఫ్ట్ చేయకపోతే పదేపదే ఫోన్ చేసి ఆందోళన చెందుతారు. ఈ విషయాలు తెలిసిన తరువాత అయోమయంగా ఉంది. విచ్ఛిన్న కుటుంబం నుంచి వచ్చిన వారిలో ప్రవర్తనా లోపాలు ఉంటా యని స్నేహితులు చెబుతు న్నారు. ఈ నేపథ్యంలో మంచి సలహా ఇవ్వండి.



- ఒక సోదరి, చిత్తూరు

**జవాబు:** విచ్ఛిన్న కుటుంబంలో పుట్టడం ఎవరి తప్పు కాదు. తల్లిదండ్రుల వైవాహిక జీవితం ఆధారంగా వారి పిల్లల వ్యక్తిత్వాన్ని నిర్ణయించడం సరికాదు. అలాగే తమ్ముడు కేసులో నిందితుడై నందుకు అన్నను తప్పుబట్టలేం. కాబట్టి కుటుంబ నేపథ్యం ఒక్కటే పెళ్లిని తిరస్కరించడానికి కారణం కాకూడదు. అయితే మద్యం అలవాటు, మీ ఫోన్ విషయంలో అతని ప్రవర్తనను మాత్రం నిర్లక్ష్యం చేయకండి. మీరు ఫోన్ ఎత్తకపోతే ఆందోళన చెందడం ప్రేమ కావచ్చు. కానీ పదేపదే ఫోన్ చేయడం, అనుమానించడం, మీ వ్యక్తిగత స్వేచ్ఛను నియంత్రించడం అలవాటుగా మారితే అది హెచ్చరిక. పెళ్లికి ముందు అతని మద్యం అలవాటు ఎంతవరకు ఉందో, కోపం వచ్చినప్పుడు ఎలా ప్రవర్తిస్తాడో, మీ ఉద్యోగం, స్నేహితులు, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాడో తెలుసుకోండి. ఆర్థిక బాధ్యతలు, కుటుంబ సభ్యుల జోక్యం, భవిష్యత్ జీవితం గురించి కూడా స్పష్టంగా మాట్లాడుకోండి. ప్రేమ కంటే ముఖ్యమైనది పరస్పర గౌరవం, నమ్మకం, బాధ్యత. అతను తన అలవాట్లను మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాడా? మీ పరిమితులను గౌరవిస్తున్నాడా? అన్నదే అసలు పరీక్ష. కాబట్టి తొందరగా పెళ్లి నిర్ణయం తీసుకోకుండా కొంతకాలం అతని ప్రవర్తనను గమనించండి. వీలైతే పెళ్లికి ముందు కౌన్సెలింగ్ తీసుకోండి. కుటుంబ నేపథ్యం చూసి ప్రేమను వదులుకోవద్దు. కానీ ప్రేమ పేరుతో కనిపిస్తున్న హెచ్చరికలను కూడా విస్మరించవద్దు. ప్రేమ కంటే జీవితం ముఖ్యం కాబట్టి, పెళ్లికి ముందే జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ◻

# సాయిలీలా విలాసాలు




శిరిడీలో సాయిబాబా నివసించే రోజుల్లోనే ఆయన మహిమలు ఒక్కొక్కటిగా వెలుగు చూశాయి. అయితే ఆయన ఎప్పుడూ కూడా కావాలని తన మహిమలు చూపలేదు. భక్తులను ఆదుకోవడానికి ఆయన చేసిన ప్రయత్నాలే .. లీలా విశేషాలుగా మారాయి. తనని విశ్వసించే భక్తులు ఎక్కడ .. ఎలాంటి పరిస్థితుల్లో వున్నా, వాళ్లని గట్టెక్కిస్తూ వచ్చాడు. అందువల్లనే భక్తులు తమ గ్రామాల్లో .. కాలనీలలో ఆయన ఆలయాలు నిర్మిస్తూ వస్తున్నారు. అలా భక్తుల సంకల్పం కారణంగా నిర్మించిన బాబా ఆలయాలలో ఒకటిగా, ఖివట్టిపర్తిఖి కనిపిస్తుంది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలో ఈ ఆలయం దర్శనమిస్తుంది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి దగ్గరలో ఈ ఆలయం కనిపిస్తుంటుంది. సువిశాలమైన ప్రదేశంలో అందంగా తీర్చిదిద్దబడిన ఆలయంలో బాబా అభయాన్నిస్తూ దర్శనమిస్తూ ఉంటాడు. ప్రశాంతమైన వాతావరణంలో నిర్మించబడిన ఈ ఆలయానికి గ్రామస్తులతో పాటు, ఆ మార్గంలో ప్రయాణించే భక్తులు ఎక్కువగా వస్తుంటారు. బాబా దర్శనం వలన మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా, ఆపదలు .. ఆటంకాలు తొలగిపోతాయని చెబుతుంటారు. ◻

# పుచ్చకాయ మజ్జిగ పులుసు



తయారీ విధానం: ముందుగా పుచ్చకాయలో ఎరుపు రంగు ముక్కలు తరిగి పక్కన పెట్టేయాలి. పైన తెలుపు లేదా ఆకుపచ్చ రంగులో ఉండే ముక్కనే మనం మజ్జిగ పులుసు కోసం వాడతాం. పుచ్చకాయపై చెక్కు తీసేసి కాస్త మీడియం సైజు ముక్కలుగా తరగాలి. దాన్ని కుక్కర్లో వేసి కొంచెం ఉప్పు పసుపు జోడించి ఉడికిం చాలి. ఇప్పుడు మజ్జిగలో అల్లం, పచ్చి మిర్చి, కొబ్బరి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, శనగపిండి, బియ్యప్పిండి, మజ్జిగకు సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ఇందాక ఉడికించిన ముక్కలను చల్లారబెట్టి మజ్జిగలో వేయాలి. కొత్తిమీరను సన్నగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు అన్నీ కలిపిన మజ్జిగను పొయ్యి మీద పెట్టాలి. కాస్త మరుగుతుండగా తరిగిన కొత్తిమీరను వేయాలి. రెండు నిమిషాలు ఆగి పొయ్యి ఆపేయాలి. చిన్న మూకుట్లో కొద్దిగా నూనె వేసి, వేడయ్యాక పోపుగింజలు వేసి చిటపటలాడనివ్వాలి. అందులో ఎండు మిరపకాయలను ముక్కలుగా చేసి వేసి చివర్లో కాస్త ఇంగువ, కరివేపాకు వేయాలి. ఇందాక చేసుకున్న మజ్జిగలో ఈ పోపు వేస్తే పుచ్చకాయ మజ్జిగ పులుసు రెడీ!! ◻

# 'రోమాంచకం' ఒక ఫ్రెష్ లవ్ స్టోరీ: సుమంత్ ప్రభాస్



బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా 'రోమాం చకం', సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా ఈ నెల 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మా మూవీ కోసం ప్రభాస్‌ని కలవడం చాలా హ్యాపీగా అనిపించింది. నా గతం, నా జర్నీ అంతా ఒక్కసారిగా గుర్తుకువచ్చింది. ఆయనను కలిసే ముందు ఒక ఎక్స్ పెక్టేషన్ తో వెళ్లాం. ప్రభాస్‌చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. మన ఫ్యాన్ బాయ్ అనే ప్రేమ ఆయనలో కనిపించింది. మా కుటుంబంలో ఎవరికీ సినిమా నేపథ్యం లేదు. తెలంగాణ నేపథ్యంతో మేమ్ ఫేమస్ అనే సినిమా చేశాను. ఇక్కడి ఆడియెన్స్ బాగా చూశారు. ఆంధ్ర నేపథ్యంతో గోదారిగట్టుపైన సినిమా చేశాను. ఇంజినీ రింగ్ కంప్లీట్ చేసి ఒక స్టార్టప్ కంపెనీ పెట్టాలని ప్రయత్నించే యువకుడిగా ఈ చిత్రంలో కనిపిస్తాడు. ఆ క్యారెక్టర్ క్యూట్‌గా, ఇన్నోసెంట్‌గా ఉంటుంది. రోమాంచకం సినిమా ఆరేళ్ల నుంచి అరవై ఏళ్ల వరకు ఎవరైనా చూసి ఒకేలా ఎంజాయ్ చేస్తారు. ఫ్యామిలీస్‌తో ఫ్రెండ్స్‌తో ఎవరితో అయినా ఈ మూవీని చూడొచ్చు. నేను హీరోగా రెండు సినిమాలు చేసినా డైరెక్టర్ వేణుగోపాల్ గారు ఆయనకు ఈ క్యారెక్టర్ కు ఎలా ఉండాలో అలా మార్చుకునేందుకు ఆర్నెళ్ల వర్క్ షాప్స్ కండక్ట్ చేశారు. ఈ క్యారెక్టర్ లో ఎలా నటించాలి అనేది నాకు ఐడియా ఉంది. కానీ వర్క్ షాప్స్ తో షార్ప్ అయ్యాను. సందీప్ అన్న ఒక అవార్డ్ ఫంక్షన్ లో కలిసి ఒక క్యూట్ స్టోరీ ఉంది నువ్వు విను అన్నారు. ఆయన చెప్పాడంటే తప్పకుండా బాగుంటుందని కథ విన్నాను. వేణు అన్న చెప్పిన నెరేషన్ రెండున్నర గంటలు ఎంజాయ్ చేశాను. సందీప్ అన్న, ప్రణయ్ అన్న బయటకు అలా కనిపిస్తారు కానీ వాళ్లు చాలా స్వీట్ పర్సన్స్. వాళ్లతో ట్రావెల్ అయిన వాళ్లకు తెలుస్తుంది. హ్యాపీగా అనిపించింది. విజయ్ దేవరకొండ అన్న మా మూవీ ప్రీ రిలీజ్ కు రావడం చాలా హ్యాపీగా అనిపించింది.


తెర

# 'బెత్లెహెం కుడుంబ' చిత్రం ప్రిరిలీజ్ ఈవెంట్



నివిన్ పాలీ, మమితా బైజు జంటగా నటించిన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ బెత్లెహెం కుడుంబ యూనిట్. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇటీవల మలయాళంలో విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 4న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నిర్మాత, హీరో ఫహద్ ఫాసిల్ మాట్లాడుతూ. ఈ మధ్యకాలంలో నేను హైదరాబాద్‌కు తరచూ వస్తున్నాను. ఇది నాకు నా సొంత ఊరులా మారింది. ఇక్కడి ప్రేక్షకుల ప్రేమ, అభిమానం నాకు ఎంతగానో సంతోషాన్ని ఇస్తున్నాయి. హీరో నివిన్ పాలీ మాట్లాడుతూ.. ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. తెలుగులో రిలీజ్ అవుతున్న నా ఫస్ట్ ఫిల్మ్. తెలుగు ఆడియన్స్ ముందుకు ఈ సినిమాను తీసుకొ స్తున్న మైత్రీ మూవీ మేకర్స్‌కు ధన్యవాదాలు. నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ.. బెత్లెహెం కుడుం' యూనిట్ ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. నైజాంలో మేము మలయాళం వెర్షన్ రిలీజ్ చేశాము. ఆ మలయాళం వెర్షన్ దాదాపు 60 లక్షలు గ్రాస్ చేసింది. మనకి ఇరుముడిలాగా ఈ సినిమా మలయాళంలో 200 కోట్లు కలెక్ట్ చేసింది. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ.. ఈ సినిమా మలయాళంలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అదే హిట్ ఇక్కడ కూడా కొనసాగుతుందని నమ్ముతున్నాము. డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సినిమా మలయాళం వెర్షన్‌లో అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ గిరీష్ ఏడీ మాట్లాడుతూ.. తెలుగు ఆడియన్స్ అంటే మాకు చాలా గౌరవం. ప్రేమలు సినిమాకు మీరు ఎంతో ప్రేమను ఇచ్చారు. మీకు ఈ సినిమా కూడా నచ్చుతుందని నమ్ముతున్నాను. శ్యామ్ మోహన్ మాట్లాడుతూ..నేను తెలుగులో ఒక సినిమా చేస్తున్నాను.

# 'రంభ ఊర్వశి మేనక'తో హ్యాపీగా నవ్వుకుంటారు: అల్లరి నరేష్



**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**
నాది చాలా ఎంటర్టైనింగ్ ఉండే క్యారెక్టర్. అందరి దగ్గర అప్పులు చేసి ఉంటాడు. తనని ఎవరు ఊర్లో నమ్మరు. అందరూ కొంచెం నెగిటివ్‌గా అనుకునే క్యారెక్టర్. తనకి చాలా కష్టాలు వస్తుంటాయి.

**ఇందులో కామెడీ ఎలా ఉండబోతోంది?**
ఆడియన్స్ కామెడీని చూసే విధానం మారింది. నా బడీ లాంగ్వేజ్ సరిపడే కామెడీని డైరెక్టర్ డిజైన్ చేశారు. అలాగే స్వర్గం, నరకం, ఇంద్రలోకం ఇలాంటి కథలు చూసి చాలా కాలం అయింది. కచ్చితంగా ఆడియన్స్, అలాగే చిన్నపిల్లలు చాలా ఎక్సైట్ అవుతారు. .

**వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి క్యారెక్టర్స్ గురించి?**
శ్రీనివాస్ రెడ్డి గారు, పెద్ద నరేష్ గారు కలిసి నాతో ట్రావెల్ అవుతుంటారు. మా మధ్య కామెడీ చాలా హిలేరియస్‌గా ఉంటుంది. అలాగే కిషోర్ , అజయ్ గారు, తారక్ పొన్నప్ప చాలా క్యారెక్టర్లు ఉన్నాయి. అన్నీ కూడా చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంటాయి. వెన్నెల కిషోర్ గారిది చాలా ఫన్ క్యారెక్టర్. చాలా కొత్తగా ఉంటుంది. ఇంద్రుడు కూడా ఇంగ్లీష్ మాట్లాడే క్యారెక్టర్. మధ్య మధ్యలో హిందీలో కూడా వస్తుంటాయి. ఎందుకంటే దేవుడికి అన్ని భాషలు వస్తాయి కదా.

**దర్శకత్వం చేయాలని ఆలోచన ఉందా?**
ప్రస్తుతానికి నా దృష్టి మొత్తం నటనపైనే ఉంది. నటుడిగా మంచి విజయవంతమైన చిత్రాలు చేయడం పైన నా దృష్టి ఉంది.

**సుడిగాడు 2 సీక్వెల్ గురించి?**
'సుడిగాడు 2 చేయాలని నాకూ ఉంది. కాకపోతే ఒకప్పటి పరిస్థితులకి, ఇప్పుడు పరిస్థితులకి చాలా మార్పులు వచ్చాయి.

**ఇప్పటి యంగ్ డైరెక్టర్స్ లో ఎవరితో సినిమా చేయాలని ఉంది?**
నాకు రితేష్ రానా స్టైల్ చాలా నచ్చింది. 'మత్తు వదలరా సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన కథల్లో చాలా డీటెయిల్‌గా ఉంటుంది.

**'మహర్షి' తర్వాత మీ నుంచి ఎక్కువగా మల్టీస్టారర్స్ రాలేదనిపిస్తుంది?**
శంభో శివ శంభో నుంచి మల్టీస్టారర్ కథలలో చేస్తున్నాను. అలాంటి మంచి కథలతో దర్శకులు వచ్చినప్పుడు ఖచ్చితంగా చేస్తాను. .

**చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ గురించి?**
తనతో ఫస్ట్ టైమ్ ఈ సినిమా చేస్తున్నాను. తను మంచి ట్రెండ్‌లో ఉన్న మ్యూజిక్ డైరెక్టర్. ఇందులో నాకు సురభికి ఒక సాంగ్ ఉంది.

# 'మా రాముడు అందరివాడు' మంచి విజయం సాధిస్తుంది : సుమన్



'మా రాముడు అందరివాడు' దమ్మున్న సినిమా : హీరో శ్రీరామ్‌మా రాముడు అందరివాడు చిత్రంలోని ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది: చిత్ర దర్శకుడు యుద్ధనపూడి మైకిల్ 'మా రాముడు అందరివాడు' చిత్ర విజయంపై నమ్మకంగా ఉన్నాం : నిర్మాత, విలన్ లక్ష్మణరావుఅనుముల ప్రొడక్షన్స్, శ్రీరామ్ క్రియేషన్స్ బ్యానర్లపై అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మిస్తున్న చిత్రం'మా రాముడు అందరివాడు. యద్దనపూడి మైకిల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీరామ్, స్వాతి మందాడి జంటగా నటించారు. సుమన్, సమ్మెట గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రల్లో నటించారు. ఆనంద భారతి, గడ్డం నవీన్, చిట్టిబాబు, గోల్డ్ రెడ్డి ఇతర పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు సుమన్ మాట్లాడుతూ ..సినీ ఇండస్ట్రీలో గ్లామర్ కంటే టాలెంట్ ముఖ్యమని ఇప్పటికే చాలామంది నిరూపించారు. ఈ సినిమా హీరో శ్రీరామ్‌లో కూడా మంచి టాలెంట్ ఉంది. డ్యూయెల్ రోల్‌లో ఆయన పెర్ఫార్మెన్స్ బాగా చేశారు. నిర్మాత అనుముల లక్ష్మణరావు మాట్లాడుతూ.. మా సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వచ్చింది. ఈ చిత్రాన్ని నిర్మిస్తూనే, ఇందులో విలన్ పాత్ర పోషించా. ఫస్టాఫ్‌లో వైల్డ్ విలన్‌గా కనిపిస్తా. దర్శకుడు యుద్ధనపూడి మైకిల్ మాట్లాడుతూ.. దాదాపు పద్నాలుగు నెలలు ఈ సినిమాతో జర్నీ చేశాం. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని అవన్నీ దాటుకుని సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకొస్తున్నాం.

# 'దేవరాయ' శ్రీకృష్ణదేవరాయగా కిచ్చా సుదీప



అభినయ చక్రవర్తి కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ స్పెక్టాకిల్ ' దేవరాయ' టైటిల్ అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. విజయనగర సామ్రాజ్యంలోని దిగ్గజ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయగా కిచ్చా సుదీప్‌ను మేకర్స్ మజెస్టిక్ అవతార్‌లో పరిచయం చేశారు. టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుప్రియన్వి పిక్చర్ స్టూడియోపై ప్రియ సుదీప్ సమర్పిస్తున్నారు. ' దేవరాయ' టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో సినిమా ప్రపంచాన్ని అద్భుతంగా పరిచయం చేస్తోంది. భారీ స్థాయిలో, చారిత్రక వైభవంతో తెరకెక్కుతున్న సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. విజువల్స్‌తో పాటు గౌర హరి అందించిన పవర్‌ఫుల్, మజెస్టిక్ స్కోర్ అనుభూతిని మరింత ఎలివేట్ చేసింది. రాజసంతో కూడిన అవతార్‌లో సుదీప్ అద్భుతమైన ఇంపాక్ట్ చూపించారు. అద్భుతమైన సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన ఆయన.. ప్రత్యేకంగా డిజైన్ చేసిన కిరీటం, టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో, పోస్టర్‌లోని విజువల్ డీటెయిలింగ్ ఆకట్టుకుంటోంది. 'చరిత్రను మలిచిన సామ్రాజ్యం. ఒక యుగాన్ని నిర్వచించిన రాజు. కాలాన్ని దాటి జీవించే ఒక లెజెండ్.'అనే మూడు శక్తివంతమైన ఆలోచనలతో మేకర్స్ 'దేవరాయ్త ను పరిచయం చేశారు. తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, పాత్రల్లో ఇంటెన్సిటీని చూపించే నటుడిగా గుర్తింపు పొందిన సుదీప్.. ఈ పాత్ర కోసం మజెస్టిక్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఆయన ఫస్ట్ లుక్‌లో రాజసం, పవర్, గౌరవం అద్భుతంగా కనిపిస్తున్నాయి. గ్రాండ్ విజువల్ ట్రీట్‌మెంట్ మరింత వైభవంగా ఉంది. 2027 డిసెంబర్‌లో ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది, మేకర్స్ ప్రమోషనల్ జర్నీని గ్రాండ్‌గా ప్రారంభించారు.

# 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' నాలుగో పాట 'సబ్‌కో' విడుదల



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్త్ నుంచి నాలుగో పాట 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' నాలుగో పాటగా 'సబ్‌కో' విడుదలసబ్‌కో' నేడు విడుదలైంది. ఇప్పటికే సినిమాపై, ఆల్బమ్ లోని పాటలపై మంచి ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో విడుద లైన ఈ పాట మరింత ఉత్సాహభరితమైన మ్యూజికల్ ఫ్లేవర్‌ను అందిస్తోంది. అత్యంత ప్రతిభావంతుడైన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరపరిచిన 'సబ్‌కో' పాటను సంజిత్ హెగ్డే, సితార కృష్ణ కుమార్ ఆలపించారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన ఆకట్టుకునే స్వరకల్పన పాటకు ప్రత్యేకమైన, ఆహ్లాదకరమైన వైబ్‌ను తీసుకొచ్చింది. ఈ పాటకు శ్రీ హర్ష ఇమాని సాహిత్యం అందించారు. గుంటూరులోని జుజుగి కాలేజీలో విద్యార్థుల ఉత్సాహభరిత సమక్షంలో సబ్‌కో పాటను విడుదల చేశారు. విద్యార్థుల సందడి, ఉత్సాహంతో పాట లాంచ్ కార్యక్రమం ఎంతో జోష్‌గా, ప్రత్యేకంగా జరిగింది. ఇప్పటికే'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్త్‌కు సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియాలో మంచి బజ్‌ను క్రియేట్ చేస్తుండగా, తాజాగా విడుదలైన'సబ్‌కో పాట ఆ క్రేజ్‌ను మరింత పెంచుతోంది. ప్రస్తుతం చిత్ర బృందం విస్తృత స్థాయిలో ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు కాలేజీలు, నగరాలను సందర్శిస్తూ విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమవుతున్నారు. మరోవైపు వరుసగా ప్రమోషనల్ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నారు. చిత్ర బృందం చేస్తున్న ఈ విస్తృత ప్రచారం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానున్న ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్‌పై మరింత ఆసక్తిని పెంచుతోంది.

3vzm15:3vzm15.qxd 02-09-2026 22:40 Page 1



విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

# జనసేనాని పవన్‌ను సిఎంగా చూడాలి

## - ఎమ్మెల్యే లోకం నాగ మాధవి
## - నెల్లిమర్లలో అట్టహాసంగా జన్మదినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

జనసేనాని, జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అభిలషించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, పార్టీ సీనియర్ నాయకుడు లోకం ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో నెల్లిమర్లలో బుధవారం జన్మదినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నెల్లిమర్ల ఫుట్బాల్ మైదానంలో ఏర్పాటుచేసిన భారీ వేదికపై ఎమ్మెల్యే నాగ మాధవి దంపతులు భారీ కేక్ కట్ చేసి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగ మాధవి మాట్లాడుతూ ప్రజా సేవ కోసం జీవితాన్ని అంకితం చేసిన పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని, అందుకు





అనుగుణంగా పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ మనందరికీ ఆరాధ్య దైవం అని, మన అందరి గుండె చప్పుడు పవన్ కళ్యాణ్ అని ఆమె పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు జనసైనికులకు పండుగ రోజు అని అభివర్ణించారు. 2014 నుంచి ఎన్ని అవమానాలు ఉదుదుడుకులు ఎదురవుతున్న పవన్ కళ్యాణ్ భయపడకుండా అకుంఠిత దీక్షతో, పౌరుషంతో

ముందుకు వెళ్తున్నారని అన్నారు. యువతకు బంగారు జీవితం ఇవ్వాలన్నదే పవన్ కళ్యాణ్ లక్ష్యమని అన్నారు. గిరిజనుల జీవితాలు బాగు చేసేందుకు గతంలో ఏ ప్రభుత్వంలోనూ జరగని విధంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్డు సదుపాయం కల్పించిన ఘనత పవన్ కళ్యాణ్ దేనిని ఆమె పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో జన సైనికులు పట్టుదలతో పనిచేసి విజయాలు సాధించాలని సూచించారు. జన సైనికులు ప్రజలతోనే ఉండాలని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆమె సూచించారు. ప్రతి జిల్లాలోనూ నగర వనాలను అభివృద్ధి చేశారని అన్నారు. లోకం ప్రసాద్ మాట్లాడుతూ జన సైనికుల చురుకుదనాన్ని చూసి వైసిపి నాయకులు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని, ప్రజా సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జయేష్, చనమల్లు వెంకటరమణ, బాసి దుర్గ, కరుమజ్జి గోవిందరావు, బంటుపల్లి వాసుదేవరావు, తుమ్మె లక్ష్మీ స్వరాజ్, పాల్ శ్రీను, ఎంఎం నాయుడు, రవ్వ నాని, అప్పికొండ రవికుమార్, జనా ప్రసాద్, గంటా సతీష్, అంబల్ల అప్పలనాయుడు, అవనాపు మురళీకృష్ణ, మాత మురళీమోహన్, దొంక కృష్ణ సుంకర ముత్యాల నాయుడు, సారిపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### జన సైనికుల భారీ బైక్ ర్యాలీ

జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నెల్లిమర్ల నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. భోగాపురంలో ప్రారంభమైన ఈ ర్యాలీ నాతవలస, విజయనగరం ప్రాంతాల మీదుగా నెల్లిమర్ల చేరుకుంది. అనంతరం నెల్లిమర్ల ఫుట్బాల్ మైదానంలో భారీ స్థాయిలో సభా కార్యక్రమం జరిగింది. సభా కార్యక్రమానికి ముందు కార్యకర్తల కేరింతల మధ్య ఎమ్మెల్యే నాగ మాధవి దంపతులు వేదికపై స్టెప్పులు వేసి ఆనందం పంచుకున్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై అవగాహన సదస్సు

రామభద్రపురం, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త:



ఎల్‌నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంట సాగుపై వ్యవసాయ అనుబంధ శాఖలు మండల వ్యవసాయ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బొబ్బిలి సబడివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదనరావు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన చిరుధాన్యాలు ముఖ్యంగా రాగి, కట్టెజనుము, పెసలు, మినుములు, ఉలవలు పంటలను ప్రాధాన్యత పంటలుగా తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఎం. సూర్యలక్ష్మి, వి. ఆదిలక్ష్మి మాట్లాడుతూ పీఎండిఎస్ విత్తనాలు విత్తుకోవడం వల్ల కొంత ఆదాయం వస్తుంది అని తెలిపారు.అలాగే ఉద్యాన శాఖ అధికారి మోహన్ కృష్ణ , పశు సంవర్ధక శాఖ డాక్టర్ శ్రీ చందశేఖర్, మండల వ్యవసాయ అధికారి పాల్గొని సలహాలు సూచనలు చేయడం జరిగింది.

## సంక్షేమ పాలకుడు స్వర్గీయ వైయస్సార్



నెల్లిమర్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

సంక్షేమ పాలకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నాయకుడు బడుకొండ అప్పలనాయుడు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నెల్లిమర్లలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక మొయిద జంక్షన్, రామతీర్థం జంక్షన్‌లలో ఉన్న డాక్టర్ వైయస్సార్ నిలువెత్తు విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే బద్దుకొండ, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల రూపకర్తగా రాజశేఖర్ రెడ్డి పేరుగాంచారని గుర్తు చేశారు. ఆయన హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అనుసరించారని, ఈ ఘనత వైయస్ఆర్కే దక్కిందని అన్నారు. ఆపద సమయాల్లో 108 వాహనం, ఉన్నత విద్యకు ఫీజు రియంబర్స్మెంట్, పేదలకు గృహ సదుపాయం తదితర పథకాలు చిరకాలంగా నిలిచిపోతాయని బడ్డుకొండ అన్నారు. పార్టీ నాయకులు చిక్కాల సాంబశివరావు, పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం నాయుడు, సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు, రేగాన శ్రీనివాసరావు, చిక్కాల సంతోష్ కుమార్, కోట్ల పైడి నాయుడు, ధవళ లక్ష్మణరావు, నడిపేన సత్యం , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

బొబ్బిలి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్నప్ప నాయుడు. జిల్లా కార్యదర్శి ఎస్ వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యగారు. కోనేరు గట్టు వద్ద ఉన్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. రాజశేఖర్ రెడ్డి ప్రజా రంజిక పాలకడని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో ఇంటి గోపాలరావు, చోడిగంజి రమేష్ నాయుడు, తమ్మిరెడ్డి దామోదర్ రావు. నాలుగు మండలాలకు చెందిన ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, పంచాయతీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



బొబ్బిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బొబ్బిలి జనసేన అధ్యక్షుడుస్త్రఅతీఝ అప్పలస్వామి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కేక్ కట్ చేసి వీర మహిళతో జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీ పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి తన అభిమాన నాయకుడు జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో గోన మానస, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సూపర్వైజర్ పదవీ విరమణ మహోత్సవం

బలిజిపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :



బలిజిపేట మండలం కేంద్రంలో బలిజిపేట ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న గ్రేడ్ వన్ సూపర్వైజర్ శంబన సులేఖ మండల కేంద్రంలో గల ఆర్యవైశ్య మండపం నందు అంగరంగ వైభవంగా పదవీ విరమణ మహోత్సవములు ఆమె కు జరిగాయి జిల్లా అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా దేవి మాట్లాడుతూ ఆమె సేవ అంకితభావంతో పనిచేశారని కొనియాడారు ఆడదంటే ఇంటికే పరిమితమని నానుడి ఉండేది అది ఆమె తిరగరాసిందని తెలిపారు వృత్తిపట్ల అంకితభావం నిబద్ధత ఒక క్రమశిక్షణతో తోటి వారితోను పై అధికారులతోనూ ఇటువంటి వివాదం లేకుండా నిష్పక్షపాతంగా తన పని తాను చేసుకునేదని కొనియాడారు ఈ కార్యక్రమంలో దంపతులిద్దరుకు ఘన సన్మానం చేశారు బలిజిపేట ప్రాజెక్ట్ అధికారిని రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆమె మాకు సొంత అక్క వలే మెలిగాము పదవి విరమణ తో ఆమె శేష జీవితాన్ని కుటుంబానికి అంకితం చేస్తూ గడపాలని మరెన్నో ఆయురారోగ్యాలు ఆమెకు దేవుడు ప్రసాదించాలని కోరారు సీతంపేట ప్రాజెక్ట్ డైరెక్టర్ పాలకొండ పార్వతీపురం బలిజిపేట సిడిపిఓలు అంగన్వాడీ వర్కర్లు సూపర్వైజర్లు ఆయాలు మండల అధికారులు బంధువులు మిత్రులు హాజరయ్యారు.

## పోలింగ్ కేంద్రాలను మార్చొద్దు

దత్తిరాజేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండల పరిధిలోని షికార్గంజి గ్రామంలో ఎన్నికల నిర్వహించే,52, 53 పోలింగ్ కేంద్రాన్ని మార్చవద్దని, వైసిపి నాయకులు ఆయన మాజీ సర్పంచ్ సుంకర వెంకటరమణ, ధన్నాన త్రినాధ, చెల్లూరి వెంకటరావు, ఎంపీడీవోకి ఫిర్యాదు చేసామన్నారు బుధవారం రామచంద్రపురం వైయస్సార్ విగ్రహం వద్ద.స్థానిక పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అన్ని ఎలక్షన్లు షికార్గింది మోడల్ స్కూల్లో అధికారు ఎన్నికలు జరిపే వారన్నారు,మోడల్ స్కూల్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. విద్యుత్, మంచినీటి సదుపాయం మరుగుదొడ్లు ప్లేగ్రౌండ్ అధికారులకు రూములు అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. అటువంటిది కూటమి నాయకులు అధికార దాహంతో పాత ఎలిమెంటరీ స్కూలు మరియు సచివాలయానికి పోలింగ్ కేంద్రాలును మార్చాలని ప్రయత్నం చేస్తూ అధికారులకు ఒత్తిడి తీసుకువస్తున్నారు. కూటమి నాయకులు అటువంటి ఆలోచన మానుకోవాలన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నచోట ఉంచకుండా సౌకర్యాలు లేని చోటకు మార్చడం సరైన పద్ధతి కాదన్నారు, ఇప్పటికైనా అధికారులు గమనించి. పాత పోలింగ్ కేంద్రాలను కొనసాగించాలని వారు కోరారు.

## సహాయ స్ఫూర్తి ఫౌండేషన్‌కి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు

గజపతినగరం ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :



గజపతి నగరానికి చెందిన సహాయస్ఫూర్తి ఫౌండేషన్ కి శంకర్ ఫౌండేషన్ బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు లభించింది. బుధవారం శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకర్రావు గారి 95వ జన్మదిన సందర్భంగా విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో జరిగిన ఫౌండర్స్ డే కార్యక్రమం లో ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ కృష్ణకుమార్ చేతుల మీదుగా సహాయస్ఫూర్తి అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్, రేవంత్ మెమెంటో అందుకున్నారు. సహాయస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యధికంగా 13 నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి 367 చేయించినందుకు సత్కరించారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ఆషిక్ పాల్గొన్నారు.


## ఘనంగా వైయస్సార్‌కు నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు

గజపతినగరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :



గజపతినగరం వైయస్సార్ పార్టీ కార్యాల యంలో బుధవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని పార్టీ శ్రేణులు ఘనంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు వైయస్సార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు పల్లి సంజీవి, వైసీపీ నేతలు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, కర్రి రాము నాయుడు, కరణం ఆదినారాయణ, కంది తిరుపతి నాయుడు, గేదెల ఈశ్వరరావు, రేగ సురేష్, లెంక గణేష్, ఆల్తి రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు



శృంగవరపుకోట,సెప్టెంబర్2,ప్రభాతవార్త :

శ్రావణమాసం మూడవ బుధవారం సందర్భంగా ఎస్.కోట లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామిని విద్యా గణపతిగా వైభవంగా అలంకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు హేజేబు రవి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 72వ వర్ధంతి వేడుకలు

బలిజిపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :



మండలంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 72వ వర్ధంతి వేడుకలు జరిగాయి. రాష్ట్రంలో ప్రతి పౌరుడు ఆయన చేసిన మంచి పనిని నెమరు వేసుకుంటూ ఆయన ప్రజలకు ప్రజలే దేవుళ్ళు ప్రజలకే సేవ అంకితం చేశారని కొనియాడారు రాష్ట్రంలో ఆయన చేసిన జల యజ్ఞం వైద్య సేవలు ఫీజు రియంబర్స్మెంట్ 24 గంటలు విద్యుత్తు 108 సర్వీ సింగ్ ఇప్పటికీ ప్రతి పౌరుడు లో నాటుకుపోయిన నానుడి మండలంలో అరసాడ గ్రామంలో పోల రామకృష్ణ ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రివర్యులు కి పాలాభిషేకం పూలదండలతో అలంకరించి రాజశేఖర్ రెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుల్ల స్వామినాయుడు మాస్టారు గుల్ల పోల్రాజు కెంగువ పాపినాడు మాస్టారు గుల్ల లక్ష్మణరావు గుల్ల రామినాయుడు వీర అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం : ఏఈ




కురుపాం, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :

విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యం పనిచేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు అన్నారు. బుధవారం కురుపాంలో విద్యుత్ సబ్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తడి బట్టలతో గాని తడిచేతులతో గాని విద్యుత్ సామాగ్రి తాకరాదని, వర్షాలు ఈదురు గాలులు సమయంలో విద్యుత్ వైర్లు తెగిపడే అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ సరఫరా లేదని వాటిని చేతితో గాని కాలితో గాని తాగరాదని తెలిపారు .విద్యుత్తు వైర్లకు దూరంగా గృహ నిర్మాణాలు చేసుకోవాలని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యుత్ సామాగ్రి వినియోగించాలని ఆయన కోరారు .ప్రమాదాలకు గురి అవుతున్న రైతులు విద్యుత్ సిబ్బంది వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

పాచిపెంట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎంపీపీ ప్రమీల, ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు ఆధ్వర్యంలో పద్మాపురంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ.. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలన్నారు. మాజీ సర్పంచులు వైఎస్సార్‌సీపీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



కురుపాం, సెప్టెంబర్ 2,ప్రభాత వార్త :

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి ని కురుపాం లో ఘనంగా నిర్వహించిన. బుధవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పరిష్కరించుకొని పార్టీ శ్రేణులు ఘనంగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివారణ అర్పించారు అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. వైయస్సార్ జోహార్ అంటే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి జడ్పిటిసి సుజాత మాజీ సర్పంచ్ గార సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, మాజీ ఉప సర్పంచ్ ఆదిల్, ఎంపీటీసీసభ్యులు మాజీ సర్పంచ్ లు వైఎస్సార్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వైఎస్సార్ సేవలు ,సంక్షేమ పథకాలు కొనియాడారు. సేవలు, సంక్షేమ పథకాలు అమలు వివరించారు.

## గ్రామ గ్రామాన వైఎస్ వర్ధంతి వేడుకలు

ప్రభాతవార్త - భోగాపురం:



మండలంలోని ప్రతీ పల్లెల్లో దివంగత నేత , ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకు సమీపంలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేద విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటునందించారని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం లాంటి కార్యక్రమాలు మరువలేనివని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని నాయ పేర్కొంటూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ జడ్పీటీసీ బైరెడ్డి ప్రభాకర రెడ్డి ,బైరెడ్డి యర్రప్పలనారాయణ ,పచ్చిపాల గురునాథరావు ,సుందర హరీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు పాల్గొన్నారు.

## సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన రామ్ మల్లిక్



గరివిడి, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :

మండలంలోని అర్తమూరు గ్రామానికి చెందిన పి.సత్యం అనే వ్యాధిగ్రస్తునికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 40 వేల 795 రూపాయల చెక్కుని టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పంపిణీ చేశారు. అర్తమూరు గ్రామంలో బాధితుని ఇంటికి వెళ్లి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుని అందించిన కిమిడి ప్రభుత్వ సాయం ప్రజల ముంగిటకే కూటమి సర్కారు అందిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, మాజీ సర్పంచ్ మహంతి రమణ మూర్తి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వెంపడాపు రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

శృంగవరపుకోట,సెప్టెంబర్2,ప్రభాతవార్త :




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వర లాడ్జి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు,నాయకులు,కార్యకర్తలకు పంచిపెడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.డిప్యూటీ సీఎం నిండు నూరేళ్లా ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో ముందంజ వేయాలని ఆమె ఆకాంక్షించారు.పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు,జనసేన శ్రేణులు వెంకటేశ్వర లాడ్జి ఆవరణలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సేవా కార్యక్రమానికి యువత, అభిమానులు విశేషంగా తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా డీసీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

సాలూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :



సాలూరు పట్టణ ఐదోవార్డు మాజీ కౌన్సిలర్ గుమ్మా.నాగార్జున ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎంతో ఘణంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో అక్కడ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు ఏర్పా టు చేసిన కేకును నాగార్జున చేతుల మీదుగా కట్ చేసి అందరికీ తినిపించి సంతోషం వ్యక్తపరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనంద దాయకమన్నారు.అలాగే నియోజవర్గంలో గిరిజన గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించడం పవన్ కళ్యాణ్ నిర్ణయం కీలకమన్నారు. అంతేకాకుండా రాబోవు సంస్థగత ఎన్నికల్లో జనసేనపార్టీ తరుపున నిలబడిన సభ్యులు గణ విజయం సాధించడం ఖాయమని జ్యోతిష్యం చెప్పారు.నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ గొల్లపల్లి వర ప్రసాద్,ఐదోవార్డు టీడీపీ కార్యకర్త నిమ్మకాయల.విజయ్ కుమార్,ముగడ ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మక్కువ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

మండలం కేంద్రం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు ఆర్డిఎస్ఎస్ పనుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ రాము నాయుడు వెల్లడిం చారు. దుగ్గేరు ఫీడర్ నందు దబ్బగడ్డ, తురుమామిడి, సరాయివలస, కోన గోపాలపురం, బంగారు వలస, నగుళ్ళు తదితర గ్రామాలకు అంతరాయం కలగనిందని వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

దత్తిరాజేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాజుల రామచంద్రపురంలో దివంగత నేత. ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్.రెడ్డి వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు, మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున ఆధ్వర్యంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు తీసుకురావడంతో పాటు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రైతులకు ఉచిత విద్యుత్తు వృద్ధులకు పింఛన్ల జలయజ్ఞ ఎన్నో పథకాలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు. ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లులు, వైయస్సార్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విజయనగరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు విజయనగరం నియోజకవర్గంలో బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తూర్పు కాపు సంక్షేమం ఒ అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ పాలవలస యశస్వి, పార్టీ నాయకులు గురాన అయ్యలు, అవనాపు విక్రమ్ జమ్ము శ్రీను సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మయూరి జంక్షన్ వద్ద ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ రైల్వే స్టేషన్ రోడ్డు, సీఎంఆర్, కన్యకాపరమేశ్వరి ఆలయం, గంట స్తంభం, మూడు లాంతర్ల జంక్షన్ మీదుగా విజయనగరం కోట వరకు సాగింది. డీజే శబ్దాలు, బాణసంచా కాల్పుల నడుమ పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కేరింతలతో ర్యాలీని హోరెత్తించారు. ర్యాలీ అనంతరం కోట సమీపంలో నాయకులు కేక్ కట్ చేశారు.

## దివంగత నేత సేవలు మరువలేనివి : జడ్పిటిసి

మక్కువ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిను మండల కేంద్రంలో గల పద్మశ్రీ థియేటర్ ఆవరణలో జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రానికి రాజశేఖర్ రెడ్డి సేవల మరువలేనని శ్రీనివాసరావు కొనియాడారు.

3-9pg10.qxd:3-9pg10.qxd 1/1/02 6:58 AM Page 1



### లండన్ స్క్వాష్ క్లాసిక్: ప్రీక్వార్టర్స్‌లోకి

# అనాహత్, రామిత్

**లండన్:** భారత ఆటగాళ్లు అనాహత్ సింగ్, రమిత్ టాండన్‌లు తమ లండన్ స్క్వాష్ క్లాసిక్ ప్రచారాన్ని విజయవంతంగా ప్రారంభించారు. పీఎస్ఏ గోల్డ్ టోర్నమెంట్‌లో వరుస గేమ్‌లలో విజయం సాధించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, వీర్ చోత్రాని బుధవారం జరిగిన తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. మహిళల ప్రపంచ ర్యాంకింగ్‌లో 20వ స్థానంలో ఉన్న, ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఛాంపియన్ అనాహత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 30వ స్థానంలో ఉన్న ఈజిప్ట్ క్రీడాకారిణి మెట్వాలీని 11-3, 11-2 తేడాతో ఓడించడానికి ఆమెకు కేవలం 11 నిమిషాలు మాత్రమే పట్టింది. అనాహత్ ప్రారంభం నుండే ఆటపై పట్టు సాధించి, మెట్వాలీకి ఏ మాత్రం అవకశం ఇవ్వలేదు.

మొతటి గేమ్‌ను వేగంగా గెలుచుకున్న అనాహత్ రెండో గేమ్‌లో కూడా అంతే ఆధిపత్యం ప్రదర్శించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో





ప్రపంచ 42వ ర్యామిత్ టాండన్ కూడా ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ముందంజ వేశాడు. 20 నిముషాల పాటు జరిగిన తొలి రౌండ్ పోరులో ఖతార్ కు చెందిన అబ్దుల్లా అల్-తమీమిని 11-6, 11-7 తేడాతో ఓడించాడు. రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం కొనసాగించిన టాండన్, ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. అయితే, ప్రపంచ 38వ ర్యాంకర్ వీర్ చోత్రానీకి నిరాశ ఎదురైంది. హోరా హోరీగా జరిగిన స్ట్రెయిట్‌గేమ్ పోరులో స్విట్జర్లాండ్‌కు చెందిన యానిక్ విల్హెల్మీ చేతిలో అతను స్వల్పతేడాతో ఓడిపోయాడు. ప్రపంచ ర్యాంకింగ్‌లో 34వస్థానంలో ఉన్న విల్హెల్మి, రెండు గేమ్‌లను కూడా 11-9 అనే ఒకే విధమైన తేడాతో గెలుచుకుని, చోత్రాని కెరీర్‌కు అకాల ముగింపు పలికాడు.

## చైనా మాస్టర్స్‌లో శ్రీకాంత్ ముందంజ

**షెన్‌జెన్ (చైనా):** చైనా మాస్టర్స్ 2026లో భారత్ క్రీడాకారులు కిదాంబి శ్రీకాంత్ రౌండ్ 16కి చేరుకోగా, ఓటమితో లక్ష్యసేన్ టోర్నీ నుండి నిష్క్రమించాడు. ప్రపంచ మాజీ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్, బుధవారం చైనాలోని షెన్‌జెన్‌లో జరుగుతున్న టోర్నమెంట్ మొదటి రౌండ్‌లో ప్రపంచ నంబర్ 21 చి యు జెన్‌ను 21-16, 21-15 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించి, బిడబ్ల్యూఎఫ్



వరల్డ్ టూర్‌లో తన మొదటి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ఇక భారత షట్లర్ లక్ష్యసేన్‌పై 21-14, 21-17 తేడాతో సునాయాసంగా స్ట్రెయిట్ గేమ్స్‌లో విజయం సాధించి విక్టర్ రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మరోవైపు, భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు మలేషియాకు చెందిన ఆరిఫ్‌కాంగ్‌పై 21-11, 21-16 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో, తన్వి శర్మ కూడా డెన్మార్క్‌కు చెందిన అమలీ షుల్జ్‌ను 21-16, 21-17 తేడాతో ఓడించి ఘన విజయంతో ప్రారంభించింది. అయితే, దేవికా సిహాగ్ బల్గేరియాకు చెందిన కలోయానా నల్బంటోవా చేతిలో 18-21, 15-21 తేడాతో ఓటమి పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో, భారత జంట ధ్రువ్ కపిల, తనిషా క్రాస్టోలు యువ థాయ్ జంట టోన్‌రుగ్ సేహెంగ్, టోన్‌కిడ్ సేహెంగ్‌లపై 21-8, 21-9 తేడాతో ఆధిపత్యం చెలాయించి విజయం సాధించారు. మరో మిక్స్‌డ్ డబుల్స్ జంట రుత్విక గద్దె, రోహన్ కపూర్‌లు చైనీస్ తైపీ జంట గువాన్ జున్ వు, లీ చియా సిన్‌ల చేతిలో 16-21, 18-21 తేడాతో ఓడిపోయి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

ఆట



### టెస్ట్ ర్యాంకింగ్స్‌లో..

## గిల్, బుమ్రాకు

# షాక్

### అత్యుత్తమ ర్యాంక్‌లో రిషబ్ పంత్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వరుసగా రెండో వారం కూడా ఒక స్థానాన్ని కోల్పోయాడు. గత మూడు టెస్టు మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా మూడో స్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ బుమ్రాను అధిగమించి రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించలేకపోయిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌లో ప్రతికూల ఫలితాన్ని ఎదుర్కొన్నాడు. సిరీస్‌లోని మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 74 పరుగులు మాత్రమే సాధించడంతో గిల్ రెండు స్థానాలు దిగజారి తొమ్మిదో ర్యాంక్‌కు పడిపోయాడు. ప్రస్తుతం టెస్టు బ్యాటింగ్ విభాగంలో ఏడో స్థానంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మాత్రమే భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. అలాగే పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్ పేసర్ ఆలీ రాబిన్సన్ సంచలన బౌలింగ్‌తో ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నేరుగా ఐదో స్థానానికి చేరుకున్నాడు. భారత్‌పై టెస్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 29 స్థానాలు ఎగబాకి 25వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్ విభాగంలో హ్యారీ బ్రూక్ నంబర్1 స్థానంలో కొనసాగుతుండగా, జో రూట్ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు.

# రోహిత్ శర్మ ఎంట్రీ, హార్దిక్ ఔట్

### ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా తిలక్









**న్యూఢిల్లీ:** వచ్చే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు వరుస వైఫల్యాలతో ఇప్పటికే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. హార్దిక్ పాండ్య సారథ్యంలో ఆ జట్టు ఘోరంగా వైఫల్యం చెందింది. అయితే, వచ్చే ఐపీఎల్ టోర్నీ నాటికి ముంబై ఇండియన్స్ జట్టును బలోపేతం చేసే దిశగా ఫ్రాంచైజీ చర్యలు చేపట్టింది.

కెప్టెన్‌గా కొత్తవారిని ఎంపిక చేసేందుకు ముంబయి కసరత్తు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో జట్టు నాయకుడి రేస్‌లో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆ బాధ్యతలను రోహిత్ శర్మ తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త కెప్టెన్ ఎంపికలో రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ క్రమంలో అతను రెండు పేర్లను జట్టు యాజమాన్యంకు సూచించినట్లు సమాచారం. అందులో సీనియర్ ప్లేయర్ జస్ప్రీత్ బుమ్రా, యువ ఆటగాడు తిలక్ వర్మ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బుమ్రా కంటే తిలక్ వర్మవైపు జట్టు యాజమాన్యం మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. జట్టు దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తేనే బాగుంటుందని రోహిత్ శర్మతో పాటు, జట్టు యాజమాన్యం సైతం భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రాబోయే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా తిలక్ వర్మ బాధ్యతలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా ట్రేడ్ విషయంలో ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ తో చర్చలు జరిపడం విశేషం. ఆ చర్చల్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ను డీల్‌లో భాగంగా తీసుకునే ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గ్రీన్ వర్క్‌లోడ్‌పై ఆందోళనల కారణంగా ముంబై ఆ ప్రతిపాదనపై ఆసక్తి చూపలేదని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో హార్దిక్‌ను ట్రేడ్ చేయకుండా ఆటగాడిగా జట్టులో కొనసాగించి, కెప్టెన్సీ మరొకరికి అప్పగించాలని ముంబయి ఫ్రాంచైజీ భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది.

### యుఎస్ ఓపెన్: రెండో రౌండ్‌కు

# కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా రెండో రౌండ్‌కు చేరుకున్నారు. నాలుగో సీడ్ కోకో గాఫ్, పట్టుదల గల టర్కీ క్రీడాకారిణి జెనెప్ సోన్మెజ్‌పై 6-3, 6-4 తేడాతో సునాయాసంగా విజయం సాధించి, రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుని తన యూఎస్ ఓపెన్ ప్రయాణాన్ని ప్రారంభించింది. తన ఎనిమిదవ యూఎస్ ఓపెన్ మెయిన్ డ్రాలో పోటీ పడుతున్న 22 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి, అద్భుతమైన ఫామ్‌తో ఈ టోర్నమెంట్‌లోకి అగ్రశ్రేణి పోటీదారులలో ఒకరిగా ప్రవేశించింది. ఈ టోర్నమెంట్‌లో సోన్మెజ్‌పై గాఫ్ అద్భుతంగా ప్రారంభించింది, తన తొలి సర్వీస్ గేమ్‌లోనే రెండు ఏస్‌లు, ఒక సర్వీస్ విన్నర్‌ను సాధించింది. ఆమె తన సర్వ్‌పై పట్టు నిలుపుకొని, 4-2 ఆధిక్యం కోసం ఒక బ్రేక్‌ను దక్కించుకుని, 32 నిమిషాల్లోనే మొదటి సెట్‌ను ముగించింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 53వ స్థానంలో ఉన్న సోన్మెజ్, రెండవ సెట్‌లో తన ఆటతీరును పెంచి, గాఫ్ లయను దెబ్బతీయడానికి దూసుకెళ్లింది. ఆరంభంలోనే బ్రేక్ ఎదుర్కొన్న ఆమె, ఆ తర్వాత కోలుకుని మూడు బ్రేక్‌పాయింట్ అవకాశాలను సృష్టించుకుంది. అయితే, గాఫ్ ఆ మూడింటినీ కాపాడుకుని, 16వ పాయింట్ వద్ద తన సర్వ్‌ను నిలబెట్టుకుంది. తిరిగి గాఫ్ పుంజుకుని 4-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది మరియు తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుని విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు, ఐదవ సీడ్ మిర్రా ఆండ్రీవా, ప్రపంచ నంబర్ 36 జానిస్ టెన్‌ను 6-2, 6-2 తేడాతో ఓడించి అద్భుతమైన ఆరంభాన్ని సాధించింది. 19 ఏళ్ల ఈ రష్యన్ క్రీడాకారిణి న్యూయార్క్‌లో వరుసగా నాలుగో ఏడాది కూడా రెండో రౌండ్‌కు చేరుకుంది.



నాలెడ్జ్

### కృత్రిమ మేధ ఉద్యోగాలకు

# భారీ డిమాండ్


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఈ రంగంలో పనిచేసే ఉద్యోగుల జీతాలు 2024 నుంచి 2026 మధ్య ఏకంగా 23 శాతం పెరిగాయి. అదే సమయంలో కొన్ని సంప్రదాయ టెక్నాలజీ ఉద్యోగాల్లో వేతనాలు తగ్గినట్లు ఉద్యోగాల వేదిక ఫౌండిట్ వెల్లడించింది. 2025లో ఎఐ ఉద్యోగాల జీతాలు యేడాది ప్రాతిపదికన 12 శాతం పెరిగాయి. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వృద్ధి. కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ, సెమీకండక్టర్లలో 9 శాతం చొప్పున వేతనాలు పెరిగాయి. మరోవైపు కంప్యూటర్ హార్డ్‌వేర్, ఈకామర్స్ రంగాల్లో జీతాలు తగ్గాయి. ఐటీ సర్వీసెస్‌లో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు. ఎఐ రంగంలో 3 యేళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులకు యేడాదికి రూ.8.87 లక్షల నుంచి రూ.15.41 లక్షల వరకు వేతనం లభిస్తోంది. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి ఇది రూ.70.99 లక్షల నుంచి రూ.89.24 లక్షల వరకు చేరుతోంది. ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన కంపెనీలు, ఎఐ స్టార్టప్‌లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఎక్కువగా ఉండటంతో దేశంలో అత్యధిక జీతాలు అందించే మార్కెట్‌గా బెంగళూరు నిలిచింది. అక్కడ సీనియర్ ఎఐ నిపుణులకు రూ.61.70 లక్షల నుంచి రూ.91.25 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ఢిల్లీ, ముంబైతో పోలిస్తే ఇది దాదాపు 10-15 శాతం ఎక్కువ. హైదరాబాద్ కూడా వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా నివేదిక పేర్కొంది. సైబర్ సెక్యూరిటీలో సీనియర్ ఉద్యోగులకు రూ.97.81 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వేతన పరిమితి. ఇదే సమయంలో ఐటీ, ఐటీ సర్వీసెస్‌లో 3 యేళ్ల అనుభవం ఉన్నవారి జీతాలు రూ.2.68 లక్షల నుంచి రూ.5.08 లక్షల వరకు ఉన్నాయి. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి రూ.57.55 లక్షల నుంచి రూ.72.13 లక్షల వరకు లభిస్తున్నాయి. ఈ రెండు విభాగాల్లో గతేడాది జీతాలు 1శాతం తగ్గాయి.

## 0.5శాతానికి పెరిగిన కరెంటుఖాతా లోటు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ కరెంట్ అకౌంట్ లోటు ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 4.2 బిలియన్ డాలర్లకు, అంటే జిడిపిలో 0.5 శాతానికి పెరిగింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఈలోటు 3.4 బిలియన్ డాలర్లు లేదా జిడిపిలో 0.4శాతంగా నమోదైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రాథమిక బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. కమోడిటీ వాణిజ్యలోటు భారీగా పెరగడమే క్యాడ్ విస్తరణకు ప్రధాన కారణంగా నిలిచింది. సేవల రంగం నుంచి పెరిగిన నికర ఆదాయం, వ్యక్తిగత నగదు బదిలీలు పెరిగినప్పటికీ పెరిగిన వాణిజ్య లోటును పూర్తిగా భర్తీ చేయలేకపోయాయి. తొలి త్రైమాసికంలో భారత్ వస్తు వాణిజ్య లోటు 86.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో ఇది 68.9 బిలియన్ డాలర్లుగాఉంది. ఈ త్రైమాసికంలో వస్తు ఎగుమతులు 112.7 బిలియన్ డాలర్ల నుంచి 132 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అదే సమయంలో దిగుమతులు 181.6 బిలియన్ డాలర్ల నుంచి 218 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటులో ప్రధాన భాగమైన పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ లోటుకూడా 32.2 బిలియన్ డాలర్ల నుంచి 37.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్య లోటు పెరుగుదలకు సేవల రంగం నుంచి వచ్చిన నికర ఆదాయం కొంతవరకు అడ్డుకట్ట వేసింది. నికర సేవల ఆదాయం గత యేడాది తొలి త్రైమాసికంలోని 47.9 బిలియన్ డాలర్ల నుంచి 51.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. సేవల ఎగుమతులు 97.4 బిలియన్ డాలర్ల నుంచి 106.2 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 49.5 బిలియన్ డాలర్ల నుంచి 54.6 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# స్టాక్ మార్కెట్లపై యుద్ధమేఘాలు




**ముంబయి, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో ముదిరిన యుద్ధ మేఘాలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న దాడుల విలయం దెబ్బకు బుధవారం దేశీయ సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు భయపెట్టే స్థాయిలో పెరగడంతో ఇన్వెస్టర్లు భారీగా అమ్మకాలకు ఒడిగట్టారు. బిఎస్ఇ సెన్సెక్స్ 373.90 పాయింట్లు క్షీణించి 76,570.35 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ కూడా141.35 పాయింట్లు క్షీణించి 23,914.45 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. మూడు సెషన్లలో సెన్సెక్స్ 0.90శాతం, నిఫ్టీ 1.08శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.55శాం, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 0.51శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1914 షేర్లు లాభపడితే 2428 షేర్లు క్షీణించగా 242 షేర్లు స్థిరంగా కొనసాగాయి. బ్రెంట్‌ముడిచమురు అక్టోబరు సెటిల్‌మెంట్‌ధర 22 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 94.87 డాలర్లుగా కొనసాగితే విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి 95.97వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో

## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల జోరు

పసిడి ఫ్యూచర్స్ ధరలు 0.89శాతం పెరిగి రూ.1,50,378కి చేరాయి.

అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతిగా ఇరాన్ విరుచుకుపడటంతో అంతర్జాతీయ చమురు మార్కెట్ భగ్గుమంది. బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 5 శాతం వరకు ఎగబాకి బ్యారెల్‌కు 95.4 నుండి 96 డాలర్ల స్థాయికి చేరింది. చమురు అవసరాల కోసం విదేశాలపైనే ఎక్కువగా ఆధారపడే మన భారతదేశానికి ఇది కోలుకోలేని దెబ్బ. చమురు ధరలు పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, దిగుమతి బిల్లులు భారం కావడం ఖాయం. ఆసియా వ్యాప్తంగా ఉన్న ప్రధాన స్టాక్ మార్కెట్లు అన్నీ నష్టాల బాటపట్టాయి. సౌత్ కొరియా కోస్పి ఏకంగా 3 శాతానికి పైగా పడిపోగా, జపాన్ నిక్కీ కూడా అదే బాటలో పతనమైంది. అటు అమెరికాలోని వాల్ స్ట్రీట్ మార్కెట్లు, యూఎస్ 10 ఇయర్స్ బాండ్ రాబడులు 4.79 శాతానికి చేరుకోవడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికాలో వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలతో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. చమురు ధరల ధాటికి పెట్రోలియం, పెయింట్స్, టైర్, విమానయాన రంగానికి చెందిన కంపెనీల షేర్లు విపరీతంగా నష్టపోయాయి.

హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసి వంటి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సీయట్, జేకే టైర్, ఎంఆర్‌ఎఫ్ వంటి టైర్ తయారీదారులు, పెయింట్ రంగంలో ఏషియన్ పెయింట్స్, విమానయాన దిగ్గజం ఇండిగో షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ పతనంలోనూ ప్రభుత్వ రంగ దిగ్గజం కోల్ ఇండియా మెరుపులు మెరిపించింది. ఆగస్టు నెలలో బొగ్గు సరఫరా 5.5 శాతం పెరిగిందన్న వార్తలతో పాటు, తన అనుబంధ సంస్థ ఐపీఓ ప్రతిపాదనల కారణంగా కోల్ ఇండియా షేరు ఏకంగా 3.6 శాతం లాభంతో ముగిసింది.

### ఐసిఐసిఐ బ్యాంక్‌కు

# విదేశీ డిపాజిట్లలో ర్యాలీ

### బైరేటింగ్ ఇచ్చిన యుబిఎస్, సిటీ సంస్థలు




**ముంబయి,సెప్టెంబరు 2:** ప్రైవేట్ రంగ ప్రముఖ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ విదేశీ డిపాజిట్ల ద్వారా గతనెలాఖరునాటి మొత్తం 17.88 బిలియన్ డాలర్లు సమీకరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రకటించిన రాయితీ స్వాప్ సదుపాయం ముగిసిన తేదీ కూడా ఆగస్టు 31నే కావడం గమనార్హం. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో దేశ బాహ్య రంగాన్ని బలోపేతం చేయడం, విదేశీ మారక ద్రవ్య లభ్యతను పెంచడం కోసం ఆర్‌బిఐ జూన్‌లో ఈ సదుపాయాన్ని ప్రకటించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఆగస్టు 21 నాటికి దేశంలోని బ్యాంకులు ఎఫ్‌సిఎన్‌ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో 65.40 బిలియన్ డాలర్లు సమీకరించాయి.ఐసిఐసిఐ బ్యాంక్‌పై బ్రోకరేజీల విశ్వాసంఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్ల సమీకరణలో ఐసిఐసిఐ బ్యాంక్ అంచనాలను మించి రాణించడంతో అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థలు యుబిఎస్, సిటీ బ్యాంక్‌పై సానుకూలంగా ఉన్నాయి. ఇరు సంస్థలు ఐసిఐసిఐ బ్యాంక్‌కు బై రేటింగ్ కొనసాగించాయి. యుబిఎస్ షేర్‌కు రూ.1,800, సిటీ రూ.1,770 టార్గెట్ ధరను నిర్ణయించాయి.బ్యాంక్ 17.88 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్లను సమీకరించడం అంచనాలకు మించి ఉందని యుబిఎస్, సిటీ పేర్కొన్నాయి. ఈ భారీ సమీకరణతో ఐసిఐసిఐ బ్యాంక్ బ్యాలెన్స్‌షీట్‌ను గణనీయంగా విస్తరించుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాయి. సిటీ అంచనా ప్రకారం ఈ డిపాజిట్ల ర్యాలీవల్ల 2027 ఆర్థిక సంవత్సరంలో నికర వడ్డీ ఆదాయం, ప్రీ ప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్‌లు 2.53 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. రానున్న రెండు త్రైమాసికాల్లో బ్యాంక్ మొత్తం నికరవడ్డీమార్జిన్ 10-20 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం ఉందని సిటీ పేర్కొంది. ఈమార్జిన్ తగ్గుదల బ్యాంక్ వేగవంతమైన వృద్ధికి సంబంధించిన వ్యూహాత్మక పరిణామమేనని యూబీఎస్, సిటీ అభిప్రాయపడ్డాయి. భవిష్యత్తులో సేకరించిన నిధులను ఎంత వేగంగా రుణాలుగా మళ్లిస్తారు, తక్కువ వ్యయంతో లభించిన డిపాజిట్లను ఎంత సమర్థవంతంగా వినియోగిస్తారు అన్నదానిపైనే మార్జిన్ల పునరుద్ధరణ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాయి.

### భారత్‌లో మూడురెట్లు పెరిగిన

## యుఎస్ పెట్టుబడులు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారతీయ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడులు గత పదేళ్లలో మూడురెట్లకు పైగా పెరిగింది.2015లో 130బిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికా పెట్టుబడుల విలువ 2025 నాటికి 390 బిలియన్ డాలర్లకు చేరినట్లు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా స్పష్టంచేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులకు గణనీయమైన పోర్ట్‌ఫోలియో ఎక్స్‌పోజర్ ఉన్న 30 దేశాల జాబితాలో భారత్ 12వ స్థానంలో నిలిచింది. అమెరికా పెట్టుబడులు అత్యధికంగా కేమన్ దీవుల్లో ఉన్నాయి. అక్కడ అమెరికా పెట్టుబడుల విలువ 3.073 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఆ తర్వాత బ్రిటన్‌లో 2.007 ట్రిలియన్ డాలర్లు, కెనడాలో 1.886 ట్రిలియన్ డాలర్లు, జపాన్‌లో 1.483 ట్రిలియన్ డాలర్లు, ఐర్లాండ్‌లో 1.182 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఉన్నాయి.2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడులపై నిర్వహించిన వార్షిక సర్వే ప్రాథమిక గణాంకాలను విడుదల చేశారు. ఈ సర్వేను అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్, ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సంయుక్తంగా నిర్వహించాయి. 2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడుల మొత్తం విలువ సుమారు 19.3 ట్రిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో 15.3 ట్రిలియన్ డాలర్లు విదేశీ ఈక్విటీల్లో, 3.6 ట్రిలియన్ డాలర్లు దీర్ఘకాలిక రుణ సెక్యూరిటీల్లో, 0.4 ట్రిలియన్ డాలర్లు స్వల్పకాలిక రుణ సెక్యూరిటీల్లో ఉన్నాయి. భారతీయ ఈక్విటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల విలువ 2025 చివరి నాటికి 380 బిలియన్ డాలర్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.